వెలుగుల వెనుక
కథలు
రూ॥160/- పేజీలు:160

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

తక్షణమే ఇరాన్ వీడండి : కేంద్రం
నాగరికత అంతాన్ని సూచించే
ఎలాంటి చర్యా.. ఆధునిక
ప్రపంచంలో ఆమోదయోగ్యం కాదు 05
ఏడేళ్ల తర్వాత భారత్‌కు ఇరాన్
ముడి చమురు 02

సంపుటి 28, సంచిక: 285 | గురువారం | 09-04-2026 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | వెల రూ. 5.00

## పశ్చిమాసియా

# యుద్ధానికి విరామం



**మా వేళ్ళు ఇంకా ట్రిగ్గర్ మీదే.. ఇది యుద్ధ ముగింపు కాదు : మొజ్తాబా**



- రెండు వారాలపాటు కాల్పుల విరమణ అంగీకరించిన అమెరికా, ఇరాన్
- హోర్ముజ్‌లో నౌకల రాకపోకలు
- జలసంధిపై ఇరాన్ సైన్యం పర్యవేక్షణకు పచ్చజెండా
- పాకిస్థాన్ మధ్యవర్తిత్వం
- ముఖాముఖీ చర్చలకు ఒప్పుకున్న ఇరాన్
- ఇరాన్‌పై దాడులు ఆపుతాం... లెబనాన్‌లో కాదు : ఇజ్రాయెల్
- విజయం మాదే అని ఎవరికివారే ప్రకటన



**వాషింగ్టన్:** పశ్చిమాసియాలో శాంతి యత్నాలను అమెరికా–ఇరాన్ అంగీకరించాయి. ఫలితంగా యుద్ధానికి తాత్కాలిక విరామం లభించింది. రెండు వారాలు కాల్పుల విరమణకు తాము అంగీకరించామని ట్రంప్ ప్రకటించారు. అమెరికాతో రెండు వారాల కాల్పుల విరమణపై ఇరాన్ స్పందించింది. యుద్ధంలో తమ ప్రధాన లక్ష్యాలు దాదాపు సాధించామని వెల్లడించింది. అమెరికాను తమ షరతులను అంగీకరించడానికి ఒత్తిడి తీసుకు వచ్చామని... ఇది ఒక చరిత్రాత్మక విజయం అని పేర్కొంది. తాము ప్రతిపాదించిన 10 పాయింట్ల ప్రణాళికను అమెరికా చర్చల ప్రాతిపదికగా అంగీకరించిందని తెలిపింది. ఈ మేరకు ఇరాన్ సుప్రీం తరువాయి 2లో

### ఇస్లామాబాద్‌లో
## రేపు అమెరికా–ఇరాన్ ప్రతినిధుల చర్చలు

**ఇస్లామాబాద్ :** ఇస్లామాబాద్ వేదికగా శుక్రవారం (ఏప్రిల్ 10) అమెరికా–ఇరాన్ దేశాల ప్రతినిధులమధ్య చర్చలు ప్రారంభమవుతాయి.చర్చలకు రావాల్సిందిగా రెండు దేశాల ప్రతినిధులకు పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ఆహ్వానం పలికారు. పశ్చిమాసియా యుద్ధం, రెండు వారాల కాల్పుల విరమణ, శాంతి ఒప్పందం, భవిషయత్ కార్యాచరణ వంటి అనేక అంశాలపై ఈ చర్చలు జరిగే అవకాశం ఉంది. అమెరికా తరపున ఈసారి ఆ దేశ ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ చర్చల్లో పాల్గొంటారు. ఇరాన్ తరపున పార్లమెంటు స్పీకర్, ఎంతో గౌరవప్రదమైన సీనియర్ రాజకీయ నాయకుణ్ణి మించిన రాజనీతిజ్ఞుడు ఘాలిబాఫ్ చర్చల్లో ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తారు.

## కాల్పుల విరమణకు కారణం అదే : ట్రంప్
### ఇరాన్ నాయకత్వం మారింది, కలిసి పనిచేస్తాం

ఇరాన్ నాగరికతను నేలమట్టం చేస్తామని హూంకరించిన ట్రంప్ కాల్పుల విరమణ అంగీకారానికి వచ్చిన తర్వాత, ''ప్రపంచశాంతికి ఇది గొప్ప రోజు'' అని ప్రకటించారు. ఇక పశ్చిమాసియాకు స్వర్ణయుగం వస్తుందన్నారు. ఇక యుద్ధం చాలని ఇరాన్ భావించిందని అన్నారు. ఇరాన్ పది అంశాలతో కూడిన ప్రణాళికను మధ్యవర్తి పాకిస్థాన్ ద్వారా పంపిందని, రాబోయే చర్చలకు ఇది ఒక ప్రాతిపదికగా ఉంటుందని ట్రంప్ అన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. ''మేం ఇప్పటికే అన్ని సైనిక లక్ష్యాలను చేరుకున్నాం, అంతేకాదు, లక్ష్యాలను అధిగమించి దాదాపు 10,000 కు పైగా దాడులు చేశాం, మేం కాల్పుల విరమణ అంగీకారానికి ఒప్పుకోవడానికి కారణం అదే ఈ ప్రణాళికలో ఏమి ఉందో పూర్తిగా వివరాలు తెలియదు, కానీ తదుపరి చర్చలకు ఇది ఒక ప్రాతిపదికగా దోహదం చేస్తుందని పేర్కొన్నారు.

## యుద్ధంలో ఇరాన్ గెలిచింది : అబ్బాస్ అరాఘ్చి
### మా 10 అంశాల ప్రణాళికను ట్రంప్ ఒప్పుకున్నారు



**టెహ్రాన్:** తాము ప్రతిపాదించిన 10 సూత్రాల ప్రణాళికను చర్చల ప్రాతిపదికగా అమెరికా అంగీకరించిందని ఇరాన్ విదేశీవ్యవహారాలమంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చి ప్రకటించారు. యుద్ధంలో ఇరాన్‌కు ఇది గొప్ప విజయం, ఇరాన్ గెలిచింది అని ఆయన అన్నారు.యుద్ధంలో దాదాపు తమ ప్రధాన లక్ష్యాలను సాధించామని చెప్పారు. అమెరికా తమ షరతులను అంగీకరించడానికి ఒత్తిడి తీసుకువచ్చామన్నారు. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కూడా ఇదే విషయాన్ని మొదట చెప్పింది. అమెరికా దాడులు ఆగితే తాము పూర్తిగా ఎదురుదాడులు నిలిపివేస్తామన్నారు. హోర్ముజ్ జలసంధి తమ నియంత్రణలోనే ఉంటుందని, రెండు వారాలపాటు నౌకలను స్వేచ్ఛగా రాకపోకలకు అనుమతిస్తామని చెప్పారు.

## లెబనాన్‌పై కొనసాగుతున్న ఇజ్రాయెల్ దాడులు
### మళ్లీ మూతపడిన హోర్ముజ్

హోర్ముజ్ జలసంధిని ఇస్లామిక్ రివల్యూషనరీగార్డ్ సైనికులు (ఐఆర్‌జిసి) మళ్ళీ మూసివేసింది. తమ అనుమతి లేకుండా హోర్ముజ్ జలసంధిని దాటి వెళితే ఆ నౌకలను పేల్చివేస్తామని ప్రకటించింది. బుధవారం ఉదయం కాల్పుల విరమణ అంగీకారం కుదిరిన తర్వాత గ్రీస్ దేశ నౌక సహా కొన్ని నౌకలు హోర్ముజ్‌ను సురక్షితంగా దాటి వెళ్ళాయి. అయితే అమెరికా–ఇరాన్ మధ్య కుదిరినకాల్పుల విరమణ ఒప్పందం లెబనాన్‌కు వర్తింపజేయబోమని ఇజ్రాయెల్ ప్రకటించింది. లెబనాన్‌పై కొనసాగిన ఇజ్రాయెల్ దాడుల్లో బుధవారంనాడే 254 మంది మరణించారు. ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ''హోర్ముజ్ జలసంధిని మూసే శాం, మా అనుమతి లేకుండా ఏ నౌకా వెళ్ళకూడదు, ఉల్లంఘిస్తే.. ఆ నౌకలను పేల్చేస్తాం'' ఐఆర్‌జిసి నేవల్ స్టేషన్ సందేశాన్ని విడుదల చేసింది. కాల్పుల విరమణ ఒప్పంద పత్రం రూపురేఖలపై ఇరాన్ మీడియాలో వచ్చిన అంశాలకు, వైట్‌హౌస్‌కు సమర్పించిన అంశాలకు తేడాలు ఉన్నాయన్నది చర్చనీయాం శమైంది. దీనిని వైట్‌హౌస్ ఖండించింది. ఆ అంశాలు కార్యాచరణ ప్రణాళిక కాదని స్పష్టం చేసింది.

భారీగా తగ్గిన చమురు ధరలు 02

పశ్చిమాసియా శాంతి, స్థిరత్వాలకు బాట 02

## రెపో రేటు యథాతథం

### వృద్ధి రేటు 6.9 శాతం

ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉంటుందని అంచనా

ద్రవ్య విధానాన్ని ప్రకటించిన ఆర్‌బిఐ గవర్నర్



**రెండు వారాల పతనం తరువాత కోలుకున్న రూపాయి సుమారు 50 పైసల వరకు పెరుగుదల**

**ముంబై :** ఆరు వారాలుగా కొనసాగుతున్న అమెరికా–ఇజ్రాయెల్,ఇరాన్ యుద్ధంలో కాల్పుల విరమణ నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోలుకుంటుందనే ఆశల మధ్య, రిజర్వ్ బ్యాంక్ బుధవారం ఊహించిన విధంగానే వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచింది. రెపో రేటు ప్రస్తుతం ఉన్న 5.25 శాతాన్ని కొనసాగిస్తున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2026–27)లో భారతదేశ జిడిపి వృద్ధి రేటు 6.9 శాతంగా ఉండబోతుందని అంచనా వేశారు. ఆర్‌బిఐ ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) బుధవారం ముంబైలో ఆర్‌బిఐ గవర్నర్ నేతృత్వంలో తరువాయి 2లో

### అమెజాన్‌లో
## మరో14 వేల మందిపై వేటు?

మే మాసంలో తొలగించే అవకాశం




**న్యూఢిల్లీ :** ప్రముఖ ఈ– కామర్స్ సంస్థ అమెజాన్‌లో ఉద్యోగాలపై వేటు కొనసాగనుంది. మే మాసంలో మరో విడత ఉద్యోగాల కోతకు ఆ సంస్థ సిద్ధమైనట్లు తెలిసింది. ఎడబ్ల్యుఎస్, రిటైల్, మానవ వనరులతో సహా పలు విభాగాలలో సుమారు 14,000 మంది ఉద్యోగులపై వేటు వేసేందుకు అమెజాన్ కసరత్తు చేస్తున్నట్లు ఆసియా బిజినెస్ ఔట్ తెలియజేసింది. అయితే, అమెజాన్ సంస్థ ఈ వార్తలను తీవ్రంగా ఖండిస్తోంది. 'ఈ వార్తలు నిరాధారమైనవి. వాస్తవాలపై ఆధారపడలేదు,' అని కంపెనీ ప్రతినిధి ఒకరు తెలిపారు. సంస్థ అంతర్గత వ్యవహారాలపై అవగాహన ఉన్న తరువాయి 2లో



### కేరళ, పుదుచ్చేరి, అసోంలో
## నేడు పోలింగ్

**తిరువనంతపురం :** కేరళ,పుదుచ్చేరి,అసోం ఎన్నికల పోలింగ్ గురువారం జరుగుతుంది. ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. వామపక్ష ప్రజాస్వామ్య సంఘటన (ఎల్‌డిఎఫ్) అధికారంలో ఉన్న కేరళలోని 140 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానున్నది. పదేళ్ళు నిరాఘాటంగా అధికారంలో కొనసాగిన ముఖ్యమంత్రి పినరయి విజయన్ హ్యాట్రిక్‌తో మూడోసారి రికార్డు సృష్టించేందుకు సిద్ధపడుతున్నారు. సిపిఐ(ఎం) తరపున 86 మంది అభ్యర్థులు, తరువాయి 2లో

## దక్షిణాదిని రెచ్చగొట్టొద్దు



**లోక్‌సభ సీట్ల పెంపు యోచనపై స్టాలిన్**

**చెన్నై:** ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ఆమోదం కోసం పార్లమెంటు ప్రత్యేక సమావేశం జరపడమేంటి అని ముఖ్యమంత్రి స్టాలిన్ కేంద్రాన్ని ప్రశ్నించారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి 18 వరకు జరగనున్నాయి. కేంద్రం నారీశక్తి వందన్ అధినియం 2023 సవరణ బిల్లు, లోక్‌సభ సీట్లను పెంచే ప్రక్రియను ఆమోదింపజేసుకోనుంది. ఇలాంటి కీలకాంశాలపై చర్చ లేకుండా ప్రత్యేక సమావేశాలనేర్పాటు చేసి కేంద్రం ఆమోదింప చేసుకోవాలనుకోవడంపై స్టాలిన్ బుధవారం కేంద్రంపైనా, మోదీ ప్రభుత్వంపైనా తీవ్రంగా విమర్శించారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి జనాభాగణన ప్రారంభం అవుతుందని కేంద్రం ప్రకటించింది. అయితే ఈ జనగణన ప్రక్రియను కూడా కేంద్రం ఎందుకు రహస్యంగా ఉంచింది అని ఆయన ప్రశ్నించారు. దీనిపై దక్షిణాది రాష్ట్రాల ప్రజల ఆందోళనలను పరిష్కరించి, పారదర్శకతను నిర్ధారించాలని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ప్రధానిని కోరారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది చాలా ప్రమాదం. ఈ ప్రయత్నాలతో భారతదేశం నియంతత్వంవైపు జారుకుంటోందా అని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాదిలో వీస్తున్న చల్లనిగాలిని తుఫానుగా మార్చొద్దు అని హెచ్చరించారు. గౌరవనీయ ప్రధానమంత్రి దక్షిణాది ప్రజలు లేవనెత్తిన న్యాయమైన ప్రశ్నలకు తప్పక సమాధానం ఇవ్వాలి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను తరువాయి 2లో

### ఓటర్ల తొలగింపుపై
## మరోసారి కోర్టుకు వెళ్తాం

పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

భవానీపూర్ నుంచి నామినేషన్ దాఖలు



**కోల్‌కతా :** ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఓటర్ల తొలగింపుపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం బిజెపి, ఎన్నికల సంఘంపై విమర్శలు గుప్పించారు. ఓటర్ల జాబితా నుంచి వారిని తొలగించడాన్ని ప్రతిఘటించేందుకు తమ పార్టీ మరోసారి కోర్టును ఆశ్రయిస్తుందని ఆమె తెలిపారు. రాష్ట్రంలో ప్రత్యేక ముమ్మర సవరణ పూర్తి అయిన అనంతరం ఓటర్ల జాబితా నుంచి దాదాపు 91 లక్షల ఓటర్ల పేర్లను తొలగించిన నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 'పేర్లను తొలగించడం ద్వారా మీరు తృణమూల్ కాంగ్రెస్‌ను ఓడించలేరు, తొలగించిన పేర్లపై మేం మరోసారి కోర్టును ఆశ్రయిస్తాం' అని ఓటర్ల జాబితా ప్రక్రియపై తన ప్రధాన ప్రత్యర్థి అయిన బిజెపిపై ఆరోపణల దాడి చేస్తూ మమతాబెనర్జీ చెప్పారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో జోక్యం చేసుకోవాలని తరువాయి 2లో

### సిఎస్ఆర్ వ్యయం
## భాగస్వామ్యంగా చూడాలి



ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి.. అవసరమైన సహకారం అందిస్తాం

కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సిఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సిఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సిఎస్ఆర్ నిధులు తరువాయి 12లో

### వెంకటాపూర్ అసైన్డ్ భూమి
## పేదలకు పంచాలి

భూ కబ్జాదారులను అరెస్టు చేయాలి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా



ప్రజాపక్షం/హనుమకొండ

హనుమకొండ జిల్లా అయినవోలు మండలం వెంకటాపూర్ గ్రామం లో అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వెంకటాపూర్ గ్రామ రైతులు, పేదలు ధర్నా నిర్వహించారు . ఈ ఈ ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు బుధవారం హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చట్టవిరుద్ధంగా అసైన్డ్ భూములను కొందరు స్వాధీనం చేసుకున్నారని అన్నారు. రెవెన్యూ అధికారుల అండదండలతో పేదల అసైన్డ్ భూములను భూకబ్జాదారులు ఆక్రమించుకున్నారని, వాటిని అధికారులు తరువాయి 12లో



### ఉపాధి హామీ వేతన బకాయిలు
## తక్షణమే చెల్లించాలి

కేంద్ర ప్రభుత్వానికి మంత్రి సీతక్క డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్

ఉపాధి హామీ వేతనాల బకాయిలను తక్షణమే చెల్లించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ జల సరఫరా శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రెండు, మూడు నెలలు అత్యంత కీలకమని, ఈ సమయంలో ఎక్కడా తాగునీటి కొరత లేకుండా మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో 'మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, తరువాయి 12లో



## లెబనాన్‌లో 100 హెజ్బొల్లా కేంద్రాలపై దాడి

టెల్అవీవ్:అమెరికా–ఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన రోజునే లెబనాన్‌పై ఇజ్రాయెల్ భారీస్థాయిలో దాడులు కొనసాగించింది. ఇంతవరకూ జరిగిన యుద్ధంలో ఎన్నడూలేనివిధంగా హెజ్బొల్లాకు చెందిన 100 కమాండ్ సెంటర్లు, మిలిటరీ స్థావరాలపై ఇజ్రాయెల్ సైన్యాలు దాడులు చేసి తీవ్ర నష్టం కలిగించాయి. కేవలం పది నిమిషాల వ్యవధిలోనే ఈ తతంగాన్ని ఇజ్రాయెల్ సైన్యం పూర్తిచేసింది. బీరూట్ దక్షిణ శివారు ప్రాంతాలు, దక్షిణ లెబనాన్ ప్రాంతాలు, తూర్పు బెక్కా లోయ ప్రాంతంలో ఈ దాడులను ఏక కాలంలో కొనసాగించింది. అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందం లెబనాన్‌కు కూడా వర్తిస్తుందని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ప్రకటించిన కొద్ది గంటలకే ఆయన మాటలను చేతల్లో తిరస్కరిస్తూ నేతన్యాహూ ఈ దాడులు చేయించారు. ఇరాన్‌లో కాల్పుల విరమణకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు తాము మద్దతు ఇస్తామని, ఈ ఈ కాల్పుల విరమణ లెబనాన్‌కు వర్తించదని నెతన్యాహూ ఖరాఖండీగా ప్రకటించారు. లెబనాన్‌లో ఇప్పటివరకూ జరిగిన దాడుల్లో 1500 మంది పైగా మరణించారు. వీరిలో 130 మంది పిల్లలు ఉన్నారు.

## పశ్చిమాసియా శాంతి,స్థిరత్వాలకు బాట

### ఐరాస, భారత్, చైనా, రష్యా సహా ప్రపంచ నేతల హర్షం

**న్యూయార్క్:** అమెరికా–ఇరాన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకారం కుదరడంపై భారత్ సహా పలువురు ప్రపంచ నాయకులు హర్షం ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనీ గుటెరెస్ స్పందిస్తూ, కాల్పుల విరమణ ఒప్పందంపై హర్షం ప్రకటించారు. ఈ ఒప్పంద పరిధిలో ఉన్న దేశాలన్నీ అంతర్జాతీయ నిబంధనలు పాటించాలని, తమ తమ కర్తవ్యాలను నెరవేర్చాలని, శాంతిసాధన కృషి చేయాలని కోరారు. పౌరుల ప్రాణాలు రక్షించేందుకు తక్షణం శత్రుత్వాలను విడిచిపెట్టాలని కోరారు. ఈ కాల్పుల విరమణ ఒప్పందం కుదరడానికి ఎంతో చిత్తశుద్ధితో కృషి చేసిన పాకిస్థాన్ సహా ఇతర దేశాలకు ఆయన అభినందనలు తెలియజేశారు.భారత విదేశీమంత్రిత్వశాఖ ఒక ప్రకటన చేస్తూ, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడానికి, సేనలను వెనక్కు మళ్ళించడానికి ఇదొక సానుకూలమైన పరిణామమని పేర్కొంది. ఈ పరిణామాలు ఈ ప్రాంతంలో శాశ్వత శాంతికి, సుస్థిరతకు బాటలు పరచాలని ఆకాంక్షించింది. హోర్ముజ్ జలసంధి ద్వారా నౌకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా రాకపోకలు కొనసాగాలని కోరింది. అదేవిధంగా చైనా కూడా ఒక అధికారిక ప్రకటన చేస్తూ, ఈవిషయంలో తాము చేసిన కృషిని బలంగా ఉద్ఘాటించింది. కాల్పుల విరమణకు అంగీకారం కుదడం శుభపరిణామమని చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మావోనింగ్ అన్నా రు. కాల్పుల విరమణకు తాము బలమైన కృషి చేశామన్నారు. రష్యా ప్రతినిధి జఖరోవా కూడా ప్రకటన చేస్తూ తక్షణం శత్రుత్వాలను విడిచిపెట్టాలని కోరారు. హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరవాలని, కాల్పుల విరమణ ద్వారా ఇకమీదట శత్రుత్వాలకు స్వస్తిచెప్పాలని యూరోపియన్ యూనియన్ నాయకులు కోరారు.

# ఏడేళ్ళ తర్వాత భారత్‌కు ఇరాన్ ముడి చమురు

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయంగా చమురు ధరల స్థిరీకరణకోసం ఇరాన్ క్రూడాయిల్‌పై ఆంక్షలను 30 రోజులపాటు ట్రంప్ ఎత్తివేయడంతో భారత్‌కు ఏడేళ్ళ తర్వాత ఇరాన్ నుండి మొదటి చమురు నౌక వచ్చేందుకు రంగం సిద్ధమైంది. కురసావో ద్వారా అతిభారీ పరిమాణంలో చమురు మోసుకుకొచ్చే 'జయా క్యారియర్' ద్వారా ప్రభుత్వ రంగ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు ఈ ముడి చమురును అందుకోనున్నది. ఆగ్నేయాసియా జల్లాల్లో ఉన్న ఈ నౌక చైనా వెళ్ళి అక్కడి నుండి భారత్‌కు వస్తుంది. ఇరాన్‌కు డబ్బు చెల్లింపులలో సమస్యలు వచ్చిన కారణంగా భారత ముడి చమురు చైనాకు వెళ్ళిందన్న ఆరోపణలపై ప్రభుత్వం స్పందింస్తూ అవన్నీ లేనిపోని వార్తలని కొట్టిపారేసింది. 2018లో భారత్ 11.5 శాతం ముడి చమురును ఇరాన్ నుండే తీసుకుంది. ఒకదశలో రోజుకు, 5,18,000 బ్యారెళ్ళ చమురును భారత్ దిగుమతి చేసుకుంది. మరో ట్యాంకర్ కూడా జోర్డాన్ నుండి రానున్నది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు చమురు కొరతతో సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నందువల్ల 30 రోజుల గడువు ద్వారా హోర్ముజ్ నుండి నౌకలు స్వేచ్ఛగా వెళ్ళిపోవడానికి, ఆర్థిక వ్యవస్థలు కుదుట పడటానికి ట్రంప్ వీలు కల్పించారు.భారీ పరిమాణంలో చమురు కొనుగోలు చేసే ప్రపంచ దేశాల్లో భారతదేశం మూడవస్థానంలో ఉంది. 2019 మే నెల తర్వాత ఇరాన్ నుండి భారత్‌కు



ఒక్క చమురు నౌక కూడా రాలేదు. ఇక ఇప్పుడు అందుకు రంగం సిద్ధమైంది. ఇరాన్‌పై ప్రపంచదేశాలు ముఖ్యంగా అమెరికా అనేక ఆంక్షలు అమలు చేస్తోంది. 2022లో ఉక్రేన్‌పై రష్యా దాడి చేసేవరకూ ఈ ఆంక్షలు విపరీతంగా ఉండేవి. 1979లో టెహ్రాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని మతతీవ్రవాద భావజాలం గల విద్యార్థులు ఆక్రమించి సిబ్బందిని బందీలను చేసిన తర్వాత మొదటిసారి ఇరాన్‌పై అమెరికా ఆంక్షలు విధించింది.బందీలను విడుదల చేశాక 1981 జనవరిలో ఆ ఆంక్షలు ఎత్తివేశారు. కానీ 1981నుండి 1987 వరకు పర్షియన్ గల్ఫ్‌లో అమెరికా, ఇతర దేశాల నౌకలపై ఇరాన్ చేసిన చర్యలకు వ్యతిరేకంగా 1987లో తిరిగి ఇరాన్‌పై అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్‌తో వ్యా పారం చేసే సంస్థలను కూడా ఈ పరిధిలోకి తీసుకువచ్చేందుకు 1995లో ఈ ఆంక్షలను విస్తరించారు. ఇరాన్ అణుపదార్థాన్ని శుద్ధిచేయకూడదని పేర్కొంటూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి చేసిన 1696 తీర్మానానికి కట్టుబడి ఉండేందుకు ఇరాన్ తిరస్కరించడంతో భద్రతామండలి చేసిన 1736 తీర్మాన ప్రకారం 2006లో ఇరాన్‌పై మళ్ళీ మూడు ఆంక్షలు విధించారు. చమురు, గ్యాస్, పెట్రోకెమికల్స్‌లో పెట్టుబడులు, శుద్ధిచేసిన పె ట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు, ఇస్లామిక్ గార్డ్ కార్ప్ తో వ్యాపార లావాదేవీలు వంటి అంశాలకు మాత్రమే మొదట్లో అమెరికా తన ఆంక్షలను పరిమితం చేసింది. బ్యాంకింగ్, షిప్పింగ్, బీమా లావాదేవీలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఆ తర్వాత ఐక్యరాజ్యసమితి తన ఆంక్షల పరిధిని విస్తరించింది. ఈ విధంగా అనేక దశాబ్దాలుగా ఇరాన్‌పై విధించిన ఆంక్షలు ఆ దేశ జన జీవనంపైన, అనేక రంగాల అభివృద్ధిపైనా తీవ్ర ప్రభావం చూపించాయి. ఆంక్షలమధ్య జీవితం గడపడం ఇరాన్ ప్రజలకు కొట్టినపిండిలా మారింది. వారి జీవితం ఆంక్షలకు అనుగుణంగా అల్లుకుపోయింది. ఈ దశలో ఇరాన్‌పై ప్రపంచ దేశాల ఆంక్షలకు అమెరికా నాయకత్వం వహించింది. యురేనియంను శుద్ధి చేయవద్దని ప్రపంచదేశాలు మొత్తుకున్నాగానీ ఇరాన్ వినలేదు. తమ శాంతియుత ప్రయోజనాల కోసం, విద్యుత్ అవసరాలకోసం యురేనియం శుద్ధి చేస్తున్నామని ఇరాన్ పదే పదే ప్రకటించింది. అణ్వాయుధాలను ఉత్పత్తి చేయడం తమ లక్ష్యం కాదని, అణ్వాయుధం ఇస్లాం మత సిద్ధాంతానికి విరుద్ధమని కూడా ఇరాన్ ప్రకటించింది. ఐనప్పటికీ ఈ విషయంలో అమెరికా,యూరప్ దేశాలు ఇరాన్‌ను నమ్మలేదు. 2015 అక్టోబరులో జెసిపిఓఎ ఒప్పందం కు దిరింది. ఫలితంగా 2016లో ఐక్యరాజ్యసమితి ఆంక్షల ను ఎత్తివేసింది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక, ఇరాన్ అణు ఒప్పందం నుండి అమెరికా వైదొలగుతుందని 2018మే నెలలో ప్రకటించారు. నవంబరునాటికి తిరిగి అంక్షలు విధించారు. 2024–2025లో కూడా ఈ ఆం క్షలను విస్తరించారు. అప్పటినుండి ఇరాన్‌పై శత్రుత్వం ముదిరిపాకాన పడి ఈనాటికి ఈ దశకు చేరుకుంది.

## ఇరాన్ ప్రణాళికలో 10 కీలకాంశాలు

మధ్యవర్తి పాకిస్థాన్ ద్వారా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఇరాన్ పది అంశాల ప్రణాళిక పంపింది. ఈ ప్రణాళిక ఆచరణయోగ్యంగా ఉందని ట్రంప్ భావించారు. ఈ మేరకు ఆయన రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించారు. ఇరాన్ ప్రభుత్వ ప్రసార సంస్థ ప్రకటించిన ప్రణాళికలోని 10 కీలక అంశాలు ఇవే.

- 1.ఇరాన్‌లో యుద్ధాన్ని కాలపరిమితి లేకుండా పూర్తిగా శాశ్వతంగా నిలిపివేయడం
- ఇరాన్ పునర్నిర్మాణానికి పూర్తి నష్టపరిహారం చెల్లించడం
- ఇరాన్ అణుశుద్ధి హక్కులకు రక్షణ
- హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌కు పూర్తి నియంత్రణ
- హోర్ముజ్ జలసంధిలో నౌకాయాన స్వేచ్ఛ,భద్రత నిర్ధారణకు ఒక ప్రోటోకాల్–షరతులు ఏర్పాటు చేయడం
- ఇరాన్‌పై ఆంక్షలు ఎత్తివేసేందుకు పూర్తి నిబద్ధత ప్రకటించడం,
- అమెరికా వద్ద స్తంభించిన ఇరాన్ ఆస్తులు,నిధుల విడుదల
- ఎటువంటి అణ్వాయుధాలను ఇరాన్ కోరుకోవట్లేదు
- పశ్చిమాసియా ప్రాంతంలో అన్ని సంఘర్షణలను పూర్తిగా అంతం చేయడం.
- పై షరతులకు ఆమోదం లభించిన వెంటనే అన్ని రంగాలలో కాల్పుల విరమణ అమలులోకి వస్తుంది.

## భారీగా తగ్గిన చమురు ధరలు

**వాషింగ్టన్:** ఇరాన్‌పై తలపెట్టిన సైనిక దాడుల ను రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన తో అంతర్జాతీయ మార్కెట్లపై తక్షణ ప్రభావం పడింది. గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ భయాలు తా త్కాలికంగా తొలగిపోవడంతో ముడి చమురు ధరలు




భారీగా పడిపోయాయి. స్టాక్ మార్కెట్లు సానుకూలంగా స్పందించాయి.గత కొన్ని వారాలుగా ర్ముజ్ జలసంధి వద్ద నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా పెరుగుతూ వచ్చిన ముడి చమురు ధరలు, ట్రంప్ ప్రకటనతో 100 డాలర్ల కంటే దిగువకు పడిపోయాయి. హర్మూ జ్ జలసంధిని ఇరాన్ తిరిగి తెరవాలనే షరతుపై దాడులను నిలిపివేస్తున్నట్లు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' లో వెల్లడించారు. ఈ వార్తతో పెట్టుబడిదారులలో నెలకొన్న ఆందోళన తగ్గింది. అమెరికా ప్రధాన సూచీల ఫ్యూచర్స్ 2 శాతానికి పైగా పెరిగాయి. ప్రపంచంలోని ఐదో వంతు చమురు రవాణాకు కీలకమైన ర్మూజ్ జలసంధిలో ఇరాన్ ఆంక్షలు విధించడంతో సరఫరాపై ఆందోళనలు పెరిగి ధరలు పెరిగాయి. తాజా పరిణామాలతో అమెరికా మార్కెట్లతో పాటు ఆసియా మార్కెట్లు కూడా లాభపడ్డాయి. జపాన్ నిక్కీ, దక్షిణ కొరియా కోస్పి సూచీలు పుంజుకున్నాయి. అయితే, ఈ విరామం తాత్కాలికమేనని, పరిస్థితి ఇంకా సున్నితంగానే ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కాగా గల్ఫ్ నుంచి అధికంగా చమురు దిగుమతి చేసుకునే భారత్ వంటి దేశాలకు ఈ పరిణామం స్వల్పకాలిక ఊరటనిచ్చే అంశం.

## జార్జియా ప్రత్యేక ఎన్నికల్లో ట్రంప్ అభ్యర్థి ఫుల్లర్ గెలుపు



**అట్లాంటా:**అమెరికాలోని ఆగ్నేయ ప్రాంత రాష్ట్రం జార్జియాలో జరిగిన ప్రత్యేక ఎన్నికల్లో కాంగ్రెస్ స్థానాన్ని రిపబ్లికన్‌పార్టీ ప్రాసిక్యూటర్ గెలుచుకున్నారు. ట్రంప్ మద్దతు ఇచ్చిన క్లేఫుల్లర్ (43) 14 వ కాంగ్రెషనల్ స్థానాన్ని గెలుచుకుని ప్రతినిధుల సభలో ప్రవేశించారు. మంగళవారం జరిగిన రన్నాఫ్ ఎన్నికల్లో ఆయనకు ప్రత్యర్థిగా ఉన్న డె మొక్రటిక్‌పార్టీ అభ్యర్థి షాన్ హారిస్‌ను ఓడించారు. రు. అంతకుముందు ఫుల్లర్ వాకర్ కౌంటీలోని లు కౌట్ మౌంటెన్ పట్టణ జిల్లా అటార్నీగా బాధ్యత లు నిర్వహించారు. అమెరికా ఎయిర్‌ఫోర్స్‌లో, జార్జియా ఎయిర్ నేషనల్ గార్డ్‌లో కూడా ఆయన పని చేశారు. దిగువసభకు మార్జోరీ టేలర్ గ్రీన్ రా జీనామా చేయడంతో ఈ మిగిలిన పదవీకాలాన్ని పూర్తిచేసేందుకు వీలుగా ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఈ ప్రత్యేక ఎన్నిక నిర్వహించారు.

## రెచ్చగొట్టొద్దు (మొదటి పేజీ తరువాయి)

ఎలా నిర్వహించాలనుకుంటుందో పారదర్శకంగా ప్రకటించకుండా మొత్తం ప్రక్రియను ఎందుకు రహస్యంగా ఉంచింది అని స్టాలిన్ ప్రశ్నించారు. ఏప్రిల్ 29 తర్వాత పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్ష నాయకుల న్యాయమైన అభిప్రాయాన్ని విస్మరించడంలో ఉన్న రహస్యం ఏమిటి అని నిలదీశారు. ప్రతిపక్ష పార్టీలు, మీడియా ప్రశ్నలకు సైతం మోదీ సమాధానం ఇవ్వరు. కనీసం ప్రజల ప్రశ్నలకైనా సమాధానం ఇస్తారా అని ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల హక్కులను దెబ్బతీస్తూ, ఉత్తరాదికి అధికారాన్ని కట్టబెట్టే కేంద్ర బీజేపీ ప్రభుత్వ చర్యలను డీఎంకే చూస్తూ ఊరుకోదు అని స్టాలిన్ స్పష్టం చేశారు. ఇక్కడ నివశిస్తున్న ప్రజల భవిష్యత్తు ముఖ్యం. మాకు ఎంత ఖర్చయినా సరే, మా అనుమతి లేకుండా, మాతో కనీసం మాట్లాడకుండా ఈ విషయంలో తీసుకున్న ఏ నిర్ణయానికి మేం అంగీకరించం. న్యాయమైన పునర్విభజనను డిమాండ్ చేస్తున్నాం అని ఎక్స్ పోస్టులో స్టాలిన్ పేర్కొన్నారు.

## 14 వేల మందిపై వేటు?

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తి ప్రకారం కోతలతో పాటు 'భారీ పునర్నిర్మాణం' కూడా జరుగుతుందని వార్తలు వచ్చాయి. అమెజాన్ తదుపరి విడత ఉద్యోగ కోతలలో మధ్యస్థాయి మేనేజర్లు, వైట్‌కాలర్ ఉద్యోగులు ఎక్కువగా ప్రభావితం కావచ్చు. ప్రస్తుతానికి, వేర్‌హౌజ్, లాజిస్టిక్స్ ఉద్యోగులకు మినహాయింపు ఉంటుందని భావిస్తున్నారు. అక్టోబర్ 2025 నుండి అమెజాన్ 30,000 కార్పొరేట్ ఉద్యోగాలను తొలగించింది. మే నెలలో జరగబోయే తొలగింపులు జరిగితే, ఏడాదిలోపు అమెజాన్ చేపట్టే మూడవ ప్రధాన ఉద్యోగ కోత అవుతుంది. అక్టోబర్ 2025లో మేనేజర్ స్థాయిలో తగ్గించి, బ్యూరోక్రసీని అరికట్టాలనే ప్రయత్నంలో భాగంగా కంపెనీ సుమారు 14,000 కార్పొరేట్ ఉద్యోగాలను తొలగించింది. జనవరి 2026లో మరో 16,000 మందిని తొలగించారు. 2022–2023 మధ్య అమెజాన్ తొలగించిన 27,000 ఉద్యోగాలను దీనికి కలిపితే, మూడేళ్లలో మొత్తం 57,000కు పైగా కార్పొరేట్ ఉద్యోగాలు పోయినట్లు అవుతుంది. ఇదంతా ఎఐ ప్రభావంతో జరుగుతుందని ప్రచారం సాగుతోంది.

## యథాతథం (మొదటి పేజీ తరువాయి)

సమావేశమైంది. అనంతరం సమావేశంలో 2026–27 ఆర్థిక సంవత్సరాని కి సంబంధించిన రిజర్వ్ బ్యాంక్ మొదటి ద్వైమాసిక ద్రవ్య విధాన ముఖ్యాంశాలను గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. పశ్చిమ ఆసియా సంక్షోభం దేశీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇంధనం, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు అధిక స్థాయిలో ఉండటం, 2027 ఆర్థిక సంవత్సరంలో దేశీయ ఉత్పత్తికి అవరోధంగా మారే అవకాశం ఉందని తెలిపారు. బ్యాంకింగ్ వ్యవస్థలో తగినంత ద్రవ్య లభ్యత ఉండేలా చూసేందుకు ఆర్‌బిఐ క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. వాటిలో ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. ప్రామాణిక వడ్డీ రేటు (రెపో రేటు) 5.25 శాతంగానే యథాతథంగా కొనసాగనుంది. ద్రవ్య విధాన వైఖరి తటస్థ స్థితిలోనే కొనసాగుతుంది. 2026 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 7.6 శాతంతో పోలిస్తే, 2027 ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధి రేటు 6.9 శాతంగా అంచనా వేయబడింది. 2027 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉంటుందని అంచనా. ఏప్రిల్ 3 నాటికి, భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు (ఫారెక్స్ రిజ ర్వ్) 697.1 బిలియన్ డాలర్ల వద్ద ఉన్నాయని, ఇవి 11 నెలల దిగుమతులకు సరిపడా ఉన్నాయని తెలిపారు. ఆర్‌బిఐ వడ్డీ రేట్ల నిర్ణాయక కమిటీ తదుపరి సమావేశం జూన్ 3 నుండి 5 వరకు జరగనుంది.

**కోలుకున్న రూపాయి :** ఇరాన్‌పై రెండు వారాల పాటు సైనిక దాడులను నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో, బుధవారం ప్రారంభ ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి 50 పైసలు పెరిగి 92.56కు చేరింది. రెండు వారాల కాల్పుల విరమణ ప్రకటన రిస్క్ ఆస్తులలో భారీ బేరసారాల కొనుగోళ్ల వెల్లువను ప్రేరేపించిందని ఫారెక్స్ వ్యాపారులు తెలిపారు. దీంతో ఆసియా స్టాక్స్, డౌ ఫ్యూచర్స్, బంగారం, వెండి ధరలు పెరగగా, బ్రెంట్ ఆయిల్ ధర బ్యారెల్ కు 100 డాలర్ల దిగువకు 96 డాలర్లకు పడిపోయింది. దీనికి అనుగుణంగా రూపాయి 92.56 స్థాయిలకు పెరిగింది.

## యుద్ధానికి విరామం

(మొదటి పేజీ తరువాయి)

నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రకటించింది. ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యాద్ అబ్బాస్ అరాగ్చీ కూడా ఈ విషయంపై స్పందించారు. అమెరికా దాడులు పూర్తిగా ఆగితే... తమ సైనిక చర్యలను నిలిపివేస్తామని స్పష్టం చేశారు. అదే విధంగా హోర్ముజ్ జలసంధి ద్వారా రెండు వారాల పాటు సురక్షిత రవాణా జరగడానికి అనుమతిస్తామని ప్రకటించారు. ఈ నిర్ణయం అంతర్జాతీయ చమురు సరఫరాలపై ఉన్న ఆందోళనలను తగ్గించేలా ఉంది. ఇరాన్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రకటనలో... యుద్ధం ప్రారంభం నుంచే తమ లక్ష్యాలు సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని నిర్ణయించుకున్నామని పేర్కొంది. అమెరికా విధించిన డెడ్‌లైన్లను అనేకమార్లు తిరస్కరించామని, తమ వ్యూహం ప్రకారం యుద్ధాన్ని కొనసాగించామని తెలిపింది. కాగా, కాల్పుల విరమణ ఒప్పందంతో ప్రపంచ మార్కెట్‌లో ఉత్సాహం వెల్లువెత్తింది. భారత్ సహా ఆసియా మార్కెట్లు పుంజుకున్నాయి. చమురు ధరలు కూడా గణనీయంగా తగ్గాయి. మార్చి 3వ తేదీన బ్యారెల్‌కు 120 డాలర్లుగా ఉన్న ముడి చమురు ధర ఏప్రిల్ 8వ తేదీ బుధవారం ఉదయం నాటికి 94 డాలర్లకు తగ్గిపోయింది.ఈ తగ్గుదల దాదాపు 15 శాతంగా నమోదైంది. తమకు అనుకూలంగానే యుద్ధం ముగుస్తుందని మొదటినుండీ ఇరాన్ చెబుతున్నవిధంగానే ఈ తాత్కాలిక అంగీకారం కుదిరింది. ఐతే దీనిపై సవివరం గా ఇస్లామాబాద్‌లో చర్చలు జరుగుతాయి. పాకిస్థాన్ సారథ్యంలో టర్కీ,ఈజిప్టు దేశాల ప్రతినిధులు కొనసాగించిన మధ్యవర్తిత్వ చర్యల్లో భాగంగా ట్రంప్ చెప్పిన 15 అంశాల ప్రణాళికకు విరుద్ధంగా, పది అంశాల ప్రణాళికను ఇరాన్ ప్రతిపాదించింది. ఇంటా బయటా ఈసడింపులతో ఏకాకిగా మారిన ట్రంప్, పాకిస్థాన్ అభ్యర్థన మేరకు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు తన సొంత ట్రూత్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. హోర్ముజ్‌తో తమకు అవసరం లేదని చెబుతూ వచ్చిన ట్రంప్, ఈ పది అంశాల ప్రణాళిక ప్రకారం, ఆ జలసంధిపై ఇరాన్ ఆధిపత్యాన్ని, నియంత్రణను అంగీకరించారు. ఈ మేరకు రాబోయే రోజుల్లో ఇరాన్, ఒమన్ దేశాలు హోర్ముజ్ ద్వారా వెళ్ళే నౌకలపై టోల్ ఫీజు వసూలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నాయి. రెండు వారాలపాటు హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు ఇరాన్ అంగీకరించింది. ఈ రెండు వారాల కాల్పుల విరమణ సమయంలో ఇరాన్ సైన్యం పర్యవేక్షణలో హోర్ముజ్ జలసంధి ద్వారా నౌకలు రాకపోకలు కొనసాగిస్తాయి.పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేసి చెప్పినందువల్లనే తాను ఈ కాల్పుల విరమణకు అంగీకరించానని ట్రంప్ పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు ఇరాన్ అంగీకరించిందని, రెండు వారాలపాటు వారిపై దాడులు చేయబోమని ప్రకటించారు. పశ్చిమాసియాలో శాశ్వతశాంతికి ఈ సమయం సద్వినియోగం అవుతుందని ఆశాభావం ప్రకటించారు. పాకిస్థాన్ ఆధ్వర్యంలో ట్రంప్ చేసిన ప్రకటనను తాము పరిగణనలోకి తీసుకున్నామని ఇరాన్ కూడా ప్రకటన చేసింది. దీంతో ఈ కాల్పుల విమరణ పాకిస్థాన్ మధ్యవిజయంగా చరిత్రలో నమోదైంది. అదే విధంగా అమెరికాతో ముఖాముఖీ చర్చలు జరిపేందుకు కూడా ఇరాన్ అంగీకారం తెలియజేసింది. ఇస్లామాబాద్‌లో ఏప్రిల్ 10వ తేదీన అమెరికా–ఇరాన్ ప్రతినిధులమధ్య ముఖాముఖీ చర్చలు జరుగుతాయి. ఈ ఒప్పందం ప్రాంతీయ శాంతికి దోహదం చేస్తుందని పాకిస్థాన్ ప్రకటించింది. ఈ ఒప్పందం ఇజ్రాయెల్‌కు కూడా వర్తిస్తుందని పాకిస్థాన్ ప్రకటించింది. ఈ పరిస్థితులమధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత అమెరికా,ఇరాన్ రెండూ ఎవరికి వారే విజయం మాదే అని వేరు వేరుగా ప్రకటించుకున్నాయి.తాము ప్రతిపాదించిన 10 అంశాల షరతుల ప్రణాళికను అమెరికా అంగీకరించిందని ఇరాన్ విదేశీవ్యవహారాలమంత్రి అబ్బాస్ అరాఘ్చీ ప్రకటించారు. ఇది మా గొప్ప విజయం అని ఆయన ప్రకటించారు. ట్రంప్ సోషల్ మీడియా పోస్టుపై ఇరాన్ మీడియా ఒక కథనాన్ని ప్రచురించింది. ఇరాన్‌కు వ్యతిరేకంగా వాదించిన ట్రంప్ అవమానకర పద్ధతులలో వెనుదిరిగారని కూడా కథనం ప్రచురించింది. 'హోర్ముజ్‌ను గడువులోపు తెరవకపోతే ఒక నాగరికత సంపూర్ణంగా తుడిచిపెట్టుకుపోతుంది, ఈ నాగరికతను తిరిగి తీసుకురాలేరు'' అని తీవ్ర హెచ్చరికలు చేసి కొద్దిగంటల క్రితం ఇరాన్‌తోపాటు యావత్ ప్రపంచాన్ని ఊపిరిబిగబట్టే ఉత్కంఠకు గురిచేసిన ట్రంప్, మరో రెండు గంటల్లో గడువు ముగుస్తుందనగా, బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఒప్పందానికి అంగీకారం తెలియజేశారు.

**గల్ఫ్‌దేశాల్లో రెండు గంటలు కొనసాగిన ఇరాన్ దాడులు**

అమెరికా–ఇరాన్ కాల్పుల విరమణ అంగీకార ప్రకటన వెలువడిన తర్వాత కూడా బుధవారంనాడు మొదటి రెండు గంటలసేపు గల్ఫ్ దేశాల్లో ఇరాన్ దాడులు కొనసాగాయి. మరోవైపు ఇస్లామిక్ రిపబ్లిక్‌పై ఇజ్రాయెల్ కూడా లక్ష్యాలపై గురిపెట్టి దాడులు కొనసాగించింది. దిగ్భ్రాంతికరమైన ముప్పు, తరుముకొచ్చిన గడువు, ఉత్కంఠల తర్వాత కుదిరిన ఈ ఒప్పందంతో యావత్ ప్రపంచం తన భయాలు వదిలించుకుని ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్నాయి.ఫిబ్రవరి 28వ తేదీన ప్రారంభమైన యుద్ధం 40 రోజులపాటు ఏప్రిల్ ఎనిమిదో తేదీ వరకూ కొనసాగింది. ఐనప్పటికీ గల్ఫ్ దేశాల్లో దాడులు కొనసాగాయి. ఒప్పంద ప్రకటన వచ్చిన తర్వాత రెండు గంటలసేపు ఇరాన్ దాడులు చేసినప్పటికీ, తాముమాత్రం కాల్పుల విరమణ పాటించినట్లు ట్రంప్ ప్రకటించారు.

**దీర్ఘకాలిక ఒప్పందం ఉండాలి : జె.డి.వాన్స్**

అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన ఈ తాత్కాలిక కాల్పుల విరమణ అంగీకారం ముట్టుకుంటే పగిలిపోయేంత పెళుసుగా ఉందని, ఒక బలమైన ఒప్పందం కోసం ఇరు పక్షాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ అన్నారు. ఇస్లామాబాద్‌లో శుక్రవారం ఇరాన్ ప్రతినిధులతో జరగబోయే ముఖాముఖీ చర్చల్లో జె.డి.వాన్స్ కీలకపాత్ర వహిస్తారని వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆయన నుండి ఈ ప్రకటన వెలువడింది. ఒక దీర్ఘకాలిక ఒప్పందం కోసం సద్భావనతో చర్చలు జరపాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. హంగేరీ జాతీయ ఎన్నికల ప్రచారంలో ఉన్న వాన్స్ బుడాపెస్ట్‌లో మాట్లాడుతూ, ఇరానీయులు మాతో సద్భావనతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉంటే ఒక బలమైన ఒప్పందం సాధ్యపడుతుందని అన్నారు. మేం కష్టపడి ఏర్పాటు చేసిన ఈ పెళుసు ఒప్పందాన్ని కూడా అమలు జరగనీయకుండా వారు అడ్డుకుంటే ఇకవారు ఎంతమాత్రం సంతోషంగా ఉండలేరని హెచ్చరించారు. ఒక నిర్ణయాత్మక ఒప్పందం కోసం తదుపరి చర్చలు చేయడానికి పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ చర్చలకు ఆతిథ్యం ఇస్తున్నారని చెప్పారు.

## మా వేళ్ళు ఇంకా ట్రిగ్గర్ మీదే.. ఇది యుద్ధ ముగింపు కాదు మొజ్తాబా

**టెహ్రాన్:**తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం యుద్ధ ముగింపు కాదని, మా వేళ్ళు ఇంకా ట్రిగ్గర్ మీదే ఉన్నాయని ఇరాన్ సర్వాధినేత మొజ్తాబా ఖమేనీ హెచ్చరించారు. ఐనప్పటికీ ఒప్పంద నియమాలకు, ఒప్పంద నీతికి అనుగుణంగా కాల్పులు నిలిపివేయాలని అన్ని సైనిక విభాగాలకు మొజ్తాబా ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ దాడులు జరిగినా ప్రతిఘటించడానికి ఇరాన్ సర్వసన్నద్ధంగా ఉందని పేర్కొన్నారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వం ద్వారా ఇరాన్ ప్రకటించిన 10 అంశాల ప్రణాళికను అమెరికా అంగీకరించిన తర్వాత ఈ ఒప్పందానికి అంగీకరించినట్లు ఇరాన్ ప్రకటించింది. ప్రస్తుతం అపస్మారకస్థితిలో ఉన్నాడని పాశ్చాత్యపత్రికలు,అమెరికా మీడియా ప్రచారం చేస్తున్న మొజ్తాబా ఖమేనీ పేరుతో ఈ తాత్కాలిక కాల్పుల విరమణపై ఒక ప్రకటన వెలువడింది. ఒక నాగరికతను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం అని ట్రంప్ ప్రకటించిన తర్వాత ఇరాన్‌కు ఇచ్చిన గడువు ఇంకా 90 నిమిషాలలో ముగిసిపోయే చివరి దశలో ఈ ఒప్పం దం కుదిరింది. యుద్ధం మొదలైన తర్వాత మొదటిసారి మొజ్తాబా ఖమేనీ ఐఆర్‌జిసికి ఆదేశాలు ఇవ్వడం మానేసి తన సంధాన కర్తలను తాత్కాలిక సంధి దిశగా నడిపించారని అమెరికా వర్జీనియాలోని అమెరికా న్యూస్ వెబ్‌సైట్ ''యాక్సియోస్'' ప్రకటించింది. కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత మొజ్తాబా ఖమేనీ ప్రకటనను ఇరాన్ ప్రభుత్వ మీడియా చదివి వినిపించింది. 10 అంశాల ఇరాన్ షరతులను అమెరికా అంగీకరించిందని, వెనక్కు మళ్ళిందని ఇరాన్ మీడియా ప్రకటించింది.

## మరోసారి కోర్టుకు వెళ్తాం

(మొదటి పేజీ తరువాయి)

కోరుతూ మమతా బెనర్జీ ఫిబ్రవరిలో వాదించా రు. అక్టోబరు 2025 నాటికి 7.66 కోట్ల మంది అసలు ఓటర్ల సంఖ్య నుంచి మొత్తం 90.83 లక్షల కు పైగా పేర్లను తొలగించినట్లు ఎన్నికల సంఘం (ఇసి) గణాంకాలు వెల్లడించాయి. దీని ప్రకారం ప్రస్తుతం ఓటర్ల తొలగింపు నిష్పత్తి 11.85శాతానికి పైగా ఉందని తెలిపింది. హుగ్లీ జిల్లాలోని ఆరంబాగ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీ లో టిఎంసి అధినేత మమతా బెనర్జీ ప్రసంగిస్తూ ఓటర్ల జాబితాను తారుమారు చేయడానికి, ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బు ఆఫర్ చేయడానికి కాషాయపార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఫోన్ ద్వారా ప్రజలను ఎన్నికల సంఘం బెదిరిస్తోందని కూడా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు.'అది (ఇసి) బిజెపి ఆదేశా ల మేరకు పనిచేస్తోంది. ప్రజలకు ఫోన్ చేసి బెదిరిస్తోంది. భయపెడుతోంది'అని ఆమె ఆరోపించారు.

**భారీ ప్రదర్శనతో...నామినేషన్ దాఖలు చేసిన సిఎం మమత :** భారీ సంఖ్యలో తరలి వచ్చిన తన మద్దతుదారుల నినాదాలు హోరెత్తుతుండగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం తన కాళీఘాట్ నివాసం నుంచి ప్రదర్శనగా వెళ్లి భవానీపూర్ స్థానం నుంచి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత మమతాబెనర్జీ నామినేషన్ దాఖలు సందర్భంగా మద్దతుదారులు పెద్ద సంఖ్యలో ఒక ప్రవాహం లా తరలివచ్చారు. ఆమె తనదైన శైలిలో చేతులు జోడించి నమస్కరిస్తూ రోడ్డుకు ఇరువైపులా బారులు తీరిన పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులకు అభివాదం చేస్తూ దాదాపు 800 మీట్ల మేరకు ఉన్న అలీపోర్ సర్వే బిల్డింగ్ వరకూ నడుచుకుంటూ వెళ్లి నామినేషన్ పత్రా లు దాఖలు చేశారు. ప్రదర్శన సమయంలో తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు దిక్కులు పిక్కటిల్లేలా 'మమతా బెనర్జీ జిందాబాద్', 'తృణమూల్ కాంగ్రెస్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశా రు. భవానీపూర్ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మమత తన ప్రత్యర్థి అయిన బిజెపి అభ్యర్థి సువేందు అధికారితో ఈ ఎన్నిక ల్లో తలపడబోతున్నారు. ఆమె నామినేషన్ పత్రాలపై కోల్‌కతా మేయర్, సీనియర్ మంత్రి ఫిర్‌హాద్ హకీం భార్య రూబీ హకీమ్, వార్డు నెంబర్ 71 టిఎంసి బ్లాక్ ప్రసిడెంట్ బబ్లూ సింగ్, భవానీపూర్ ఎడ్యుకేషన్ సొసైటీకి చెందిన మిరాజ్‌షా సంతకా లు చేయనున్నారు. భవానీపూర్ నియోజకవర్గంలో దశాబ్దాలుగా గుజరాతీ వ్యాపారవేత్తలు, బెంగాలీ కుటుంబాలు, పంజాబీ గృహస్తులు, ముస్లిం నివాసితులు పక్కపక్కనే నివసిస్తున్నారు. బెంగాల్ బహుళత్వ స్ఫూర్తికి సంబంధించిన రాజకీయ సందేశంగా మమ తా బెనర్జీ రోడ్ షో, నామినేషన్ దాఖలును తృణమూల్ కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది.

## నేడు ఎన్నికలు (మొదటి పేజీ తరువాయి)

సిపిఐ తరపున 25 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మరోవైపు ప్రతిపక్ష యుడిఎఫ్ కూటమి తరపున వి.డి.సతీశన్, శశిథరూర్ కూడా అధికారం చేజిక్కించుకునే కార్యకలాపాల్లో నిమగ్నం కాగా, బిజెపి నాయకత్వానగల తృతీయ కూటమి ఎన్‌డిఎ ఇంకా తన ప్రభావాన్ని పెంచుకునే ప్రయత్నాలలో ఉంది. మే నాలుగో తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. పుదుచ్చేరీ అసెంబ్లీలో ఉన్న 30 స్థానాలకు ప్రధానంగా ఎన్‌డిఎ, కాంగ్రెస్–డిఎంకె కూటమి మధ్య పోటీ జరుగుతోంది. ఈ ఎన్నికల్లో నటుడు విజయన్‌కు చెందిన తమిళగ వెట్రి కళగం (టివికె) పార్టీ కూడా ఎన్నికల బరిలో ఉంది. ఎన్‌డిఎ కూటమిలో ఆల్ ఇండియా ఎన్.ఆర్ కాంగ్రెస్,బిజెపి ఉన్నాయి. ఇక 126 మంది సభ్యులున్న అసోం అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి వరుసగా మూడవసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తోండగా, 2016లో అధికారాన్ని కోల్పోయిన కాంగ్రెస్ అసోం రాష్ట్రాన్ని తిరిగి చేజిక్కించుకోవాలని తహతహలాడుతోంది. ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్, ప్రతిపక్షనేత దేబబ్రత సైకియా, ఎఐయుడిఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్, రైజోర్ దళ్ నాయకుడు అఖిల్ గొగోయ్, ఎజెపి ప్రసిడెంట్ లురిన్‌జ్యోతి గొగోయ్ ఎన్నికల బరిలో ఉన్నారు. 35 జిల్లాలలో 31,490 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రాజకీయ పార్టీలలో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 99మంది అభ్యర్థులను బరిలోకి దింపింది. బిజెపి 90మంది,ఎఐయుడిఎఫ్ 30మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఎన్‌డిఎ భాగస్వాములైన అసోం గణ పరిషద్ (ఎజిపి) 26 స్థానాలలో, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బిపిఎఫ్) 11 స్థానాలలో పోటీ చేస్తున్నాయి. 6.42లక్షల మంది తొలిసారి ఓటు వేస్తుండగాచ 80ఏళ్లు పైబడిన ఓటకెంల 2.50 లక్షల మంది ఉన్నారు.

## ‘మే’లో టిజెఎస్ మొదటి ప్లీనరీ:కోదండరామ్




ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనకు, రాజకీయ ప్రక్షాళనకు ప్రతి కార్యకర్త కూడా సైనికునిగా పని చేయాలని టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీతో మిత్రపక్షంగా ఉన్నప్పటికీ ప్రధాన ప్రజాసమస్యలపైన ఎప్పటికప్పుడు ప్రజా ఆందోళనలను చేపట్టాలని సూచించారు. టిజెఎస్ నాలుగవ రాష్ట్ర ప్లీనరీని ‘ మే ’ మొదటి వారంలో హైదరాబాద్‌లో నిర్వహించాలని రాష్ట్ర విస్తృత స్థాయి కమిటీ నిర్ణయించినట్టు తెలిపారు. హైదరాబాద్‌లోని టిజెఎస్ రాష్ట్ర కార్యాలయంలో కోదండరామ్ అధ్యక్షతన టిజెఎస్ రాష్ట్ర విస్తృత స్థాయి కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిజెఎస్‌ను గ్రామస్థాయి నుండి పటిష్టంగా నిర్మించాలన్నారు. స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలపై గళమెత్తాలన్నారు. దళిత క్రిస్టియన్ల రిజర్వేషన్లు ఎత్తివేస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని, ఈ నేపథ్యంలో దళిత క్రిస్టియన్ల రిజర్వేషన్ల అంశంలో కలిసొచ్చే శక్తులతో కలిసి ఉద్యమించాలన్నారు.ఆర్‌టిసి, సింగరేణి పరిరక్షణకు ప్రత్యేక కార్యచరణకు పూనుకుందామని తెలిపారు. కాగా ప్లీనరీ నిమ్మితం పలు కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కుంట్ల ధర్మార్జున్, అంబటి శ్రీనివాస్, బైరి రమేష్, పల్లె వినయ్ కుమార్, శంకర్ రావు, రమేష్ ముదిరాజ్, ఆశప్ప, యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు సలీం పాషా, విద్యార్థి విభాగం అధ్యక్షుడు అరుణ్ ప్రసాద్, టిజెఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మళ్లీ అధికారంలో వస్తుందని హరీష్ రావు కలలు

### ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా



ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలో వస్తుందని మాజీ మంత్రి హరీష్ రావు కలలు కంటున్నారని, కెసిఆర్ తరువాత సిఎం కావాలన్న ఆశతో ఆయన రాజకీయాలు చేస్తున్నారని ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనం చేయడానికి హరీష్‌రావు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ 2014, 2018 మేనిఫెస్టోల్లో ఇచ్చిన హామీలపై చర్చకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో 30 శాతం హామీలు కూడా అమలు కాలేదని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు 6 గ్యారంటీలపై విమర్శలు చేస్తే, అదే అంశాలను బిజెపి కూడా అనుసరిస్తోందని ఆరోపించారు. కేంద్రంలో 2014 నుంచి మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు, నల్లధనం వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పదేళ్లుగా తెలంగాణలో జరిగిన అవినీతిపై కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని, గత ప్రభుత్వంలా దోపిడీ చేయదని స్పష్టం చేశారు. ప్రెస్ మీట్‌లతో ప్రభుత్వాలు కూలవని, ఐదేళ్ల తర్వాత ఎన్నికల్లో ప్రజలే తుది తీర్పు ఇస్తారని తెలిపారు. అలాగే కేరళలో శబరిమల బంగారం స్కామ్ విషయంలో పినరయి విజయన్‌పై బిజెపి ఎందుకు చర్యలు తీసుకోలేదని కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

### గ్రామీణ ‘ఉపాధి హామీ’ టెక్నికల్ అసిస్టెంట్లను

## వ్యవసాయశాఖలో విలీనం చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్: గ్రామీణ ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న వ్యవసాయ పాలిటెక్నిక్ డిప్లొమా అర్హత ఉన్న వారిని వ్యవసాయ శాఖలో విలీనం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎంఎల్‌ఎ చాడ వెంకట రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శికి చాడ వెంకటరెడ్డి బుధవారం లేఖ రాశారు. వ్యవసాయ పాలిటెక్నిక్ డిప్లొమా అర్హత కలిగిన వారు రాత, మౌఖిక పరీక్షల రాయగా, అర్హులైన వారిని టెక్నికల్ అసిస్టెంట్స్‌గా జిల్లా కలెక్టర్లు నియమించారని వివరించారు. రైతుల సమస్యల పరిష్కారానికి టెక్నికల్ అసిస్టెంట్లు ఎల్లవేళలా తోడుగా ఉంటున్నారని, వీరందరూ గ్రామీణ ఉపాధి హామి పథకంలో ఉన్నందున ప్రత్యక్షంగా రైతులకు సంబంధించిన విత్తనాలు, వ్యవసాయ రంగంలో సలహాలు సూచనలు చేయలేకపోతున్నారని వివరించారు. వీరిని వ్యవసాయ శాఖలో విలీనం చేయాలని వెంకట రెడ్డి ఆ లేఖలో పేర్కొన్నారు. కాగా అంతకు ముందు టెక్నికల్ అసిస్టెంట్ల బృందం చాడ వెంకట రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.

### ఈనెల 9 నుంచి 21 వరకు

## డబుల్ బెడ్రూమ్ కాలనీలో దుకాణాల వేలం

ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్ పరిసరాల్లోని క్యూర్ పరిధిలోని డబుల్ బెడ్‌రూం కాలనీల్లోని 1400కు పైగా దుకాణాలను బహిరంగ వేలం ద్వారా విక్రయ ప్రక్రియ ఈనెల 9వ తేదీ గురువారం నుంచి ప్రారంభం కానున్నది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని 36 కాలనీల్లో ఉన్న దుకాణాలను వేలం ద్వారా విక్రయించడానికి ఆయా జిల్లా కలెక్టర్లు నోటిఫికేషన్లు జారీ చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా ముందుగా రంగారెడ్డి జిల్లా పరిధిలోని 8 కాలనీల్లోని 273 షాపులకు ఈ నెల 9,10 తేదీల్లో వేలం ప్రక్రియను నిర్వహించనున్నారు. వందలాది కుటుంబాలు నివసించే కాలనీల్లో, స్థానికుల అవసరాలకు అనుగుణంగా వ్యాపారకార్యక్రమాలు నిర్వహించుకునేలా 60 నుంచి 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో పలు దుకాణాలను నిర్మించారు. వీటిని ఉన్నవి ఉన్నట్లుగా అన్న ప్రాతిపదికన విక్రయిస్తున్నట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. వీటికి కనీస ధరలను కూడా బహిరంగ మార్కెట్ కంటే తక్కువగా నామమాత్రంగానే నిర్ధారించినట్లు ఆయన వెల్లడించారు. ఆసక్తి ఉన్న వారు ఆయా కాలనీలను సందర్శించి, తమకు నచ్చిన, అనువైన దుకాణాలను ఎంపిక చేసుకోవచ్చున్నారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు నిర్ణీత మొత్తం ధరావతు (ఇఎండి)తో వేలం నిర్వహించే తేదీ ల్లో ఉదయం11.00 లోగా సంబంధిత ఆర్‌డిఒకార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.




### ఈ నిధులను ఎందుకు వినియోగిస్తారంటే

వేలం ద్వారా దుకాణాల వేలం ద్వారా సమకూరిన ఆదాయాన్ని డబుల్ బెడ్ ఇళ్ల కాలనీల నిర్వహణకు వినియోగించనున్నారు. ఇందుకు సహకార సంఘాల చట్టం కింద కాలనీ నివాసితుల సంక్షేమ సంఘాలను( వేల్ఫేర్ అసోసియేషన్లను) ఏర్పాటు చేసి..వాటి ఆధ్వర్యంలో ఈ కాలనీల నిర్వహణఅభివృద్ధికి జాయింట్ అక్కౌంట్ ద్వారా ఈ నిధులను వినియోగించనున్నారు. ఇందుకోసం షాపుల ద్వారా వచ్చిన మొత్తాన్ని కార్పస్ ఫండ్‌గా డిపాజిట్ చేయడం ద్వారా వచ్చే ఆదాయం తోపాటు, ఫ్లాట్ల లో నివసించే వారి నుంచి మెయిన్ టెయిన్స్ రూపేణా ప్రతి నెలా వసూలు చేసే మొత్తంని వినియోగించనున్నారు.
ప్రధానంగా ఆయా కాలనీలలోని కామన్ ఏరియాల్లోని లైట్లు, లిఫ్టులు, బోరింగ్ మొదలైన వాటి నిర్వహణ ఖర్చులతో పాటు, అత్యవసరంగా అవసరమైన చిన్నచిన్న మరమ్మత్తులకు ఈ నిధులను ఖర్చు చేయనున్నారు.

### వేలం నిర్వహించనున్న తేదీలు

ఈనెల 9,10 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలోని 8 కాలనీల్లో 273 దుకాణాల వేలం ప్రక్రియ చేపట్టనున్నారు. 15, 16 తేదీల్లో హైదరాబాద్ జిల్లా పరిధిలోని 10 కాలనీల్లోని 77 దుకాణాలకు, అదేవిధంగా 15 , 17తేదీల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని 12 కాలనీల్లోని 892 షాపులకు వేలం ప్రక్రియ కొనసాగనుంది. , సంగారెడ్డి జిల్లా పరిధిలోని 6 కాలనీల్లోని 372 షాపులకు 15 నుంచి 18 వ తేదీ వరకు, తిగిరి 21 వ తేదీన బహిరంగ వేలం నిర్వహించనున్నారు. ఈ దుకాణాల విక్రయాలకు సంబంధించిన అదనపు సమాచారం కోసం ఆయా జిల్లాల హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్ లను సంప్రదించవచ్చని ఎండి విపి గౌతం వెల్లడించారు.

### రైతుల దీక్షకు సంఘీభావం పేరిట

## బిఆర్ఎస్ డ్రామాలు

### వికారాబాద్ జిల్లా అభివృద్ధి చూసి ఓర్వలేకే మొసలి కన్నీరు : శ్రీధర్ బాబు




ప్రజాపక్షం/హైదరాబాద్: రైతుల దీక్షకు సంఘీభావం పేరిట పారిశ్రామికాభివృద్ధిని అడ్డుకునేలా రాజకీయాలు చేయడం బిఆర్ఎస్ నేతలకు తగదని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధ ర్ బాబు హితవు పలికారు. వికారాబాద్ జిల్లా లో జరుగుతున్న భూసేకరణపై ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు, పనిగట్టుకుని ప్రభుత్వంపై బురద చల్లేందుకే ‘రాజకీయ యాత్ర’లు చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల టిఆర్ఎస్ అలియాస్ బిఆర్ఎస్ పాలనలో తీవ్ర వెనుకబాటుకు గురైన వికారాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృ ద్ధి చేస్తోంటే ఓర్వలేకే మొసలి కన్నీరు కారుస్తున్నారని బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో విమర్శించారు. తెలంగాణను ‘గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ డెస్టినేషన్’గా మార్చేందుకు మేం అహర్నిశలు కృషి చేస్తోంటే, చూసి తట్టుకోలేకే మాపై బురద చల్లుతున్నారని దుయ్యబట్టారు. పెట్టుబడులు రాకుండా... మన యువతకు ఉపాధి దక్కకుండా అసత్యాలను వండి వార్చుతూ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. ‘కొత్త పరిశ్రమల ఏర్పాటుకు భూములు అవసరం. ఇప్పటికే ఆపరేషన్‌లో ఉన్న చందనవెల్లి, సీతారాంపూర్ తదితర ఇండస్ట్రి యల్ పార్కుల్లో కొత్త యూనిట్లకు కేటాయించేందుకు భూములు అందుబాటులో లేవు. కొన్ని చోట్ల ఉన్నా... న్యాయపరమైన వివాదాలు, యాక్సెస్ రోడ్డు అందుబాటులో లేదు. ఇలాంటి తరుణంలోనే కొత్త పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ల్యాండ బ్యాంక్‌ను అందుబాటులోకి తేవాలని నిర్ణయిం చాం’ అని వివరించారు. ‘పారిశ్రామికాభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలనే లక్ష్యంతో అన్ని రంగాల్లో వెనుకబడిన వికారాబాద్ జిల్లా పరిధిలోని కొడంగల్, పరిగి తదితర ప్రాం తాలను ఎంపిక చేశాం. కొడంగల్, కోస్గి, దోమ, పరిగి తదితర ప్రాంతాల కనెక్టివిటీని పెంచేందుకు... మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు రేడియల్ రోడ్డు, ఆర్ఆర్ఆర్‌ను ప్రతిపాదించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో అవసరమై న మేరకు మాత్రమే భూసేకరణ చేయబోతున్నాం. అదీ కూడా నిబంధనల ప్రకారమే. భూ సేకరణ చట్టం 2013 ప్రకారం డిపిఆర్‌ను తయారు చేసి, ప్రభుత్వం నుంచి 10ఎ జీవో తీసుకున్న తర్వాతే పరిగి మండల పరిధిలోని రాపోల్, కాడ్లాపూర్ లో భూసేకరణకు నోటిఫికేషన్‌ను జారీ చేయాలని సంబంధిత జిల్లా కలెక్టర్‌ను టిజిఐఐసి కోరింది’ అని స్పష్టం చేశారు. ‘భూముల్ని కోల్పోయిన వారికిచ్చే నష్ట పరిహారం విషయంలో బిఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం. సత్యదూరం. చట్ట ప్రకారం నష్ట పరిహారం, ఆర్అండ్ఆర్ బెనిఫిట్ కింద ఇళ్ల స్థలాల్ని అందజేస్తున్నాం’ అని వివరించారు.

## సమానత్వ స్వరానికి యువత నినాదం

ప్రజాపక్షం/హైదరాబాద్ : అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గాన్ని యువత ఆచారించడం ద్వారా సమాజంలో మా ర్పుకు కృషి చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలో తెలంగాణ మాదిగ విద్యార్థి జెఏసి (టిఎంవి జెఏసి), తెలంగాణ స్టూడెంట్స్ యూత్ అసోసియేషన్ (టిఎస్‌వైఎ) ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న బ్లూ–గ్రీన్–బ్లాక్ కవాతు సభ పోస్టర్ ను బుధవారం సచివాలయంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, మాజీ ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ మహనీయుల జయం తి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో ప్రతిబింభించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం సాధనలో యువత కీలక పాత్ర పోషించాల్సిన సమయం వచ్చిందని సూచించారు.కవాతు సభ ద్వారా దళిత, బహుజన మహనీయుల ఆలోచనలను సమాజంలోని ప్రతి వర్గానికి చేరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్వాహకులకు సూచించారు. డా. పిడమర్తి. రవి మాట్లాడుతూ అంబేద్కర్ సిద్ధాంతాలపై అవగాహన పెంపొందించేందుకు బ్లూ, గ్రీన్, బ్లాక్ రంగులతో ఐక్యత, సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబించే విధంగా కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కవాతు సందర్భం గా అవగాహన ర్యాలీలు, ప్రముఖ వక్తల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. దళిత, బహుజన మహనీయుల ఆశయాలను యువతలో నాటే దిశగా ఈ కార్యక్రమం మరో ముఖ్యమైన అడుగుగా నిలవనుందని ని ర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మా దిగ విద్యార్థి జెఏసి రాష్ట్ర అధ్యక్షులు జోగు గణేష్ ,గిరిజన మ హాశక్తి రాష్ట్ర అధ్యక్షులు చందర్ నాయక్, తెలంగాణ యూత్ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, దేవరకొండ నరేష్ ,మల్లేష్, వంశీ సామాజిక కార్యకర్తలు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు విద్యార్థి సంఘాలు నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బ్లూ–గ్రీన్–బ్లాక్ కవాతు పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్



## ‘ఆంధ్రజ్యోతి’పై దాడిని కూనంనేని ఖండన

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఎబిఎన్ ఆంధ్రజ్యోతి మీడియా సంస్థపై వైఎస్ఆర్ కాంగ్రెస్ (వైసిపి)మద్దతు దారులు దాడికి యత్నించడాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు తీవ్రంగా ఖండించారు. వార్తలకు సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే వాటిని ఖండించేందుకు వివిధ వేదికలను వినియోగించుకోవాలని, కానీ మీడియా సంస్థల పైన దాడికి పూనుకోవడం సమంజసం కాదని ఆయన సూచించారు.

## రాజకీయ లబ్ధి కోసం హరీష్‌రావు, కెటిఆర్ డ్రామా

### నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి

ప్రజాపక్షం/హైదరాబాద్: అబద్ధాల పునాదులపై రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను ప్రజలు నమ్మరని, హరీష్ రావు, కెటిఆర్ రాజకీయ లబ్ధి కోసం రోజుకో డ్రామా చేస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారని నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి ఆరోపించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ప్రభుత్వం ఊరుకోదని, చట్టం తన పరిధిలో కఠినంగా పని చేస్తుందని స్పష్టం చేశారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో గత రెండున్నర ఏళ్లలో ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ఇచ్చిన హామీల అమలులో గత ప్రభుత్వాల కంటే మెరుగైన పనితీరు చూపామని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో 9 ఏళ్లపాటు నిర్బంధాలు అమలు చేశారని, చిన్న నిరసనకే మండల స్థాయి నాయకుల నుంచి పిసిసి అధ్యక్షుల వరకు గృహ నిర్బంధం చేసిన చరిత్ర ఉందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కోదండరాంను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసిన ఘటనలను గుర్తు చేశారు. అలాగే, అప్పటి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డిని కూడా అర్ధరాత్రి అరెస్ట్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. అవి నిర్బంధాలు కావా అని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన కొనసాగుతోందని, నిజమైన ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. గత పాలన, ప్రస్తుత పాలన మధ్య తేడాను ప్రజలే గమనిస్తున్నారని, తుది నిర్ణయం ప్రజలదేనని మల్లు రవి పేర్కొన్నారు.

## శ్రీశైలంలో కొండాసురేఖ పూజలు



ప్రజాపక్షం/హైదరాబాద్:రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బుధవారం ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లాలోని శ్రీశైలంలో కొలువైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించారు. కూతురు సుస్మిత పటేల్, మనవడు కొండా శ్రేయాన్స్ మురళీకృష్ణ పటేల్‌తో కలిసి అలాయానికి వచ్చిన మంత్రి కుటుంబానికి ఆలయ పూజారులు, అధికారులు అధికారిక లాంఛనాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ తమ కూతురు, మనవడితో కలిసి మల్లికార్జున స్వామి వారి అభిషేకం, అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వేదంపండితులు వేద మంత్రోచ్చారణలతో మంత్రి కుటుంబానికి వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ ఎం శ్రీనివాస రావు మంత్రి సురేఖకు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. తమ కూతురుతో కలిసి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నట్లు మంత్రి సురేఖ గారు తెలిపారు. తమ కుటుంబం పై శ్రీ మల్లికార్జున స్వామిభ్రమరాంబ అమ్మవార్ల ఆశీస్సులు సదా వుండాలని, మనవరాలు శ్రేష్ఠ పటేల్, మనవడు శ్రేయాన్స్ మురళీకృష్ణ పటేల్ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ప్రార్థించినట్లు మంత్రి సురేఖతెలిపారు.

## సిఎం రేవంత్‌రెడ్డి కేరళ సిఎంను పదేపదే విమర్శించడం తగదు

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ



ప్రజాపక్షం/హైదరాబాద్ : కేరళం సిఎం పినరయి విజయన్ పై, ఎల్‌డిఎఫ్ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆరోపణలు చేయడాన్ని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. కేరళం సిఎంపై ఆరోపణలు చేయడానికి సిఎం రేవంత్‌రెడ్డికి ఉన్న అర్హత ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారం కోసమని కేరళ వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి తాము ఇచ్చిన అన్ని హామీలను నేరవేర్చామని చెప్పారని, ఆయన నేరవేర్చిన హామీలు ఏమిటో తెలంగాణ ప్రజలకు తెలుసని రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు, కౌలు రైతులు, మహిళలు, కార్మికులు ఆటో కార్మికులు ఇలా ఎవరికి ఏమి ఇచ్చారో ఎవ్వరిని అడిగినా చెబుతారని, ఆలవికాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, ప్రస్తుతం ఆ వాగ్దానాలు అమలు చేయలేక చతికిలపడ్డారన్నారు. కేరళంలో 97 శాతం హామీలను అమలు చేసిన ప్రభుత్వంపైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేయడం తగదన్నారు. కేరళంలో అధికారంలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం భారత దేశంలోనే గర్వించదగిన సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అత్యంత దుర్భర జీవితాలను అనుభవిస్తు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను పైకి తెచ్చిన చరిత్ర కేరళం ప్రభుత్వానిదని గుర్తు చేశారు. నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించడంతో పాటు అక్కడ డిగ్రీ వరకు ఉచిత విద్యను అందిస్తున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేశారో, ఎందుకు చెప్పుకోలేక పోతున్నారని రామకృష్ణ ప్రశ్నించారు. అందరి ఆదాయాన్ని ఒక్క దగ్గర పొగేసి తలసారి ఆదాయం పెరిగిందని చూపడం కాదని, పేదల బతుకులు ఏలా ఉన్నాయి?, అవినీతి ఏ స్థాయిలో ఉందో చెప్పాలని సూచించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని దేశంలో అత్యంత సీనియర్ ముఖ్యమంత్రి పినరై విజయన్ ఆదర్శంగా తీసుకుంటున్నారని సిఎం రేవంత్ రెడ్డి చెప్పడం ఆక్షేపనియమన్నారు. సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలివేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పార్టీ తరుపున ప్రచారం చేసుకోవడంలో తప్పులేదని, కానీ ఇతరులపైన వ్యక్తిగతంగా దాడులు చేయడం సరికాదని సూచించారు. ఇప్పటికైన సిఎం రేవంత్ రెడ్డి తన హద్దుల్లో ఉండడం మంచిందని రామకృష్ణ హితువు పలికారు.


## డబుల్ బెడ్‌రూం గృహ సముదాయాల్లోని వాణిజ్య దుకాణాల వేలం నిలిపివేయాలి

### సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : డబుల్ బెడ్‌రూం గృహ సముదాయాల్లోని వాణిజ్య దుకాణాల వేలం విక్రయాల్ని తక్ష ణమే నిలిపివేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కా ర్యదర్శి జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని డబుల్ బెడ్‌రూం కాలనీల్లో ఉన్న సుమారు 992 వాణిజ్య సముదాయాలను వేలం పద్ధతిలో విక్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైంది కాదని, విక్రయం ద్వారా వచ్చిన సొమ్మును డిపాజిట్ చేసి, ఆ వడ్డీతో లేదా అధికారుల అనుమతితో కాలనీ మెయింటెనెన్స్‌కు ఖర్చు చేస్తామనే ప్రభుత్వ ఆలోచన ఆచరణాత్మకం కాదని పేర్కొన్నారు. నివాసితులపై భారం పడకుండా ఉండాలనే వీ టి ద్వారా వచ్చే ఆదాయంతోనే కాలనీల నిర్వహణ చేపట్టాలని వాణిజ్య దుకాణాలను నిర్మించారని గుర్తు చేశారు. ప్రస్తుత ఆస్తులను అమ్మడం సరికాదని, పారదర్శకమైన వేలం ద్వారా అద్దెకు ఇచ్చి, ప్రజలు ఎన్నుకున్న కమిటీల ద్వారా వాటిని పర్యవేక్షించాలని, ప్రతి 2 ,3 సంవత్సరాలకు ఒకసారి వేలం ద్వారా అద్దెకు ఇవొచ్చాని తెలిపారు.

### సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

## రిపబ్లిక్ ఆఫ్ ఘనా హైకమిషనర్




ప్రజాపక్షం/హైదరాబాద్: రిపబ్లిక్ ఆఫ్ ఘనా హైకమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి హైదరాబాద్‌కు విచ్చేసిన క్వాసి ఒబిరిడాన్సో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఘనా దేశం, తెలంగాణ రాష్ట్రం మధ్య సంబంధాలు కొనసాగాలని ఒబిరి డాన్సో ఆకాంక్షించారు. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరో గ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని ఆయన కోరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## జర్మనీలో నైపుణ్య శిక్షణ విధానాలపై మంత్రి అధ్యయనం



ప్రజాపక్షం/హైదరాబాద్: కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా.జి.వివేక్ వెంకట స్వామి బుధవారం జర్మనీలోని హానోవర్ నగరంలో చాంబర్ ఆఫ్ స్కిల్ క్రాఫ్ట్స్ హ్యాండ్ వర్క్స్ కామర్ (హెచ్‌డబ్ల్యుకె) ముఖ్య అధికారులను కలిశారు. హెచ్‌డబ్ల్యుకె జర్మనీలో నైపుణ్య ఆధారిత కళల రంగ ప్రయోజనాలను ప్రతినిధిత్వం చేసే స్వయం పాలిత సంస్థ. దేశవ్యాప్తంగా 53 ప్రాంతీయ చాంబర్లతో కూడిన హెచ్‌డబ్ల్యుకె, క్రాఫ్ట్ వ్యాపారాలు, ఉద్యోగులతో పాటు శిక్షణార్థులకు కేంద్ర సమన్వయ సంస్థగా పనిచేస్తోంది. ఈ సందర్భంగా మంత్రి వారి విద్యా, శిక్షణ విధానాలు, పనితీరు పద్ధతులు, మానవ వనరుల అభివృద్ధి మరియు నైపుణ్యాల పెంపుదలకు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా హెచ్‌డబ్ల్యుకె క్యాంపస్ సిఇఓ వోల్కర్ ష్మోల్జ్‌తో మంత్రి సమావేశమై మాట్లాడారు. అనంతరం మంత్రితో పాటు ఆయన ప్రతినిధి బృందం శిక్షణ కేంద్రాలను సందర్శించి, పాఠ్య ప్రణాళికను పరిశీలించారు. ట్రైనర్లు, పరిపాలన సిబ్బందితో ప్రత్యక్షంగా మాట్లాడి, కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి చర్యలు, వృత్తి విద్యకు సంబంధించిన వివిధ అంశాలపై విస్తృత చర్చలు జరిపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
**సాగునీటి పారుదల శాఖ, నీటిపారుదల వలయము, ఆదిలాబాద్.**
టెండరు ప్రకటన
టెండర్ నోటీసు నెంబర్ 01/2026-27, తేది: 06-04-2026 పనికిగాను **రూపాయలు 26.64 లక్షలు** లభ్యమగు తేది: 07-04-2026 మధ్యాహ్నం 03:00 గంటల నుండి తేది: 15-04 -2026 మధ్యాహ్నం 03:00 గంటల వరకు మరియు టెండర్ నోటీసు నెంబర్ 02/2026-27, తేది: 06-04-2026 పనికిగాను **రూపాయలు 39.68 లక్షలు** లభ్యమగు తేది: 07-04-2026 మధ్యాహ్నం 03:00 గంటల నుండి తేది: 15-04-2026 మధ్యాహ్నం 03:00 గంటల వరకు ఆహ్వానించనైనది. మిగితా వివరాలకు ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ టెండర్లు https://tender.telangana.gov.in లో చూడగలరు.
సం/- పర్యవేక్షక అభియంత,
నీటిపారుదల వలయము, ఆదిలాబాద్.
DIPR R.O. No. : 288-PP/CL/ADVT/2026-27, Date: 08-04-2026

**మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్ : బోయిన్‌పల్లి సర్కిల్-03**
కొటేషన్‌లు పొందడానికి నోటీసు
NIT No. 01/DB/EE-II/Bowenpally Circle/MMC/2026-27, తేది: 07.04.2026

| క్ర.సం. | NIT No. & Date | వివరణ | యూనిట్ | పరిమాణం |
|---|---|---|---|---|
| 1 | NIT No. 01/DB/ EE-II/Bowen- pally Circle/ MMC/2026-27, తేది: 07.04.2026 | డివైడర్ బ్లాక్ యొక్క తయారీ, సరఫరా, డెలివరీ మరియు అమర్చడం, అన్ని మెటీరియల్స్ ఖర్చు మరియు రవాణా, లేబర్ ఛార్జీలు మొదలైనవాటితో సహా పూర్తిగా. (M20 గ్రేడ్ మరియు 12mm వ్యాసం గల రీఇన్‌ఫోర్స్‌మెంట్ ఉపయోగించి) | Each | 1 |

గమనిక:(i) సంస్థ / ఏజెన్సీ యొక్క లెటర్‌హెడ్‌పై సీల్ చేసిన కొటేషన్లను 16.04.2026 తేదీన లేదా అంతకు ముందుగా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, బోయిన్‌పల్లి సర్కిల్-03, ఎంఎంసి కార్యాలయానికి సమర్పించాలి.
(ii) కొటేషన్‌లో పేర్కొన్న ధరపై అదనంగా 18% GST వర్తిస్తుంది.
(iii) లెటర్ ప్యాడ్‌పై GST నంబరును తప్పక పేర్కొనాలి.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, బోయిన్‌పల్లి సర్కిల్-03, ఎంఎంసి.
DIPR R.O. No. : 329-PP/CL/ADVT/2026-27, Date: 08-04-2026



ప్రజా సమస్యలపై
## బిఆర్ఎస్ మాట్లాడడం లేదు
కల్వకుంట్ల కవిత

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గద్వాల్‌లోని చేనేత, సీడ్‌పత్తి రైతులు, ప్రజా సమస్యలపైన ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ మాట్లాడటం లేదని, మరో వైపు అధికార కాంగ్రెస్ పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. పార్టీ మారిన ఎంఎల్ఎలను కూడా మోసే అచేతన స్థితిలో బిఆర్ఎస్ ఉందని ఎద్దేవా చేశారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్ ఆయన అనుచరులతో కలిసి హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో తెలంగాణ జాగృతిలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ బహుజనులు, ఉద్యమ కారులకు రాజకీయాల్లో అవకాశాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు ఆర్డర్లను ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తోందని, వెంటనే వారికి ఆర్డర్లు, నూలు, రంగులు యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. గద్వాల్ గడీలో పోయి ఉద్యమకారుల జెండా ఎగరాలన్నారు. 70 ఏళ్ల గడీల పాలనలో కేతిదొడ్డి,గట్టు, ఐజా మండలాలు వెనుకబాటుతనంలో పోటీ పడుతున్నాయన్నారు. తాము ప్రజా సమస్యలపైన ప్రశ్నిస్తామని, వాటిపైన పోరాడుతామని, ఆ తర్వాత వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఎటిఎంగా మారిందని ఆరోపించారు. అప్పర్ భద్రకు కేంద్రం జాతీయ హోదా ప్రకటిస్తే సిఎం రేవంత్ రెడ్డి మౌనంగా ఉన్నారని, ఆ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వడం ద్వారా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లానే అని అన్నారు. ఈ విషయంలో బిజెపి ఒక్క మాట కూడా మాట్లాడడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఆరోపించారు. అంతర్జాతీయ స్థాయి నిపుణులతో మాట్లాడుతున్నామని, అద్భుతమైన ఎజెండాతో తమ రాజకీయ పార్టీగా ముందుకు వస్తున్నామని కవిత తెలిపారు.

## నేడు బిఆర్ఎస్ సభకు గ్రీన్ సిగ్నల్
వనపర్తి ఎస్‌పి ఆర్డర్‌ను రద్దు చేసిన హైకోర్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వనపర్తి జిల్లా రేవన్‌పల్లి మండలం గొల్లపల్లి గ్రామంలోని ధర్నా చౌక్‌లో బీఆర్ఎస్ పార్టీ గురువారం నిర్వహించనున్న బహిరంగ సభకు సంబంధించి పోలీసులు విధించిన ఆంక్షలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లా ఎస్పీ జారీ చేసిన అనుమతి రద్దు ఉత్తర్వులను కొట్టివేస్తూ, ముందుగా డీఎస్పీ విధించిన షరతులకు లోబడి సభ నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ నెల 3న డీఎస్పీ 26 షరతులతో సభకు అనుమతి ఇచ్చినప్పటికీ, అనంతరం 7వ తేదీన జిల్లా ఎస్పీ ఆ అనుమతిని అకస్మాత్తుగా రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ బీఆర్ఎస్ నాయకుడు గట్టు యాదవ్ హైకోర్టులో అత్యవసర లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని జస్టిస్ ఈవీ వేణుగోపాల్ విచారించారు. పిటిషనర్ తరఫున న్యాయవాది వాదిస్తూ, ఎలాంటి సరైన కారణం చూపకుండా ఎస్పీ అనుమతిని రద్దు చేయడం చట్టవిరుద్ధమని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) కింద లభించే సమావేశ స్వేచ్ఛ హక్కును ఉల్లంఘిస్తుందని తెలిపారు. ప్రభుత్వ తరఫున న్యాయవాది స్పందిస్తూ, ఇంటెలిజెన్స్ సమాచారం ప్రకారం అనుమతించిన సంఖ్యకంటే ఎక్కువగా 7 వేల నుంచి 10 వేల మంది హాజరయ్యే అవకాశం ఉందని, దీనివల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వివరించారు. గత ఘటనల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని కూడా కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వాదనలు పరిశీలించిన హైకోర్టు, ఎస్పీ ఉత్తర్వుల్లో సరైన కారణాలు పేర్కొనలేదని గమనించింది. కేవలం శాంతిభద్రతల కారణంతో అనుమతి రద్దు చేయడం సముచితం కాదని స్పష్టం చేసింది. ఎక్కువ మంది హాజరయ్యే అవకాశం ఉంటే పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ మేరకు ఎస్పీ ఉత్తర్వులను రద్దు చేసి, డీఎస్పీ విధించిన షరతులతో సభ నిర్వహణకు అనుమతి ఇచ్చింది.

## అనాథల పేరిట నిధుల దుర్వినియోగం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అనాథ పిల్లల పేరిట విదేశీ నిధులు సేకరించి దుర్వినియోగం చేస్తున్న స్వచ్ఛంద సంస్థలపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కుటుంబం ఉన్న పిల్లలను కూడా అనాథలుగా చూపిస్తూ నిధులు సేకరిస్తున్నట్లు కోర్టు వ్యాఖ్యానించింది. ఓఎం గ్రూప్ ఆఫ్ చారిటీస్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, ఆ సంస్థ ఆస్తులను అన్యాక్రాంతం చేయరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టారు. పిటిషనర్ న్యాయవాది వాదిస్తూ, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం ఉల్లంఘన జరుగుతోందని పేర్కొన్నారు. సీబీఐ తరఫు న్యాయవాది స్పందిస్తూ తమకు ఫిర్యాదు అందలేదని తెలిపారు. వాదనల అనంతరం కోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ హోంశాఖలు, సీబీఐ, డీజీపీ తదితరులకు నోటీసులు జారీ చేసి విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది.

## 26 నుంచి జనగణన
-మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఈ నెల 26 నుంచి తెలంగాణలో జనగణన 2027 ప్రారంభమౌతుంది. జనగణన–2027ను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ ప్రభుత్వం బుధవారం మార్గదర్శకాలను విడుదల చేసింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈసారి జనగణనలో స్వీయ నమోదు సదుపాయం కూడా అందుబాటులో ఉంటుంది. ఈ నెల 26 నుంచి మే 10 వరకు ప్రజలు తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. అనంతరం మే 11 నుంచి జూన్ 9 వరకు హౌస్ లిస్టింగ్, హౌసింగ్ జనగణన చేపట్టనున్నారు. జనగణన ద్వారా గ్రామాల నుంచి పట్టణాల వరకు గృహాల స్థితిగతులు, సదుపాయాలు, జనాభా వివరాలు, విద్య, ఉపాధి, వలసలు వంటి కీలక సమాచారం సేకరించనునానరు. ఈ డేటా ప్రభుత్వ విధానాల రూపకల్పనకు, నియోజకవర్గాల పునర్విభజనకు, సంక్షేమ పథకాల అమలుకు అత్యంత కీలకంగా ఉపయోగపడనుంది.సెన్సెస్ యాక్ట్ 1948 ప్రకారం ప్రతి పౌరుడు జనగణన అధికారులకు సరైన సమాచారం ఇవ్వాల్సిన చట్టబద్ధ బాధ్యత ఉందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సమాచారం ఇవ్వకుండా తిరస్కరించడం, తప్పుడు వివరాలు ఇవ్వడం, అధికారులను అడ్డుకోవడం లాంటి చర్యలకు పాల్పడితే జరిమానా, జైలుశిక్ష విధించనున్నారని హెచ్చరించింది.జనగణన సమయంలో అధికారులు గృహాలలోకి ప్రవేశించేందుకు అనుమతించాల్సి ఉండడంతో పాటు, ఇవ్వబడిన షెడ్యూల్ ఫారాలను సరిగ్గా నింపి అందజేయాలని సూచించారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని విభాగాలు, జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థలు సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. జనగణన విజయవంతం కావాలంటే ప్రజలు పూర్తి సహకారం అందించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.ఇక జనగణన రికార్డులు గోప్యంగా ఉంచబడతాయని, అవి కోర్టు విచారణల్లో కూడా సాక్ష్యాలుగా ఉపయోగించరాదని స్పష్టం చేసింది.

# నాదర్‌గుల్ భూముల్లో.. వాటా రానందుకే హరీశ్ రావు దుష్ప్రచారం
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నాదర్‌గుల్ భూముల వ్యవహారంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే టి. హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఆయనకు అక్కడ వాటా దక్కనందుకే ఈ దుష్ప్రచారానికి తెరలేపారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. సచివాలయంలో బుధవారం మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్లు జరిగిందీ, నిర్మాణాలు మొదలైందీ బిఆర్ఎస్ హయాంలోనే అని తెలిపారు. 2014లోనే రిజిస్ట్రేషన్ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే ఈ భూములను మూడు సంస్థలకు రిజిస్ట్రేషన్ చేసిందన్నారు. భూముల మ్యుటేషన్ ప్రక్రియ కూడా 2016లో వారి ప్రభుత్వ హయాంలోనే పూర్తయిందన్నారు. ఆ సమయంలో జరిగిన నిర్ణయాలకు ప్రస్తుత ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. హరీశ్ రావు చెబుతున్న సదరు భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, అప్పుడు అధికారంలో ఉన్నది ఎవరని మంత్రి ప్రశ్నించారు.

**సుప్రీంకోర్టులో కౌంటర్ వేసింది మేమే..**

సదరు భూములు పొందిన సంస్థలు నాలా కన్వర్షన్ కోసం 2022లో సుప్రీంకోర్టుకు వెళ్తే, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదని తెలిపారు. అంటే ఆనాడే వారు లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అవి ప్రభుత్వ భూములని స్పష్టం చేస్తూ మేము కోర్టులో కౌంటర్ వేశామన్నారు.



**నా కుటుంబ సభ్యులకు ఎలాంటి సంబంధం లేదు..**

హరీశ్ రావు ఆరోపిస్తున్న కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఉన్నారన్న ప్రచారాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొట్టిపారేశారు. ఆ కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరూ లేరన్నారు. ఒకవేళ ఉన్నారని నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధమని సవాల్ విసిరారు. ఇది ముమ్మాటికీ అబద్ధాల రావు చేస్తున్న దుష్ప్రచారమే అని విమర్శించారు.

**వట్టినాగులపల్లి భూములపై స్పష్టత**

వట్టినాగులపల్లి భూముల విషయంలోనూ తన కుమారుడిపై వస్తున్న ఆరోపణలను మంత్రి ఖండించారు. షా కుటుంబానికి చెందిన భూమిని డెవలప్‌మెంట్ కోసం మాత్రమే తీసుకున్నారని, తన కుమారుడు అక్కడ ఎలాంటి భూములను కొనలేదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం, రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు వస్తున్న ప్రజాదరణను చూసి జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నేతలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఆధారాలు లేకుండా వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వ విధానాలపై ప్రజల మద్దతు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతిపక్షం అసత్య ప్రచారానికి పాల్పడుతోందన్నారు.

ఆర్‌టిసి ఉద్యోగుల సహజ మరణానికి
## రూ. 10 లక్షల బీమా

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ ఆర్‌టిసి ఉద్యోగులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) తీపి కబురు అందించింది. తమ బ్యాంకులో సాలరీ అకౌంట్ కలిగిన ఆర్‌టిసి సిబ్బందికి సామాజిక భద్రతను మరింత పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు కేవలం ప్రమాదవశాత్తూ జరిగే మరణాలకు మాత్రమే వర్తిస్తున్న బీమా సౌకర్యాన్ని, ఇప్పుడు సహజ మరణాలకు కూడా వర్తింపజేస్తున్నట్లు ప్రకటించింది. యూనియన్ బ్యాంక్‌లో సాలరీ అకౌంట్ కలిగి ఉన్న ఉద్యోగి సహజంగా మరణించినా, వారి కుటుంబానికి రూ. 10 లక్షల ఉచిత బీమా సొమ్ము అందుతుందని, ఈ నూతన నిబంధన ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చిందన్నారు. ఇందుకోసం ఉద్యోగులు రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని, ఇది పూర్తిగా బ్యాంకే భరిస్తుందని తెలిపారు. గతంలో ఉన్న రూ. 1 కోటి ప్రమాద బీమా సౌకర్యం యథాతథంగా కొనసాగుతూనే, ఈ సహజ మరణ బీమా అదనంగా చేరిందని వివరించారు. ఆర్‌టిసి సంస్థ విసి, ఎండి వై.నాగిరెడ్డి చేసిన ప్రత్యేక సూచనల మేరకు యూనియన్ బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకుంది. తద్వారా సంస్థలో పనిచేస్తున్న దాదాపు 38వేల పైగా ఉద్యోగుల కుటుంబాలకు గొప్ప ఆర్థిక భరోసా లభించనుందని ఒక ప్రకటనలో తెలిపారు.

## పంపులు, మోటార్లు పాడయ్యేలా చేస్తున్నారు
తన్నీరు హరీశ్‌రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ఎల్‌పి ఉప నాయకుడు తన్నీరు హరీశ్‌రావు అన్నారు. పంపులు, మోటార్లు పాడయ్యేలా కావాలనే చేస్తున్నారని, దీనిని గత బిఆర్ఎస్ ప్రభుత్వంపైన నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ మేరకు హరీశ్‌రావు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి బుధవారం బహిరంగ లేఖ రాశారు. భారీ నీటి పారుదల మోటార్లను ఇష్టానుసారంగా స్టార్ట్, స్టాప్ చేయడం ఇంజనీరింగ్ నిబంధనలకు విరుద్ధమని, ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్లు పాడయ్యే ప్రమాదం ఉందని హరీశ్ రావు తెలిపారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా? లేదా కావాలనే చేస్తున్న కుట్రనా? అని ప్రశ్నించారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని అన్నారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని, తక్షణమే మోటార్లను ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని మానుకోవాలని సూచించారు.

## థర్డ్‌డిగ్రీ ప్రయోగించారంటూ హెచ్ఆర్‌సిని ఆశ్రయించిన యువతి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇండ్లలో పనిచేసే నాపై దొంగతనం మోపారు..పోలీసులు అన్యాయంగా స్టేషన్‌లో బంధించి థార్డ్‌డిగ్రీ ప్రయోగించారు.. తనకు న్యాయం చేయాలంటూ ఓ యువతి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించి తన గోడు చెప్పుకుంది. ఇందుకు స్పందించిన హెచ్ఆర్‌సి పోలీసులకు నోటీసులు జారీ చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. మానవహక్కుల కమిషన్ కార్యాలయం ప్రాంగణంలో ఆత్మహత్యకు ప్రయత్నించిన యువతి ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. శ్రీవాణి అనే యువతి తన గోడును మీడియాకు వివరించింది. కవాడిగూడలోని ఇంద్రా అనే యజమాని ఇంట్లో పని చేస్తున్నానని ఆమె పేర్కొంది. జీతం విషయంలో యజమానురాలితో గొడవ జరగడంతో తనపై బంగారు గోలుసు పోయిందని చోరీ కేసు పెట్టిందని, దీంతో గాంధీనగర్ పోలీసులు తనను అక్రమంగా ఉదయం నుంచి రాత్రి వరకు బంధించి చిత్రహింసలకు గురిచేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. శ్రీవాణి అనే కానిస్టేబుల్ తన కాళ్లను కట్టేసి 30 నుంచి 40 దెబ్బలు బెల్ట్‌తో కొట్టారు. దీంతో తాను స్పృహతప్పిపోయాను, నా మొఖంపై నీళ్లు చల్లి మళ్లీ కొట్టారు. ఇలా నాలుగు గంటల నుంచి రాత్రి ఏడు గంటల పాటు విపరీతంగా కొట్టారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంద్రా యజమానురాలికి పోలీసులు వీడియో కాల్ చేస్తూ తనను కొట్టారని ఆరోపించింది. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తాను చెప్పడంతో మరుసటి రోజు ఆదరబాదరగా తనపై అక్రమ కేసు నమోదు చేశారని శ్రీవాణి ఆరోపించారు. గతంలో కూడా ఇదే ఇంద్రా యజమానురాలు రాణి, మధుర మరో పనిమనిషిని కూడా ఇదే పద్దతిలో చేసిందని పేర్కొంది. తనకు జరిగిన అన్యాయం, పోలీసుల వేధింపులపై సంచలన ఆరోపణలు చేసింది.న్యాయం కోసం పలు మార్లు అధికారులను ఆశ్రయించినప్పటికీ సరైన స్పందన లభించలేదని వాపోయింది. తనకు జరిగిన అన్యాయం పరిష్కారం కాకపోవడంతోనే మానవహక్కుల కమిషన్ కార్యాలయానికి వచ్చి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు ఆమె తెలిపింది. నాకు న్యాయం చేయాలి, నన్ను కొట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి అని ఆమె డిమాండ్ చేసింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని ఆమెను అదుపులోకి తీసుకుని, పరిస్థితిని నియంత్రించారు. అనంతరం ఆమెను వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉందని సమాచారం. ఇక ఈ ఘటనపై మానవహక్కుల కమిషన్ అధికారులు స్పందిస్తూ, పూర్తి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసుల ప్రవర్తనపై విచారణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## ప్రముఖ రచయిత ఉదయభాను కన్నుమూత



**హైదరాబాద్ :** ప్రముఖ రచయిత, కథకుడు ఎం. ఉదయభాను (73) బుధవారం ఉదయం హైదరాబాద్‌లో కన్నుమూశారు. అనారోగ్యంతో కొద్ది రోజులుగా చికిత్స పొందుతున్న ఆయన కొత్తపేటలోని తన స్వగృహంలోనే తనువు చాలించారు. అంబర్‌పేట స్మశాన వాటికలో అంత్యక్రియలను కుటుంబసభ్యులు నిర్వహించారు. ఆయనకు భార్య శారద, కుమారుడు ఆదిత్య, కుమార్తెలు మైత్రి, ప్రజ్ఞ ఉన్నారు. తెలుగు సాహిత్య రంగంలో వందలాది కథలు రచించిన అనుభవం ఉదయభాను ఉంది. తెలుగు నాట ఉన్న అన్ని ప్రముఖ వారపత్రికల్లో వందలాది కథలు ప్రచురితం అయ్యాయి. అలాగే నవలా రచయితగా కూడా ఉదయభాను గారికి అనుభవం ఉంది. ఆయన రాసిన 'ది గైడ్' నవల ఆంధ్రభూమి వారపత్రికలో ఉత్తమ నవలగా ఎంపికై ప్రచురితమైంది. అలాగే ప్రముఖ వారపత్రికల్లోనూ, దినపత్రికల్లోనూ ట్రావెల్ రచయితగా వేలాది ఆర్టికల్స్ రచించిన అనుభవం ఉదయభానుకు ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ట్రావెల్ రచయితగా ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రెండు పర్యాయాలు అవార్డుతో సత్కరించింది. మహాకవి దాశరథికి ఉదయభాను స్వయాన మేనల్లుడు కావడం విశేషం. ఆయన రాసిన కథల్లో బుద్బుదం, అమ్మ కావాలి, ఆమె కోరిక, ఇంగ్లీష్ పేషెంట్ వంటి కథలు ఉత్తమ రచనలుగా పురస్కారం అందుకున్నాయి. కథలతో పాటు అనువాదకుడిగా కూడా ఉదయభాను చక్కటి అనుభవం ఉంది. ప్రముఖ ఆంగ్ల, హిందీ చిత్రాలకు అనువాద రచయితగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది.



స్వతంత్ర సంస్థల పరిరక్షణకు
## ప్రజలు సంసిద్ధం కావాలి : బి.స్టాలిన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశంలోని స్వతంత్ర సంస్థల పరిరక్షణకు రాజకీయ పోరాటాలకు సంసిద్ధం కావాలని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్ ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో సనత్ నగర్ నియోజకవర్గం లోని ఇంటింటికి సిపిఐ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం సిపిఐ శ్రేణులు గాంధీ విగ్రహం నుండి సిటిసి, చర్మాస్, కాంప్లెక్స్ లల్లో షాప్ టు షాప్ తిరుగుతూ విరాళాలనుసేకరించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చినా తర్వాత పారదర్శకత, జవాబుదారితనంతో కూడిన పరిపాలన ఉండే విధంగా పలు స్వతంత్ర ప్రతిపత్తి గల్లా సంస్థలను ఏర్పాటు చేశారు. అయితే నేడు అధికారంలో ఉన్న బిజెపి ఆ స్వతంత్ర సంస్థల యొక్క ప్రతిష్టతను దెబ్బతీస్తూ పూర్తిగా తమ రాజకీయ కార్యకలాపాల కోసం దుర్వినియోగం చేస్తోందని స్టాలిన్ ఆరోపించారు. సిబిఐ, ఈడి, ఐటీ తో పాటు ఎన్నికలు నిర్వహించాల్సినటువంటి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా లాంటి వాటిని పూర్తిగా తమ ఆధీనంలో తీసుకొని ప్రతిపక్ష రాజకీయ పార్టీల పైన నిరంతరం దాడులు కొనసాగించడమే కాకుండా ప్రజలకి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తు ఉన్నారని విమర్శించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పేరు మీద కోట్లాది మంది ప్రజల ఓటు హక్కులను భారత ఎన్నికల కమిషన్ తొలగించడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. ప్రజలంతా ఒక్కటై స్వయం ప్రతిపత్తి సంస్థల పై తమ ఆధిపత్యాన్ని చలాయిస్తున్న బిజెపిపై రాజకీయపరమైన పోరాటాలకు సిద్ధం కావాలని కోరాఉ. స్వయం ప్రతిపత్తి సంస్థల ప్రతిష్టను నిలబెట్టుకోలేకపోతే భవిష్యత్తులో ప్రజలకు కనీసం జీవించే హక్కులు కూడా కోల్పోవడం జరుగుతుందని హెచ్చరించారు.సిపిఐనిర్వహించే భవిష్యత్తు పోరాటాలకు ప్రజలందరూ కూడా కలిసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ నియోజకవర్గ కార్యదర్శి సలీం ఖాన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చైతన్య, సైఫ్, కళ్యాణ్, అనిల్, దశరథ్, అబ్బు, తురబ్, మహమ్మద్ వాజీద్, మహమ్మద్ ఖాజా,సుశాంత్,భాను తదితరులు పాల్గొన్నారు.



జైళ్లను సంస్కరణ కేంద్రాలుగా
## మార్చే దిశగా రిట్రీట్- 2026
హోమ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సివి ఆనంద్

**ప్రజాపక్షం /హైదరాబాద్:** తెలంగాణ జైళ్లను సంస్కరణ, పునరావాస కేంద్రాలుగా అభివృద్ధి చేసే దిశగా రిట్రీట్–2026 కీలక సూచనల మధ్య విజయవంతంగా సాగిందని హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సివి ఆనంద్ పేర్కొన్నారు. చంచల్‌గూడలోని సికాలో బుధవారం జరిగిన రిట్రీట్ ముగింపు సమావేశానికి సివి ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జైళ్లలో భద్రత, పునరావాసం, డిఅడిక్షన్, ఖైదీల సంక్షేమం వంటి అంశాలపై వివిధ జైళ్ల సూపరింటెండెంట్లు ప్రజెంటేషన్లు ఇచ్చారు. సంస్కరణాత్మక విధానాల అమలులో శాఖ చేస్తున్న కృషిని అవి ప్రతిబింబించాయి.సివి ఆనంద్ తన ప్రసంగంలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ జైళ్ల భద్రతను మరింత బలోపేతం చేయాలని సూచించారు. డ్రోన్లు, వీడియో కాన్ఫరెన్సింగ్ సదుపాయాల విస్తరణతో పాటు కుటుంబ కౌన్సెలింగ్ వ్యవస్థను మరింత బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. జైళ్లలో ఏర్పాటు చేసిన డిఅడిక్షన్ కేంద్రాలను అన్ని జిల్లా జైళ్లకు విస్తరించాలని సూచించారు.అదేవిధంగా క్యూర్, ప్యూర్, రేర్ సిద్ధాంతాల ఆధారంగా పర్యావరణ హిత, కార్బన్ న్యూట్రల్ జైళ్ల నిర్మాణంపై దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. జైళ్ల శాఖ డిజి జైళ్లు సౌమ్య మిశ్రా మాట్లాడుతూ ముఖ్య అతిథి సూచనలు శాఖకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. అన్ని అధికారుల సక్రియ భాగస్వామ్యంతో రిట్రీట్–2026 విజయవంతంగా నిర్వహించగలిగామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజి ఎన్. మురళి బాబు, డిఐజిలు డాక్టర్ డి. శ్రీనివాస్, ఎం. సంపత్ సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఇంటి నిర్మాణం
కూల్చేసిన హైడ్రా



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సికింద్రాబాద్ పరిధిలోని బన్సీలాల్‌పేట డివిజన్,న్యూబోయిగూడలో రహదారిని ఆక్రమించి నిర్మిస్తున్న 'ఇంటిని' హైడ్రా అధికారులు బుధవారం కూల్చివేశారు. సుమారు 20 అడుగుల వెడల్పు ఉన్న సిమెంట్ రోడ్డులో 10 అడుగుల వరకు ఆక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా షాపుతో కూడిన నివాసాన్ని నిర్మిస్తున్నట్లు స్థానికులు 'ప్రజావాణి'లో ఫిర్యాదు చేశారు. గతంలో చిన్న డబ్బా పెట్టుకుని వ్యాపారం చేస్తూ, ప్రస్తుతం ఏకంగా శాశ్వత నిర్మాణం చేపట్టి, వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నారని స్థానికులు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపైన విచారణ చేపట్టిన హైడ్రా అధికారులు, సదరు నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని ధృవీకరించుకుని కూల్చివేతలు చేపట్టారు.



## ఆక్రమణదారులు స్వచ్ఛందంగా వైదొలగాలి
హైడ్రా కమిషనర్ రంగనాథ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** చెరువు ఆక్రమణాలను స్వచ్ఛందంగా తొలగించకపోతే హైడ్రా రంగంలోనికి దిగుతుందని హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ హెచ్చరించారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 1లోని 'తాజ్ బంజారా లేక్'తో పాటు శంషాబాద్ మండలం మామిడిపల్లిలోని చెరువుల ఆక్రమణలను హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి బంజారా లేక్‌ను పరిశీలించారు. ఎఫ్.టి.ఎల్ పరిధిలో రోడ్డును వేసి, వ్యర్థాలు పారబోయడం వల్ల చెరువు మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. మామిడిపల్లిలో ఒంగోని కుంట, కనకయ్యకుంట చెరువులపైన నివేదిక ఇవ్వాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను సూచించారు. చెరువు ఆక్రమణదారులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని, స్వచ్ఛందంగా తొలగించకపోతే హైడ్రా రంగంలోకి దిగుతుందని హెచ్చరించారు.



## చెరువుల రక్షణకు రంగంలోకి సిఎంసి, జలమండలి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెరువుల్లోకి మురుగునీరు చేరకుండా అడ్డుకునేందుకు జలమండలి, మున్సిపల్ శాఖలు సంయుక్తంగా 'ట్రంక్ మెయిన్ లైన్ల' నిర్మాణానికి శ్రీకారం చుట్టాయి. సైబరాబాద్ కమిషనర్ సృజన, జలమండలి ఎండి అశోక్ రెడ్డి వివిధ ప్రాంతాల్లో బుధవారం పర్యటించారు. దుర్గం చెరువు, మల్కం చెరువు, ఇబ్రహీం చెరువులను కాలుష్యం నుండి కాపాడేందుకు వాననీటి కాల్వలు, సీవరేజ్ లైన్లను వేరు చేయాలని వారు నిర్ణయించారు. శుద్ధి చేసిన నీటిని మూసీలోకి వదలాలని, అలాగే గార్డెనింగ్, నిర్మాణ పనుల కోసం శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసేందుకు ప్రత్యేక 'ట్యాంకర్ ఫిలింగ్ పాయింట్లు' ఏర్పాటు చేయాలని వారు అధికారులను ఆదేశించారు.

## అక్రమ ఓటర్లను తొలగించాలి
బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పాతబస్తీ వంటి ప్రాంతాల్లో అక్రమంగా ఓటర్ గుర్తింపు కార్డులు పొందిన వారిని గుర్తించి, వాటిని తొలగించాల్సిన అవసరం ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. కొండాపూర్‌లోని శిల్పాపార్క్ అపార్ట్‌మెంట్‌లో బుధవారం జరిగిన ఆత్మీక సమ్మేళన కార్యక్రమంలో రాంచందర్ రావు పాల్గొన్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లా డుతూ నారీశక్తి వందన్ అధినియం ద్వారా 2029 నుండి మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయన్నారు. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ భారతదేశంలో ధరలు నియంత్రణలోనే ఉన్నాయని, ఇది ప్రధాని మోదీ వల్లనే సాధ్యమైందన్నారు.

# అనిల్ అంబానీ రూ.73 వేల కోట్ల మోసం: సిబిఐ

**న్యూఢిల్లీ:** అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ రూ.73,000 కోట్ల మోసం ఆరోపణలలో చిక్కుకుందని, ఏడు కేసులలో దర్యాప్తు కొనసాగుతోందని సిబిఐసుప్రీంకోర్టుకు తెలిపింది. బ్యాంకు ఉన్నతాధికారుల పాత్ర కూడా దర్యాప్తు పరిధిలో ఉందని కోర్టుకు సమర్పించిన తన స్టేటస్ రిపోర్టులో పేర్కొంది. సీల్డ్ కవర్‌లో సమర్పించిన ఈ సమాచారాన్ని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ మొన్న బహిరంగ కోర్టులో వెల్లడించారు. సుమారు రూ.73,006 కోట్లు నష్టం వాటిల్లిందని ఏజెన్సీలు అంచనా వేస్తున్నాయని ధర్మాసనం తెలిపింది. మనీలాండరింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న ఈడీ కూడా ఒక స్టేటస్ రిపోర్టును సమర్పించింది. ఈ కేసును విచారిస్తున్నప్పుడు దర్యాప్తు చేయడానికి విముఖత చూపినందుకు సుప్రీంకోర్టు గతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐలను విమర్శించింది. బ్యాంకుల కన్సార్టియం నుంచి రూ. 31,580 కోట్లు రుణం తీసుకున్న రిలయన్స్... ఆ డబ్బును అక్రమంగా పొందిందని ఆరోపిస్తూ మాజీ కేంద్ర కార్యదర్శి ఇఎఎస్ శర్మ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం నేపథ్యంలో ఈ విచారణకు ఆదేశించారు.

### నాగరికత అంతాన్ని సూచించే ఎలాంటి చర్యా...

# ఆధునిక ప్రపంచంలో ఆమోదయోగ్యం కాదు

**కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఉద్ఘాటన**

**న్యూఢిల్లీ :** నాగరికత అంతాన్ని సూచించే ఎలాంటి భాష లేదా చర్య అయినా ఆధునిక ప్రపంచంలో ఆమోదయోగ్యం కాదని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. అణ్వాయుధాల వాడకాన్ని ఎన్నటికీ సమర్థించలేమని ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఈ విషయంపై ఆయన తన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'యుద్ధాలు విషాదకరమైనవి. అయినప్పటికీ అవి వాస్తవంగా మిగిలి ఉన్నాయి. నాగరికత అంతాన్ని సూచించే ఎలాంటి భాష లేదా చర్య అయినా ఆధునిక ప్రపంచంలో ఎట్టి పరిస్థితులలో ఆమోదయోగ్యం కాదు. అణ్వాయుధాల వాడకాన్ని ఎట్టి పరిస్థితులలో సమర్థించలేం' అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ నొక్కిచెప్పారు. హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడంతో సహా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవాలన్న తన తాజా గడువును ఇరాన్ పాటించడంలో విఫలమైన నేపథ్యంలో మంగళవారం రాత్రి ఒక నాగరికత మొత్తం అంతరించిపోతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరించిన తర్వాత రాహుల్‌గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యుత్ కేంద్రాలు, ఇతర ప్రమాదకర లక్ష్యాల చుట్టూ మానవ కవచాలను ఏర్పాటు చేయాలని ఇస్లామిక్ రిపబ్లిక్ యువతను కోరింది. గడువుకు



ముందే రెండు వంతెనలపైనా, ఒక రైల్వే స్టేషన్‌పైనా అమెరికా వైమానిక దాడులు జరిగాయి. అలాగే ఖర్గ్ ద్వీపంలోని సైనిక మౌలిక సదుపాయాలను కూడా లక్ష్యంగా చేసుకుంది.

# తక్షణమే ఇరాన్‌ను వీడండి: కేంద్రం



**న్యూఢిల్లీ:** ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి సూచనలు చేసింది. వెంటనే ఇరాన్ నుంచి బయటపడాలని తెలిపింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా... ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. ఇరాన్‌అమెరికా రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ కావడం గమనార్హం. నిన్న రాత్రి కూడా కేంద్ర విదేశాంగశాఖ సూచనలు జారీ చేసింది. అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. ఇళ్లల్లోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగడంతో స్వదేశానికి రావాలనుకునేవారికి ఇదొక అవకాశంగా మారింది.

### ఇసి- తృణమూల్ భేటీ రసాభాస..

# 'గెటవుట్' అంటూ సిఇసి ఆగ్రహం

**న్యూఢిల్లీ :** తృణమూల్ కాంగ్రెస్ బందంఎన్నికల సంఘం మధ్య బుధవారం జరిగిన సమావేశం రసాభాసగా మారింది. ఏడు నిమిషాల పాటు జరిగిన సమావేశం అనంతరం ఇరు వర్గాలు పరస్పర ఆరోపణలు చేసుకున్నాయి. సమావేశం అనంతరం తృణమూల్ రాజ్యసభ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాసిన లేఖను తాము ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు అందజేశామని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్నికల అధికారులకు బీజేపీతో సంబంధాలున్న నిర్దిష్ట ఉదంతాలను ఆయన ముందు లేవనెత్తామన్నారు. దీంతో ఎన్నికల సంఘం అధిపతి ఆగ్రహంతో తమను సమా



వేశం నుంచి బయటకు వెళ్లిపొమ్మన్నారని ఆరోపించారు. మరోవైపు తృణమూల్ నేతల సమావేశంలో ఓ ఎంపి అరుస్తూ గందరగోళం సష్టించారని ఇసి ఆరోపించింది. సిఇసి జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతున్న సమయంలో ఆ ఎంపి ఇతర ఎన్నికల కమిషనర్లపై కేకలు వేస్తూ... ఆయనను మాట్లాడకుండా అడ్డుకున్నారని తెలిపింది. బెంగాల్‌లో ఎటువంటి హింసాత్మక ఘటనలు, బెదిరింపులు, ప్రలోభాలు లేకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. తృణమూల్ అధికారిక బందంతో సమావేశం అనంతరం ఆ పార్టీకి ఎన్నికల సంఘం అల్టిమేటం జారీ చేసింది. ఎటువంటి హింసాత్మక ఘటనలు జరగకుండా ఎన్నికల నిర్వహణకు సహకరించాలని సూచించింది. ఓటింగ్ సమయంలో బూత్‌ల ఆక్రమణ, బూత్ జామింగ్ వంటి ఓటర్లకు అంతరాయం కలిగించే చట్టవిరుద్ధమైన చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించింది.

# ఇండిగో విమానానికి తప్పిన ప్రమాదం

**కోల్‌కతా:** కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం రాత్రి ఇండిగో విమానానికి ప్రమాదం జరిగింది. పార్కింగ్ బేలో ఉన్న విమానాన్ని డ్రైవర్ లేని ఒక వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. హిందుస్థాన్ టైమ్స్ సమాచారం మేరకు కోల్‌కతా విమానాశ్రయంలో ఒక క్యాటరింగ్ ట్రక్కు ఇండిగో విమానాన్ని ఢీకొట్టడంతో... విమానానికి స్వల్ప నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదం జరిగినప్పుడు విమానం విమానాశ్రయ టార్మాక్‌పై నిలిపి ఉంది. వాహనంలో మనుషులు లేనప్పటికీ ఇది ముందుకు వచ్చి విమానాన్ని ఢీకొట్టిందని ఇండిగో అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ విమానం కోల్‌కతా నుంచి గువహతికి వెళ్లాల్సి



ఉంది. ప్రమాదం నేపథ్యంలో విమానాన్ని కార్యకలాపాలకు తిరిగి అనుమతించే ముందు, క్షుణ్ణంగా తనిఖీలు, అవసరమైన నిర్వహణ నిమిత్తం తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రయాణికుల ఇబ్బందిని దష్టిలో ఉంచుకుని ఇండిగో సంస్థ గువహతి వెళ్లడానికి వేరే విమానాన్ని ఏర్పాటు చేసింది. ఈ వాహనానికి డ్రైవర్ హ్యాండ్‌బ్రేక్ వేయకుండా దిగిపోయాడు. దీనివల్ల ఆ వాహనం దానంతట అదే కదులుతూ వెళ్లి విమానం కుడి ఇంజిన్ వెనుక భాగాన్ని ఢీకొట్టింది. ప్రమాద సమయంలో విమానంలో ప్రయాణికులు గానీ, సిబ్బంది గానీ లేరు. విమానాశ్రయాల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ భద్రతపై ఈ ఘటన పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ ఘటనపై అధికారులు విచారణకు ఆదేశించారు. నిబంధనల ప్రకారం భద్రతా ప్రొటోకాల్స్ పాటించారా లేదా అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది.

# కాంగ్రెస్ నేత మొహిసినా కిద్వాయ్ కన్నుమూత

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీలో తీరని విషాదం నెలకొంది. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ తదితర ఉద్దండులతో కలిసి పనిచేసిన కాంగ్రెస్ కురువద్ధురాలు, కేంద్ర మాజీమంత్రి మొహిసినా కిద్వాయ్ (94) బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. వయోభారంతో తలెత్తిన అనారోగ్య సమస్యలతో నోయిడాలోని మెట్రో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మొహిసినా కిద్వాయ్ మరణవార్తను ఆమె బంధువు రజి ఉర్ రెహ్మాన్ కిద్వాయ్ మీడియాకు వెల్లడించారు. ఆమె భౌతికకాయాన్ని మధ్యాహ్నం 3 గంటలకు నోయిడా సెక్టార్40లోని స్వగహం నుంచి అంతిమయాత్రగా తీసుకెళ్లి... సాయంత్రం 5 గంటలకు అంత్యక్రియలు నిర్వహించారు. ఆమెకు ముగ్గురు కుమార్తెలు. భర్త ఖలీల్ ఆర్ కిద్వాయ్ గతంలో మతి చెందారు. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలో 1930 జనవరి 1న జన్మించిన మొహిసినా... దశాబ్దాల పాటు భారతీయ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు. 1977లో మీరట్



నుంచి లోక్‌సభకు ఎన్నికై పార్లమెంటరీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ఏడు, ఎనిమిదో లోక్‌సభలకు ఎన్నికైన ఆమె... 2004 నుంచి 2016 వరకు చత్తీస్‌గఢ్ నుంచి రాజ్యసభ ఎంపీగా సేవలందించారు. అంతకుముందు యూపీ రాష్ట్ర ప్రభుత్వంలోనూ పౌరసరఫరాలు, సాంఘిక సంక్షేమం, చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారు.

1982లో తొలిసారిగా కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొహిసినా... ఆ తర్వాత వైద్య ఆరోగ్య (1983–84), గ్రామీణాభివద్ధి (1984), రవాణా (1986), పట్టణాభివద్ధి (1986–89) తదితర కీలక శాఖలు సమర్థవంతంగా నిర్వహించారు. పలు పార్లమెంటరీ కమిటీల్లో చురుకైన సభ్యురాలిగా వ్యవహరించారు. సోనియా గాంధీకి సైతం అత్యంత సన్నిహితురాలిగా ఆమె మెలిగారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యురాలిగా, కేరళ పార్టీ వ్యవహారాల ఇంచార్జిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

# స్టాలిన్ చెప్పుచేతల్లో కాంగ్రెస్: టివికె విజయ్

**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం రాజకీయ వేడి పెంచుతున్న వేళ టీవీకే పార్టీ అధినేత విజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై స్పందించిన ఆయన... కాంగ్రెస్ పార్టీపై కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు కాంగ్రెస్ పార్టీని సీఎం ఎంకే స్టాలిన్ తన నియంత్రణలోకి తీసుకున్నారని విజయ్ విమర్శించారు. అయితే, నిజమైన కాంగ్రెస్ నేతలు తమతోనే ఉన్నారని ఆయన చెప్పుకొచ్చారు. కూటముల్లో ఉన్న పార్టీలపై సెటైర్లు వేస్తూ... కూటమి భాగస్వాములు తమ ఓట్లను కూడా కాపాడుకోలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు తనపై తీవ్ర కుట్రలు జరిగాయని విజయ్ ఆరోపించారు. ఎన్నికలకు సుమారు 30 రోజుల ముందు నుంచే తనను లక్ష్యంగా చేసుకుని వివిధ రకాలుగా అణచివేయడానికి ప్రయత్నించారని తెలిపారు. అయినప్పటికీ తనను ఎవరూ ఆపలేకపోయారన్నారు. తనపై రాజకీయంగా ఒత్తిడి తేవడానికి అనేక ప్రయత్నాలు జరిగాయని, కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన వెనుక గల నిజాలు అందరికీ తెలుసని విజయ్ అన్నారు. అలాగే తన సినిమా జననాయగన్ విడుదలను అడ్డుకునేం



దుకు కూడా ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకునేందుకు పోలీసులను ఉపయోగించారని విజయ్ విమర్శించారు. అయినప్పటికీ ప్రజలు ఇవేమీ పట్టించుకోకుండా తనకు మద్దతుగా నిలిచారని తెలిపారు. చివరకు తన వ్యక్తిగత జీవితాన్ని కూడా రాజకీయంగా ఉపయోగించేందుకు తన భార్యతో విడాకుల అంశాన్ని బయటకు తెచ్చారని ఆరోపించారు. ఇన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రజలు తనపై నమ్మకం కోల్పోలేదని, ఎప్పటికీ తనతోనే ఉన్నారని విజయ్ అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు తమిళనాడు రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి.

### ఓటర్లలో చైతన్యం కోసం

# ఎన్నికల అధికారి డ్యాన్స్

**తిరువనంతపురం:** కేరళ సహా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కేరళ ఓటర్లలో చైతన్యం పెంపొందించేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఆ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రతన్ యూ కేల్కర్ డ్యాన్స్ చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇటీవల కొచ్చిలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ విడుదల చేసిన వీడియోలో ఆ డ్యాన్స్‌కు సంబంధించిన దశ్యాలు ఉన్నాయి. మొత్తం 1.33 నిమిషాల నిడివిగల ఈ వీడియోలో కేల్కర్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి సముద్ర తీరంలో డ్యాన్స్ చేస్తున్నారు. తిరువనంతపురం కలెక్టర్ అను కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివశక్తివేల్ తదితర అధికారులు వీడియోలో ఉన్నారు. 'ఇది మీ ఓటు... మన రాష్ట్రానికి మీ ఓటు అవసరం ఉంది. ఒకే లక్ష్యం ఆటను మార్చగలదు. ఒక ఓటు తలరాతను మార్చగలదు' అని ఈ వీడియో సాంగ్‌లో ఉంది.



# నేడు అసోం అసెంబ్లీ ఎన్నికలు

**హ్యాట్రిక్ లక్ష్యంగా బిజెపి, అధికారం చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ తహతహ**

**గువహతి :** 126 మంది సభ్యులు కలిగిన అసోం అసెంబ్లీకి గురువారం (ఏప్రిల్ 9) కీలక ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో చాలా స్థానాలలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమి మధ్య హోరాహోరీ పోరు జరుగనుంది. ఈ ఎన్నికలలో బిజెపి వరుసగా మూడవసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తోండగా, 2016లో అధికారాన్ని కోల్పోయిన కాంగ్రెస్ అసోం రాష్ట్రాన్ని తిరిగి చేజిక్కించుకోవాలని తహతహలాడుతోంది. ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్, ప్రతిపక్షనేత దేబబ్రత సైకియా, ఎఐయుడిఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్, రైజోర్ దళ్ నాయకుడు అఖిల్ గొగోయ్, ఎజెపి ప్రెసిడెంట్ లురిన్‌జ్యోతి గొగోయ్ ఎన్నికల బరిలో ఉన్నారు. 35 జిల్లాలలో ఏర్పాటు చేసిన 31,490 పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 2.50 కోట్లమంది ఓటర్లలో 1.25 కోట్లమంది మహిళలు సహా 318 మంది ట్రాన్స్ జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాజకీయ పార్టీలలో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 99మంది అభ్యర్థులను బరిలోకి దింపగా, బిజెపి 90మంది అభ్యర్థులను, ఎఐయుడిఎఫ్ 30మంది అభ్యర్థులను ఎన్‌డిఏ భాగస్వాములైన అసోం గణ పరిషద్ (ఎజిపి) 26 స్థానాలలో, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బిపిఎఫ్) 11 స్థానాలలో అభ్యర్థులను బరిలో నిలిపింది. ప్రతిపక్ష కూటమిలో, రైజోర్ దళ్ 13స్థానాలలో అసోం జాతీయ పరిషత్ (ఎజిపి) 10, 'r;r[(ug) 3, ఎపిహెచ్‌ఎల్‌సి 2స్థానాలలో తమ అభ్యర్థులను బరిలోకి దింపాయి. కాగా ఇతర పార్టీలైన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 18, యుపిపిఎల్ 18, తృణమూల్ కాంగ్రెస్ 22, జెఎంఎం 16 స్థానాలతో పాటు 258 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అల్గాపూర్‌కట్లిచెర్రా, కరీమ్‌గంజ్ సౌత్‌లలో అత్యధికంగా చెరో 15మంది అభ్యర్థులు ఉండగా, రంగియా జాగిరోడ్ (ఎస్‌సి),హోజాయ్,నడువర్, జోనాయ్ (ఎస్‌టి), దూమ్‌దూమా, మహ్మోరా, టియోక్, లఖీపూర్ వంటి తొమ్మిది నియోజకవర్గాలలో చెరో ఇద్దరు అభ్యర్థులు మాత్రమే బరిలో ఉన్నారు. మొత్తం పోటీదారులలో 59మంది మహిళలు ఉండగా, వీరిలో కాంగ్రెస్ అత్యధికంగా 14మందిని బరిలోకి దింపింది. ఆ తర్వాతి స్థానంలో బిజెపి ఏడుగురిని నిలబెట్టింది. ఇతర పార్టీలు మహిళలకు పరిమిత ప్రాతినిధ్యం కల్పించగా, అభ్యర్థులలో ఎవరూ తమను తాము మూడవ జెండర్‌గా గుర్తించుకోలేదు. పోలింగ్ వాస్తవిక సమయాన్ని పర్యవేక్షించేందుకు అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ సౌకర్యాలు కల్పించబడ్డాయని ప్రధాన ఎన్నికల అధికారి అనురాగ్ గోయల్ తెలిపారు. భద్రతను నిర్ధారించడానికి సిఆర్‌పిఎఫ్ సిబ్బందితో సహా కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మోహరించారు.ఓటర్లలో 6.42లక్షల మంది తొలిసారి ఓటు వేస్తున్నవారు ఉన్నారు.80ఏళ్లు పైబడిన 2.50 లక్షల మంది ఓటర్లు కాగా వీరిలో 2,466మంది శతాధిక వృద్ధులు ఉన్నారు.2.05 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు.




# సంపన్న అభ్యర్థి లీమారోస్

**చెన్నై (ఆర్కేనగర్):** తమిళనాడులోని తిరుచ్చి జిల్లా లాల్గుడి నియోజకవర్గం నుంచి అన్నాడీఎంకే అభ్యర్థిగా పోటీచేస్తున్న 58 ఏళ్ల లీమారోస్‌కు రూ.1,049 కోట్ల ఆస్తులున్నాయి. లాటరీ టికెట్ల విక్రయ సంస్థ అధినేత మార్టిన్ సతీమణి అయిన ఆమె ఇటీవల అన్నాడీఎంకేలో చేరి... ఎన్నికల బరిలోకి దిగారు. నామినేషన్‌తోపాటు సమర్పించిన అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను ఆమె వెల్లడించారు. తన పేరుపై 19 కిలోల బంగారం, 1,217 క్యారెట్ల వజ్రాలు, 13 కిలోల వెండి, 33 గ్రాముల ప్లాటినం ఉన్నాయని తెలిపారు. తనకు రూ.139.63 కోట్ల చరాస్తులు, రూ.909.94 కోట్ల స్థిరాస్తులు, రూ.8.57 కోట్ల అప్పులు ఉన్నాయని ప్రకటించారు. తన భర్త మార్టిన్ పేరుపై రూ.887.36 కోట్ల విలువైన చరాస్తులు, రూ.3,262 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయని వివరించారు. భర్త పేరున 281 గ్రాముల బంగారం, 9.83 క్యారెట్ల వజ్రాలు, 21 కిలోల వెండి, 321 గ్రాముల విలువైన ముత్యాలు ఉన్నాయని తెలిపారు. కుమారుడు జోస్ చార్లెస్ మార్టిన్ పేరున రూ.655 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని, కుటుంబం మొత్తం ఆస్తుల విలువ రూ.6 వేల కోట్లని అఫిడవిట్‌లో వెల్లడించారు. ఆరో తరగతి వరకు చదివిన ఆమెపై నాలుగు కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.



### సిపిఐ పంజాబ్ రాష్ట్ర కార్యదర్శిగా

# నిర్మల్ సింగ్ ధాలీవాల్



**చండీగఢ్:** సిపిఐ పంజాబ్ రాష్ట్ర కార్యదర్శిగా నిర్మల్ సింగ్ ధాలీవాల్ ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన రాష్ట్ర సమితి సమావేశంలో ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ సమావేశానికి సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శి డాక్టర్ గిరీశ్ శర్మ హాజరయ్యారు. ఇప్పటి వరకు పంజాబ్ రాష్ట్ర కారదర్శిగా కొనసాగిన బంత్ సింగ్ బ్రార్‌కు రాష్ట్ర సమితి అభినందనలు తెలియజేసింది. గత ఏడాది సెప్టెంబర్‌లో చండీగఢ్‌లో సిపిఐ జాతీయ మహాసభలకు పంజాబ్ ఆతిథ్యం ఇచ్చినందున ఆ రాష్ట్ర మహాసభను వాయిదా వేయడంతో రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక ఆలస్యమైంది.

# 'రేపు' రాజ్యసభ సభ్యుడిగా... బిహార్ సిఎం నితీశ్ ప్రమాణం

**పట్నా :** బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేయనున్నారు. నితీశ్‌కుమార్‌కు సన్నిహితుడైన బిహార్ మంత్రి విజయ్‌కుమార్ చౌదరి ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన బుధవారం పట్నాలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ గురువారం ఢిల్లీకి బయల్దేరనున్నట్లు విజయ్‌కుమార్ చౌదరి చెప్పారు. దీంతో తదుపరి బిహార్ ముఖ్యమంత్రి ఎవరనే ఆసక్తి సర్వత్రా నెలకొంది.



ఆయన రేపు ఢిల్లీకి వెళ్లి, మరుసటి రోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారని జెడి(యు)నాయకుడు చెప్పారు.

**5వేల మంది ఆరోగ్య కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేత**

ఆరోగ్య శాఖ ద్వారా ఆక్సిలరీ నర్స్ మిడ్‌వైఫ్ (ఎఎన్‌ఎం) పోస్టుల కోసం నియమించబడిన దాదాపు 4,954మంది మహిళలకు బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ బుధవారం నియామకపత్రాలు అందజేశారు.

# వరి పంటపై ఆధారాన్ని తగ్గించాలి : తెలంగాణ రైతు కమిషన్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** వరి పంటపై ఆధారాన్ని తగ్గించి, మిల్లెట్స్, పప్పులు, నూనె గింజల పంటలకు ధర హామీ , మార్కెట్ సౌకర్యాలు కల్పించడం ద్వారా పంటల వైవిధ్యా న్ని ప్రోత్సహించాల్సిన అవసరం ముందని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ అభిప్రాయం వ్యక్తం చేసింది. తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణలో వ్యవసాయ పరిస్థితి – ప్రస్తుత స్థితి భవిష్యత్తు అంశంపై సమగ్ర నివేదిక రూపొందించింది. ఈ నివేదికను ప్రభుత్వానికి సమర్పించేందుకు గాను బుధవారం బిఆర్‌కెఆర్ భవన్‌లో రైతు కమిషన్ ఛైర్మన్ ఎ. కోదండరెడ్డి అధ్యక్షతన సభ్యులు, ఉన్నతాధికారులు సమావేశమైయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ రంగ ప్రస్తుత పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, , 2034 అండ్ 2047 లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు



వ్యూహాలపై సమగ్రంగా చర్చించారు. మట్టి ఆరోగ్యం మెరుగుదల, సహజ . సంప్రదాయ వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహం, పంటల వైవిధ్యం, కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కొనుగోలు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలు ప్రధానంగా పేర్కొన్నారు. విత్తనాల నాణ్యత పెంపు, ఆర్ అండ్ డి పర్యవేక్షణ బలోపేతం, రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి రాష్ట్ర, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. హార్టికల్చర్ విస్తరణకు ప్రాధాన్యతనిస్తూ, అధిక ఆదాయం కలిగించే పండ్లు, కూరగాయల సాగును ప్రోత్సహించడం, క్లస్టర్ ఆధారిత సాగు, విలువ ఆధారిత ఉత్పత్తులు, కోల్డ్ చైన్ , స్టోరేజ్ సదుపాయాల అభివృద్ధి అవసరమని అభిప్రాయపడింది. మార్కెట్ లింకేజీలు బలోపేతం చేయడం, గ్రామ స్థాయిలో మార్కెట్లు ఏర్పాటు చేయడం ద్వారా రైతుల ఆదాయం పెంపు సాధ్యమని సూచించింది. కౌలు రైతుల గుర్తింపు , వారికి రుణాలు, బీమా, ప్రభుత్వ పథకాల అమలు,మహిళా రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయడం, గ్రామీణ ఉపాధి అవకాశాల విస్తరణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వెల్లడించింది. అలాగే జీవ వైవిధ్యం పరిరక్షణ, అడవి జంతువుల వల్ల పంట నష్టం తగ్గించడం, పంట అవశేషాల నిర్వహణ, వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనేలా పంట ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరాన్ని సూచించింది.

# అమెరికా జర్నలిస్ట్ విడుదల

**వాషింగ్టన్:** ఇరాక్‌లో గత వారం కిడ్నాప్‌కు గురైన అమెరికా జర్నలిస్ట్ షెల్లీ కిటిల్సన్ సురక్షితంగా విడుదలయ్యారు. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో బుధవారం అధికారికంగా ధ్రువీకరించారు. ఆమె విడుదలతో తామంతా ఊపిరి పీల్చుకున్నామని, ఇరాక్ నుంచి ఆమె సురక్షితంగా బయటకు వచ్చేందుకు పూర్తి సహాయం అందిస్తామని ఆయన తెలిపారు. మార్చి 31న బాగ్దాద్‌లోని ఒక వీధిలో ఇరాన్ మద్దతున్న కతైబ్ హిజ్బుల్లా అనే మిలీషియా గ్రూప్ షెల్లీ కిటిల్సన్‌ను అపహరించింది. తాజాగా ఆమెను విడుదల చేస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. అయితే, విడుదలైన వెంటనే ఆమె దేశం విడిచి వెళ్లిపోవాలనే షరతు విధించింది. ఇరాక్ ప్రధాని మహమ్మద్ షియా అల్‌సుదానీ దేశభక్తి వైఖరిని ప్రశంసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని, భవిష్యత్తులో ఇలాంటి చొరవ మళ్లీ ఉండదని కతైబ్ హిజ్బుల్లా స్పష్టం చేసింది.

**యాదాద్రి కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి లి.,**
# 1-2-283, 1వ అంతస్తు, స్టేషన్ రోడ్, భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ-508116,
ఫోన్: 9581812535. Regd.No. TS/YDR/MACS/2022-2/CRDT

**బంగారు ఆభరణముల వేలము ప్రకటన**

బంగారు ఆభరణముల పై ఋణములు తీసుకున్న ఈ క్రింది ఖాతాదారులు తేది: 31.12.2025 నాటికి అప్పు చెల్లించని ఎడల వీరి యొక్క బంగారు ఆభరణములను "ఎక్కడ ఎట్లా ఉన్నది అక్కడ అలాగే" ప్రాతి పాదిక మీద తేది: 20.04.2026 సోమవారం రోజున మా భువనగిరి శాఖ ఆవరణలో మ.2.30 ని.లకు వేలము నిర్వహించబడును.

| క్ర.సం. | ఖాతా నెం. | అప్పుదారు పేరు | నగల వివరములు | స్థూల తూకము గ్రా. లలో | నికర తూకము గ్రా. లలో |
|---|---|---|---|---|---|
| 1 | 100030010000639 | బన్వర్ లాల్ | గుండ్ల మాల | 23.200 | 8.100 |
| 2 | 100030010000639 | బన్వర్ లాల్ | గుండ్ల మాల | 30.800 | 9.000 |

ఆసక్తి కలవారు వేలమునకు ఒక గం. ముందు రూ.10,000/- చెల్లించి వేలములో పాల్గొన వచ్చును. ఏ కారణము లేకుండా వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు సొసైటికి హక్కు కలదు. పాటాదారుల ఏ ఆఫర్‌ను అయినను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు సొసైటికి హక్కు కలదు.

తేది: 08.04.2026
స్థలం: భువనగిరి
సం/-
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

# ఊపిరిపీల్చుకున్న ప్రపంచం

ఎట్టకేలకు అమెరికా యుద్ధ విరామం ప్రకటించడంతో ప్రపంచ దేశాలు ఊపిరిపీల్చుకున్నాయి. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై ఆరువారాలుగా సాగిస్తున్న యుద్ధ కాండకు తెరిపి లభించింది. నేటి రాత్రితో ఇరాన్ నాగరికత ఆసాంతం తుడిచిపెట్టుకుపోతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం చేసిన దిగ్భ్రాంతికర ప్రకటనతో ఏమి జరుగుతుందోనని ప్రపంచ దేశాలన్నీ మునివేళ్ళపై నిల్చున్నాయి. ఊహకందకుండా వ్యవహరించే ట్రంప్ ఇరాన్‌పై అణు దాడికి పూనుకుంటాడేమోననే ఆందోళన అందరినీ కంపితులని చేసింది. లేదంటే బుషెహర్ అణు విద్యుత్ కేంద్రంపై బాంబుల వర్షం కురిపిస్తాడేమోననే సందేహాలూ వెల్లువెత్తాయి. జీవన్మరణ పోరాటంలో నిమగ్నమైన ఇరాన్ సమాజం ఆయన బెదిరింపుల కు ఏ మాత్రం వెరవలేదు. చావో రేవో సిద్ధమేనంటూ మహిళలు సహా వేల సంఖ్యలో పౌరులు దాని చుట్టూ మానవహారంగా ఏర్పడి ధీటైన సమాధానమిచ్చారు. ఇంతలో అకస్మాత్తుగా బుధవారం నాడు కాల్పుల విమరణ ప్రకటన వెలువడింది.

ట్రంప్ తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో ఈ విషయాన్ని పోస్ట్ చేశారు. 'పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ మునీర్‌లతో చర్చల ఆధారంగా వారి విజ్ఞప్తి మేరకు రాత్రి ఇరాన్‌కు పంపాలని భావించిన విధ్వంసక బలగాలను నేను నిలిపివేస్తున్నాను. హోర్మూజ్ జలసంధిని సంపూర్ణంగా, తక్షణమే, భద్రతతో తెరిచేందుకు ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ అంగీకారంతో ఆ దేశంపై బాంబు దాడులను రెండు వారాల పాటు తాత్కాలిక నిలుపుదల (సస్పెండ్) చేస్తున్నాన'ని ట్రంప్ బాహ్య ప్రపంచానికి వెల్లడించారు. ఇరాన్ వైపు నుంచి కూడా సానుకూల స్పందన వ్యక్తమైంది. యుద్ధానికి ఎగదోసిన ఇజ్రాయెల్ కూడా అమెరికా ప్రతిపాదనను అంగీకరించింది. అయితే, లెబనాన్‌పై తన దాడులను ఆపబోనని చెబుతూనే, బుధవారం ఆ దేశ రాజధాని లెబనాన్‌పై భారీ బాంబుదాడులు చేసింది. మొత్తానికి యుద్ధ విరామ నేపథ్యంలో విజయం తమదంటే తమదని ఇరాన్, అమెరికాలు ప్రకటించుకున్నాయి. శుక్రవారం నుంచి పాకిస్థాన్‌లో జరిగే చర్చల్లో అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్, ఇరాన్ తరపున ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘేర్ ఖాలిబాఫ్ పాల్గొనే అవకాశముంది.

ఏదేమైనప్పటికీ ఇరాన్ నుంచి ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే ఇజ్రాయెల్‌తో కలిసి అమెరికా ఫిబ్రవరి 28న టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురిపించటంతో యుద్ధానికి నాందీ పలికింది. తమ దేశ సర్వోన్నత నేత అయోతుల్లా ఖమేనీ, ఐఆర్‌జిసి చీఫ్, రక్షణ మంత్రి, నావికాదళాధిపతి, ఇలా కీలకాధికారులంతా వరుసబెట్టి యుద్ధానికి బలవతున్నప్పటికీ, అమెరికా, ఇజ్రాయెల్ దేశాల ఆధిపత్యాన్ని ఇరాన్ నిలువరించింది. ఇరవై నాలుగంటల్లో ఆ దేశ ప్రభుత్వాన్ని మార్చేస్తామన్న ట్రంప్ హూంకరింపులను పటాపంచలు చేస్తూ తమ పోరాట పటిమను ప్రపంచానికి చాటింది ఇరాన్. నాయకుడు మరణించినా యుద్ధాన్ని కొనసాగించే బహుళ అంచెల నాయకత్వ వ్యవస్థ ముందు అమెరికా అంచనాలు తలకిందులయ్యాయి. ఇరాన్‌ను రాతియుగంలోకి నెడతానన్న రోజుల వ్యవధిలోనే అమెరికా యుద్ధ విమానాలను ఇరాన్ కూల్చేసి నివ్వెరపోయేలా చేసింది. వైమానిక, నావికా క్షేత్రాలు, ఆయుధ కర్మాగారాలు, వంతెనలు, రహదారులు, పాఠశాలలు, చివరకు మహాత్మా గాంధీ పేరుతో టెహ్రాన్‌లో ఉన్న గాంధీ ఆసుపత్రి సహా అనేక ఆసుపత్రులు, పట్టణాలను బాంబు దాడుల చేసి విధ్వంసానికి పాల్పడినా ఇరానీయులు ధీరత్వాన్ని ప్రదర్శించారు. ఆరు వేల సంవత్సరాల ప్రాచీన పర్షియా నాగరికత చారిత్రక ఘనవారసత్వంతో, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకున్న ఇరాన్ కేవలం తన సొంత మిస్సైళ్ళు, డ్రోన్‌లతో అమెరికా, ఇజ్రాయెల్ ద్వయానికి చుక్కలు చూపించిం ది. అన్నిటికి మించి పశ్చిమాసియాలోని తమ పొరుగు ఇస్లామిక్ దేశాలలోని అమెరికా శిబిరాలపై దాడులతో గల్ఫ్ దేశాలు కంగుతిన్నాయి. ఆ దేశాల నుంచి ప్రపంచానికి ఎగుమతయ్యే చమురు బ్యారళ్ళను తమ ఆధీనంలోని హోర్మూజ్ జలసంధి నుంచి దాటనీయకుండా ఆపివేయడంతో యుద్ధ ప్రభావం ప్రపంచ దేశాలపై పడింది. నెల రోజుల్లోనే చమురు, గ్యాస్ ధరలు పెరిగి, ద్రవ్యోల్బణం ఎగువకు పాకింది.

ఏదేమైనప్పటికీ 38 రోజుల యుద్ధంతో అమెరికా ఏమి బావుకుంది? మిత్రకూటమి నాటో దేశాలు యుద్ధానికి సహకరించాలన్న ట్రంప్ విజ్ఞాపనలు, హెచ్చరికలకు లొంగలేదు. ఏ దేశం నుంచీ సహకారం అందలేదు. కేవలం ఇజ్రాయెల్ కలలుగంటున్న గ్రేటర్ ఇజ్రాయెల్ (పాలస్తీనా, లెబనాన్‌లో అధిక భాగం కలుపుకొని), పశ్చిమాసియాలో లీడర్‌గా నిలవాలనే ప్రధాని బెంజామిన్ నెతన్యాహూ కోరిక నెరవేర్చేందుకే అమెరికాను యుద్ధంలోకి లాగినట్లు కనపడుతోంది. సొంత దేశంలో సైతం ట్రంప్ తీవ్ర నిరసనలు ఎదుర్కొంటున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం కారణంగా రష్యాపై ఆర్థిక ఆంక్షలు విధించింది. ఆ దేశం నుంచి ఎవరూ చమురు కొనుగోలు చేయొద్దని ట్రంప్ ఆదేశించారు. అయినప్పటికీ, గల్ఫ్ దేశాల నుంచి చమురు రవాణా నిలిచిపోవడంతో రష్యాకు కలిసొచ్చి, చమురు విక్రయం ద్వారా ఆదాయం సమకూరుతోంది. యుద్ధ లక్ష్యాలలో ప్రధానమైనదిగా చెప్పుకున్న ఇరాన్‌లో అధికార మార్పిడి కూడా చేయించలేకపోయాడు ట్రంప్. యుద్ధం కోసం అమెరికా భారీ ధనాన్ని, ఆయుధాలను వెచ్చించాల్సి వచ్చింది.

యుద్ధమనేది మానవాళికి ఏమాత్రం మంచిది కాదు. ప్రపంచం ఇప్పటికే రెండు ప్రపంచ యుద్ధాలను చవిచూసింది. లక్షల ప్రాణాలు, సంపద, వనరుల నష్టం జరిగింది. ఇప్పుడు ఇరాన్‌పై స్వప్రయోజనాల కోసం ట్రంప్, నెతన్యాహూలు సాగించిన యుద్ధంతో ప్రపంచాన్ని మూడవ యుద్ధం అంచుకు తీసుకెళ్ళారు. ఇప్పటికే ఆర్థిక మాంద్యం ఛాయలతో సతమతమవుతున్న ప్రపంచ దేశాలు అందుకు విముఖంగా ఉన్నాయి. ఇరాన్‌పై యుద్ధానికి విరామం ప్రకటించినప్పటికీ, పూర్తిగా సమసిపోయిందని భావించలేము. గతంలో పాలస్తీనా విషయంలో అనేక మార్లు కాల్పుల విరమణ ప్రకటించినప్పటికీ ఇజ్రాయెల్ దమనకాండను కొనసాగించిన ఉదంతాలు కళ్ళముందే ఉన్నాయి. త్వరలో ఇజ్రాయెల్‌లో ఎన్నికలు జరగనున్న తరుణంలో ఇరాన్ విషయంలో సైతం విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించే ప్రమాదాన్నీ తోసిపుచ్చలేము. అది కేవలం ఇరాన్ దేశంపై యుద్ధమని, మనకెందుకులేనని వదిలేస్తే ఏమవుతుందో చూశాం. ఆ యుద్ధం తన రెక్కలను విస్తరించి మన దేశంలోని మన వంటిళ్ళకు కూడా గ్యాస్ కొరత రూపంలో ఎలా పాకిందో సామాన్యులందరికీ అర్థమైంది. ఇది ప్రపంచానికే ఒక గుణపాఠంగా అందరూ గుర్తెరగాలి.


కాబట్టి ఇరాన్‌పై యుద్ధ విరామ ప్రకటనను ఆహ్వానిద్దాం. అది శాశ్వతమవ్వాలి. దీనితో పాటు పాలస్తీనాపై ఇజ్రాయెల్ దమనకాండ, రష్యా – ఉక్రేన్ సంఘర్షణకు కూడా తార్కిక ముగింపు రావాలి. ఇందుకు ప్రపంచ దేశాలు పూనుకోవాలి. కాబట్టి విశ్వ శ్రేయస్సు, శాంతి పరిఢవిల్లేందుకు, మానవాళి పురోగతి కోసం ఐక్య రాజ్య సమితి పాత్రను మరింత పదునెక్కించాలి. ఐక్యరాజ్య సమితిని శక్తివంతం చేసేందుకు, దానిని మరింత ప్రజాస్వామీకరించి, వీటో అధికారాన్ని తొలగించాల్సిన తక్షణ ఆవశ్యకతను అందరూ గుర్తించాలి. •



## డాలర్‌తో రూపాయి మారకం 92–93 వద్ద స్థిరపడొచ్చు

**అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.92 నుంచి రూ.93 వరకు స్థిరపడుతుందని ఆశిస్తున్నాం. భౌగోళిక ఉద్రిక్తతలు సడలడం, సూక్ష్మ ఆర్థిక పునాదులు బలంగా కొనసాగుతుండటంతో సమీప భవిష్యత్తులో విదేశీ పెట్టుబడులు ప్రవహిస్తాయని ఆశాభావంతో ఉన్నాం. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తయ్యే 2047 సంవత్సరం నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశం స్థాయికి చేరుకోవాలంటే వృద్ధి రేటు 7–8 శాతం వద్ద స్థిరంగా కొనసాగించాలి. అంతర్జాతీయ అస్థిరతలు, పశ్చిమాసియా యుద్ధం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు ఉపసంహరణ కారణంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కొన్నది. ఇన్ని ఆటంకాలు ఉన్నప్పటి కీ రూపాయి ఆశిస్తున్న స్థాయిలో స్థిరపడుతుంది. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మూలధన పెట్టుబడి, సామాజిక వ్యయం కొనసాగిస్తున్నాం.**

– ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ఎస్.మహేంద్ర దేశ్



# పోరాటాల యోధుడు చంద్ర రాజేశ్వర రావు

చంద్ర రాజేశ్వర్ రావు భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో మహోన్నత నాయకుడు. ఆయన జీవితం పేదల పక్షాన సాగిన నిరంతర పోరాటానికి ప్రతీకగా నిలిచింది. సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపించాలనే గొప్ప లక్ష్యంతో ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీలో ఆయన కీలక నాయకుడిగా ఎదిగి, దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. చంద్ర రాజేశ్వర్ రావు 1914 జూన్ 6న కృష్ణా జిల్లాలో జన్మించారు. చిన్ననాటి నుంచే ఆయనలో సామాజిక చైతన్యం కనిపించేది. పేదలు ఎదుర్కొంటున్న కష్టాలు, రైతుల బాధలు ఆయన మనసును కదిలించాయి. ఈ అనుభవాలు ఆయనను ప్రజల కోసం పనిచేయాలనే దిశగా నడిపించాయి. విద్యాభ్యాసం కోసం ఆయన బెనారస్ హిందూ యూనివర్సిటీకి వెళ్లారు. అక్కడ ఆయనకు కొత్త ఆలోచనలు పరిచయం అయ్యాయి. మార్క్సిస్టు సిద్ధాంతాలు ఆయనను ప్రభావితం చేశాయి. స్వాతంత్ర్య ఉద్యమం ప్రభావంతో ఆయన రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. విద్యార్థి దశలోనే సమాజ మార్పుకోసం పోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్న ఆయన త్వరలోనే నాయకత్వ స్థానాలకు ఎదిగారు. కార్మికులు, రైతుల సమస్యలను దగ్గరగా అధ్యయనం చేసి, వారి హక్కుల కోసం పోరాడారు. ఆయనకు ప్రజలపై అపారమైన ప్రేమ ఉండేది. ప్రజల సమస్యలే ఆయన రాజకీయ జీవితం యొక్క కేంద్రబిందువుగా మారాయి. తెలంగాణా సాయుధ పోరాటంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో ముఖ్యమైనది. నైజాం పాలనలో రైతులు ఎదుర్కొన్న అన్యాయాలకు వ్యతిరేకంగా ఈ పోరాటం సాగింది. ఈ ఉద్యమంలో చంద్ర రాజేశ్వర్ రావు నాయకత్వం వహించారు. భూమి కోసం, స్వేచ్ఛ కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. 1964లో ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1990 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగారు. సికిందరాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో జరిగిన సిపిఐ 8వ కాంగ్రెస్‌లో ఆయన ప్రధాన కార్యదర్శి పదవీ బాధ్యతల నుంచి తప్పుకున్నారు.

ఈ కాలంలో పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. దేశవ్యాప్తంగా పార్టీ విస్తరణకు కృషి చేశారు. కష్టకాలాల్లో కూడా పార్టీని సమర్థంగా నడిపించారు. చంద్ర రాజేశ్వర్ రావు సిద్ధాంతపరంగా దృఢమైన నాయకుడు. ఆయన మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతాలను విశ్వసించారు. సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించి, సమాన అవకాశాలు కల్పించాలని భావించారు. కార్మిక వర్గం శక్తివంతమైతేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన నమ్మకం. ఆయన జీవితంలో సరళత ఒక ప్రధాన లక్షణం. అధికారం, సంపదలపై ఆసక్తి చూపకుండా, సాధారణ జీవితం గడిపారు. ప్రజలతో కలిసి ఉండటం ఆయనకు ఇష్టం. ప్రజల బాధలను అర్థం చేసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేశారు. రైతుల భూమి హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ఎంతో ప్రసిద్ధి చెందింది. కార్మికుల వేతనాల పెంపు, వారి సంక్షేమం కోసం ఆయన ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ఆయన కృషి చేశారు. సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి నిరంతరం ప్రయత్నించారు. చంద్ర రాజేశ్వర్ రావు ఒక గొప్ప వక్త కూడా. ఆయన ప్రసంగాలు ప్రజలను ప్రభావితం చేసేవి. స్పష్టమైన ఆలోచనలు, బలమైన మాటలతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఆయన నాయకత్వం ప్రజలకు ధైర్యం ఇచ్చింది.

1994 ఏప్రిల్ 9న ఆయన మరణించారు. ఆయన మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి పెద్ద లోటుగా భావించబడింది. అయినప్పటికీ ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు ఇప్పటికీ జీవిస్తూనే ఉన్నాయి.

చంద్ర రాజేశ్వర్ రావు గారి జీవితం మనకు ఎన్నో పాఠాలు నేర్పుతుంది. సమాజ సేవలో అంకితభావం, నిస్వార్థత ఎంత ముఖ్యమో ఆయన చూపించారు. ప్రజల కోసం పనిచేయడం ఎంత గొప్పదో ఆయన నిరూపించారు. ఆయన పోరాటాలు, త్యాగాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. నేటి తరానికి ఆయన జీవితం ఒక మార్గదర్శకం. సమానత్వం, న్యాయం కోసం పోరాడే ప్రతి ఒక్కరికీ ఆయన ఒక ప్రేరణ. చంద్ర రాజేశ్వరరావుకు సామ్రాజ్య వ్యతిరేక ఉద్యమాలు, కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేసినందుకు సోవియట్ రష్యా ఆర్డర్ ఆఫ్ లెనిన్, ఆర్డర్ ఆఫ్ డెమిట్రోవ్ ఆర్డర్‌తో బల్గేరియా దేశాలు సత్కరించాయి. ఆయన నాకు ఆస్తులు లేవు. ఎవరికి ఏమీ ఇవ్వనవసరం లేదని అనేవారు. హైదరాబాద్ కొండాపూర్‌లో చంద్ర రాజేశ్వర రావు ఫౌండేషన్ లో కాంస్య విగ్రహం ఆవిష్కరించారు. ఈ ఫౌండేషన్‌లో వృద్ధాశ్రమం, హాస్పిటల్ నిర్మించి ఉచిత వైద్యం అందిస్తున్నారు

చంద్ర రాజేశ్వర్ రావు గారు కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఒక సిద్ధాంతవేత్త, ఒక ఉద్యమకారుడు, ఒక మహోన్నత వ్యక్తి. ఆయన జీవితం సమాజ మార్పు కోసం పోరాడే వారికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుంది. ఆయన తన రాజకీయ జీవితం ప్రారంభంలోనే తన ఆస్తి నంతటినీ పార్టీకి అప్పగించారు. తన భౌతికకాయాన్ని ఎక్కడికీ తీసుకువెళ్లవద్దని కూడా వీలునామా రాశారు. ఆయన నిజంగా చాలా నిరాడంబరమైన, పొదుపైన జీవనశైలి గల వ్యక్తి. దేశంలోని ఏ సాధారణ పౌరుడిలాగే జీవిస్తూ, ప్రయాణిస్తూ ఉండేవారు. ఈ లక్షణమే ఆయన గొప్పతనానికి దోహదపడింది.

**(ఏప్రిల్ 9 న చంద్ర రాజేశ్వర రావు వర్ధంతి సందర్భంగా)**

ఆళవందార్ వేణు మాధవ్
8686051752

# ఆందోళన కలిగిస్తున్న రూపాయి నిరంతర పతనం

**నంటూ బెనర్జీ**

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి నిరంతర పతనం కారణంగా ఆర్థిక వ్యవస్థపై పడే ప్రతికూల ప్రభావాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ), ప్రభుత్వం అధికారికంగా నిరాకరించి ఉండొచ్చు లేదా పట్టించుకోనట్టు నటించవచ్చు. ఈ ఆందోళనకరమైన ధోరణిని అరికట్టకపోతే దిగుమతులపై అధికంగా ఆధారపడిన మన దేశం అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధి మందగమనం దిశగా పయనించడం ఖాయం. 2026 మార్చి 30న భారత రూపాయి (ఐఎన్ఆర్) అమెరికా డాలర్‌తో పోలిస్తే తొలిసారిగా రూ.95 స్థాయిని దాటి, రూ.95.20–రూ.95.23 వద్ద రికార్డు కనిష్ట స్థాయికి చేరుకుంది. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. వాస్తవానికి, భారత రూపాయి మరింత క్షీణించకుండా, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు నిరంతరం తరలిపోకుండా నిరోధించడానికి, ఆర్‌బిఐ వడ్డీ రేటును పెంచడం, ప్రభుత్వం అనవసర వస్తువుల దిగుమతులను తగ్గించడం అత్యంత ఆవశ్యకం. రూపాయి పతనానికి ప్రధానంగా స్టాక్ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడుల తరలిపోవటమే కారణం.

2026 మార్చి నెలలో విదేశీ పెట్టుబడిదారులు (ఎఫ్‌పిఐ) భారత ఈక్విటీల నుండి రికార్డు స్థాయిలో పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. రూ.1.14 లక్షల కోట్లకు పైగా ($12+ బిలియన్లు) ఉపసంహరించుకోవడంతో, ఇది ఇప్పటివరకు ఒకే నెలలో జరిగిన అత్యధిక అమ్మకాలుగా నిలిచింది. గత సంవత్సరం అధిక విలువలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఐదు శాతానికి పైగా భారత రూపాయి విలువ క్షీణించడం వంటి కారణాలతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐలు) భారతీయ ఈక్విటీల నుండి తమ చరిత్రలోనే అత్యధిక వార్షిక నిష్క్రమణను నమోదు చేశారు. డిసెంబర్ చివరి నాటికి వారు రూ.1.58 లక్షల కోట్లకు పైగా (సుమారు $18 బిలియన్లు) ఉపసంహరించుకున్నారు. ఐటి, లార్జ్ క్యాప్ స్టాక్‌లను ప్రభావితం చేస్తున్న ఈ భారీ ఎఫ్‌పిఐ నిష్క్రమణ, రూపాయి పతనం వెనుక ఉన్న కీలక కారణాలలో ఒకటి.

ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుత సంవత్సరంలో భారత రూపాయి తరహాలో కేవలం మరో మూడు కరెన్సీలు మాత్రమే ఇంత దారుణంగా పడిపోయాయి. అవి, ఇరానియన్ రియాల్ (ఐఆర్ఆర్), లెబనీస్ పౌండ్ (ఎల్‌బిపి), జాంబియన్ క్వాచా (జెఎండబ్ల్యు). మార్కెట్ ఆధారిత ధరల ప్రకారం ఇరానియన్ రియాల్ ప్రపంచంలోనే అత్యంత బలహీనమైన కరెన్సీగా ఉంది. ఇది ఒక అమెరికన్ డాలర్‌కు సుమారు పది లక్షల రియాల్స్ వద్ద ట్రేడ్ అవుతోంది. స్థానిక ఆర్థిక వ్యవస్థలో అత్యంత తక్కువ విలువతో ఎల్‌బిపి ప్రపంచంలోని అత్యంత బలహీనమైన కరెన్సీలలో ఒకటిగా కొనసాగుతోంది. జెఎండబ్ల్యు అస్థిరతను ఎదుర్కొంటోంది. జాంబియా కరెన్సీ దాని విలువకు నిరంతర ప్రమాదాలను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఇటీవల కాలంలో అమెరికన్ డాలర్లకు కార్పొరేట్ డిమాండ్ పెరగడంతో ఈ ప్రమాదం మరింత పెరిగింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే ఆసియాలో అత్యంత బలహీనంగా ఉన్న కరెన్సీలలో భారత రూపాయి ఒకటిగా పేర్కొనబడింది.

ప్రస్తుత సంవత్సరంలో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి (ఐఎన్ఆర్) నిరంతరంగా పతనమవుతూ, రికార్డు స్థాయి కనిష్టాలకు పడిపోతోంది. దీనికి ప్రధాన కారణాలు భారీగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌పిఐ) తరలింపులు, పశ్చిమ ఆసియాలో నెలకొన్న తీవ్రమైన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు. పశ్చిమ ఆసియా భారతదేశానికి సాంప్రదాయకంగా చమురు దిగుమతులకు, వస్తువుల ఎగుమతులకు గమ్యస్థానంగా ఉంది. ఇరాన్ యుద్ధం కారణంగా పెరిగిన చమురు ధరలు భారతదేశ దిగుమతుల బిల్లును గణనీయంగా పెంచాయి. దీని కారణంగా మరిన్ని డాలర్లు అవసరమై, ఐఎన్ఆర్ మరింత బలహీనపడింది. పశ్చిమ ఆసియా, గల్ఫ్ దేశాలకు భారతదేశం చేసే మొత్తం ఎగుమతులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. గత ఏడాది ఈ ప్రాంతానికి భారతదేశం చేసిన ఎగుమతులు సుమారు $ 65 బిలియన్లు కాగా, దిగుమతులు దాదాపు $125 బిలియన్లకు చేరాయి. ఇందులో కేవలం వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల వాటా $11.8 బిలియన్లు. ప్రాంతీయ ఘర్షణలు, పెరుగుతున్న రవాణా ఖర్చుల కారణంగా ఈ వాణిజ్యం తీవ్ర అంతరాయాన్ని ఎదుర్కొంటోంది.

2025లో భారీగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌పిఐ) బయటకు తరలిపోవడానికి ముఖ్య కారణం, ఫిబ్రవరి, ఏప్రిల్, జూన్ మాసాలలో పలు దఫాలుగా, చివరగా డిసెంబర్‌లో మరో 25 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్లను ఆర్‌బిఐ తగ్గించడం. దీనికి విరుద్ధంగా, బలమైన అమెరికన్ డాలర్, సురక్షిత ఆస్తిగా దానికున్న



హోదాతో కలిసి, భారతదేశంతో సహా వర్ధమాన మార్కెట్ల నుండి మూలధనాన్ని ఆకర్షించింది. అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పందంపై పురోగతి లేకపోవడం, భారతీయ వస్తువులపై అధిక సుంకాల ముప్పు ఎగుమతి అవకాశాలను దెబ్బతీసి, భారత కరెన్సీపై మరింత ఒత్తిడిని పెంచాయి. అంతేకాకుండా, భారతదేశ ఆర్థిక వృద్ధి సామర్థ్యాన్ని తగ్గించే అవకాశం (ఉదాహరణకు, గోల్డ్‌మన్ సాచెస్ నిఫ్టీ 50 లక్ష్యాన్ని తగ్గించడం) వంటి ఆర్థిక వేగంపై ఉన్న ఆందోళనలు పెట్టుబడిదారుల జాగ్రత్తను పెంచాయి.

అస్థిరతను నియంత్రించడానికి ఆర్‌బిఐ జోక్యం చేసుకున్నప్పటికీ, ఈ సంయుక్త నిర్మాణాత్మక, ప్రపంచ ఒత్తిళ్ల కారణంగా 2026 ప్రారంభంలో ఆసియాలో అత్యంత బలహీనంగా ఉన్న కరెన్సీలలో భారత రూపాయి ఒకటిగా నిలిచింది. భారతదేశం కరెంట్ ఖాతా నిరంతర లోటుతో ఇబ్బందిపడుతున్న నేపథ్యంలో, భారత రూపాయి దాదాపు అన్ని ప్రధాన కరెన్సీల కంటే వెనుకబడింది. తక్కువ స్థాయి ఎగుమతులతో పోలిస్తే, దిగుమతులపై (ఇంధనం, బంగారం, ఎలక్ట్రానిక్స్) దేశం ఎక్కువగా ఆధారపడటం కరెన్సీపై ఒత్తిడిని కొనసాగిస్తోంది. సురక్షిత పెట్టుబడి డిమాండ్, సంభావ్య వడ్డీ రేట్ల నిర్ణయాల మద్దతుతో బలపడిన అమెరికన్ డాలర్, విదేశీ పెట్టుబడిదారులు భారతీయ ఆస్తులను అమ్మేలా చేసింది, ఇది నిరంతర నిధుల తరలింపునకు దారితీసింది. బలహీనపడుతున్న భారత రూపాయి ముడి చమురు వంటి కీలక దిగుమతుల ధరను మరింత పెంచుతోంది. ఫలితంగా ఇంధనం, నిత్యావసర వస్తువులకు దేశీయ ద్రవ్యోల్బణం పెరుగుతోంది. అధిక అస్థిరతను అరికట్టడానికి ఆర్‌బిఐ విదేశీ మారక నిల్వలను చురుకుగా ఉపయోగించింది. దీనివల్ల 2026 మొదటి త్రైమాసికంలో నిల్వలు గణనీయంగా తగ్గాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగితే, భారత రూపాయి నిరంతర ఒత్తిడిని ఎదుర్కోవచ్చు, బహుశా మరింత బలహీన స్థాయిలకు చేరుకోవచ్చు.

అస్థిరతను నియంత్రించడానికి విదేశీ మారక ద్రవ్య మార్కెట్‌లో బ్యాంకుల నికర ఓపెన్ పొజిషన్లపై ఆర్‌బిఐ ఇటీవల ఆంక్షలు విధించినప్పటికీ, భారత రూపాయి పతనం కొనసాగుతోంది. దేశీయ మార్కెట్లలో అధిక వడ్డీ రేట్లు, ప్రధానంగా అమెరికా వంటి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో భారతదేశానికి ఉన్న వడ్డీ రేట్ల వ్యత్యాసాన్ని పెంచడం ద్వారా, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లను (ఎఫ్‌పిఐలను) భారత మార్కెట్‌కు తిరిగి వచ్చేలా ప్రేరేపించగలవు. వడ్డీ రేట్లలో అధిక వ్యత్యాసం భారతీయ ఆస్తులను ముఖ్యంగా రుణ సాధనాలను మరింత ఆకర్షణీయంగా చేస్తుంది. దీనివల్ల, పెట్టుబడిదారులు ఇతర చోట్ల తక్కువ వడ్డీకి రుణం తీసుకుని, అధిక రాబడుల కోసం భారతదేశంలో పెట్టుబడి పెట్టే 'క్యారీ ట్రేడ్స్'కు అవకాశాలు ఏర్పడతాయి. ఆర్‌బిఐ రెపో రేటును పెంచినప్పుడు లేదా దేశీయ బాండ్ల రాబడులను అధికంగా ఉంచినప్పుడు, భారత ప్రభుత్వ సెక్యూరిటీలు (జిసెక్స్), కార్పొరేట్ బాండ్లపై మెరుగైన రిస్కుసర్దుబాటు రాబడులకు ఆకర్షితులై విదేశీ పెట్టుబడిదారులు తరచుగా తిరిగి వస్తారు.

అయితే, అధిక వడ్డీ రేట్లు సాధారణంగా ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, ఎఫ్‌పిఐల పునరాగమనం కేవలం వడ్డీ రేట్లపై మాత్రమే ఆధారపడి ఉండదు. అధిక ఈక్విటీ వాల్యుయేషన్లు, ప్రపంచ రిస్క్ ఆఫ్ సెంటిమెంట్లు, తీవ్రమైన కరెన్సీ హెచ్చుతగ్గులు వంటి ఇతర అంశాలు అధిక రేట్ల ఆకర్షణను ఎదుర్కోగలవు. ఉదాహరణకు, అధిక రేట్లు దేశీయ ఆర్థిక వృద్ధిని అడ్డుకుంటే లేదా రూపాయి విలువలో తీవ్రమైన క్షీణతకు కారణమైతే, అది వాస్తవానికి ఎఫ్‌పిఐ అమ్మకాలకు దారితీయవచ్చు. అధిక దేశీయ రేట్లు ఎఫ్‌పిఐల పెట్టుబడులను (ముఖ్యంగా రుణ రంగంలోకి) ప్రోత్సహిస్తాయి, కానీ ఈక్విటీలలోకి వాటి రాబడి భారతదేశ వృద్ధి అవకాశాలు, ఆదాయాల స్థిరత్వం, ప్రపంచ వడ్డీ రేట్ల వాతావరణంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది.

అస్థిరత మధ్య భారత రూపాయి మరింత పతనాన్ని నివారించడానికి, ఆర్‌బిఐ మరింత దూకుడుగా విదేశీ మారక ద్రవ్య జోక్యం చేసుకోవాలి. బ్యాంకుల స్థితిగతులను నియంత్రించడం ద్వారా కరెన్సీపై ఊహాజనిత పందాలను అరికట్టాలి. అదే సమయంలో, వాణిజ్య లోటును తగ్గించడానికి, స్థిరమైన ఆర్థిక వాతావరణాన్ని నిర్ధారించడానికి, అవసరమైతే, ఎన్ఆర్ఐ బాండ్లను జారీ చేయడానికి ప్రభుత్వం దిగుమతులను భారీగా తగ్గించాలి. భారత రూపాయి పతనం చమురు, ఎలక్ట్రానిక్ భాగాలు, యంత్రాల దిగుమతి వ్యయాలు పెరగడానికి దారితీస్తుంది. ఇది అధిక దేశీయ ద్రవ్యోల్బణానికి కారణం కావచ్చు.కాబట్టి, భారత రూపాయిని వేగంగా స్థిరీకరించాల్సిన అవసరం ఉంది. ఇది ద్రవ్యోల్బణ నియంత్రణ, ఆర్థిక వృద్ధిని సమతుల్యం చేయడానికి సెంట్రల్

# 'సేవలు - విధేయత' లక్ష్యాలుగా సిఆర్‌పిఎఫ్ దళాల సేవలు

భారత హోమం మంత్రిత్వ శాఖ పరిధిలో విశేష సేవలు అందిస్తున్న కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ లేదా సిఆర్‌పిఎఫ్ దళం 27 జూలై 1939లో ఏర్పడగా, 1949లో పార్లమెంట్‌లో సిఆర్‌పిఎఫ్ చట్టం ద్వారా స్థాపించబడింది. దేశంలో శాంతి భద్రతలు, సంఘ విద్రోహ శక్తులను కట్టడి చేయడం, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరు చేయడంతో పాటు విపత్తు నివారణ లేదా విపత్తుల సమయంలో ఆస్తి, ప్రాణ నష్టాలను తగ్గించడం లాంటి ప్రధాన విధులను అంకిత భావంతో నిర్వహిస్తున్నాయి. సేవలు విధేయత లేదా సర్వీస్ అండ్ లాయల్టీ అనే నినాదంతో ఏర్పడిన సిఆర్‌పిఎఫ్‌లో ప్రస్తుతం 246 బెటాలియన్లు, 293 కార్యనిర్వాహక బెటాలియన్లు, 5 విఐపిల భద్రత బెటాలియన్లు, 15 ఆర్ఎఎఫ్ బెటాలియన్లు, 10 కోబ్రా బెటాలియన్లు, 5 సిగ్నల్ బెటాలియన్లు, ఒక పార్లమెంట్ డ్యూటీ గ్రూపు ఉన్నాయి. వీటికి తోడుగా 43 గ్రూపు సెంటర్లు, 22 శిక్షణ సంస్థలు, 3 సెంట్రల్ వెపన్ స్టోర్స్, 7 అమ్యునిషన్ స్టోర్లు, 100పడకల ఆసుపత్రులు 4, 50పడకల ఆసుపత్రులు 18, ఫీల్ ఆసుపత్రులు 06 ఉన్నాయి. నేడు సిఆర్‌పిఎఫ్ విభాగంలో 3,24,093 మంది వివిధ హోదాలు కలిగిన సిబ్బంది లేదా జవాన్లు ఉన్నారు.



**సిఆర్‌పిఎఫ్ పరాక్రమ దినం:** 09 ఏప్రిల్ 1965న గుజరాత్ సరిహద్దుల్లోని రన్ ఆఫ్ కచ్ ప్రాంతంలోని ఉన్న ఆర్మీకి చెందిన 'సర్దార్ పోస్ట్'ను ఆకస్మికంగా ఆక్రమించేందుకు పాకిస్థానీ ఆర్మీ బ్రిగేడ్ చేసిన ప్రయత్నాలను వెంటనే పసి గట్టిన సిఆర్‌పిఎఫ్‌కు చెందిన కొద్దిమంది జవాన్లు మెరుపు వేగంతో ప్రతి చర్య దాడి చేయడంతో 34 మంది పాక్ జవాన్లు చనిపోగా, మన సిఆర్‌పిఎఫ్ జవాన్లు ఆరుగురు ప్రాణాలు అర్పించి అమరత్వం పొందారు. ఇలా తొలిసారి పాకిస్థానీ జవాన్లు చేసిన ఆకస్మిక దాడిని తిప్పికొట్టిన వీరులుగా మన సిఆర్‌పిఎఫ్ దళాలు చూపిన పరాక్రమానికి గుర్తుగా ప్రతి ఏట 09 ఏప్రిల్‌న దేశవ్యాప్తంగా సిఆర్‌పిఎఫ్ పరాక్రమ లేదా శౌర్య దినం పాటించుట ఆనవాయితీగా మారింది. దేశ భద్రత విషయంలో అంకితభా వం, త్యాగం, తెగువ అరుదైన పరాక్రమాన్ని ప్రదర్శించిన సిఆర్‌పిఎఫ్ దళాలకు కృతజ్ఞతలు తెలియజేయడం, ఆ దళాల కవాతులు నిర్వహించడం, పరాక్రమం చూపిన జవాన్లకు అవార్డులు అందించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

13 డిసెంబరు 2001న పార్లమెంట్‌పై ఉగ్రవాదులు చేసిన దాడిని తిప్పికొట్టిన సిఆర్‌పిఎఫ్ దళాల అత్యంత ధైర్య సాహసాలు, పరాక్రమాలను ప్రస్తుతించడం, అమరులకు నివాళులు అర్పించడం, జవాన్లకు శుభాకాంక్షలు తెలియజేయడం మన కనీస కర్తవ్యం.

ఈ విధులకు తోడు గా ఐరాస కేటాయించిన విధుల్లో భాగంగా శ్రీలంక, హైతీ, కాసావో, లైబేరియా లాంటి దేశాల్లో కూడా విధులను నిర్వహించిన సిఆర్‌పిఎఫ్‌కు ఈ శుభవేళ శుభాకాంక్షలు తెలియజేద్దాం.

**(09 ఏప్రిల్ సిఆర్‌పిఎఫ్ పరాక్రమ దినం సందర్భంగా)**

# రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రైస్ మిల్లర్లు ఆలస్యం, ఇబ్బందులు కల్పించడం సహించం

గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు పునరావృతం కాకుండా చూస్తాం



**ప్రజాపక్షం/నల్లగొండ** : రబీ ధాన్యం కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులకు గురి చేయొద్దని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలుదారులు లేదా రైస్ మిల్లర్లు ఆలస్యం చేయడం, ఇబ్బందులు కల్పించడం సహించేది లేదని స్పష్టం చేశారు. బుధవారం నల్గొండ, కనగల్ మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. అలాగే ఇప్పటికే ప్రారంభమైన కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా నల్గొండ మండలం జి. చెన్నారం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి, అనంతరం కనగల్ మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిస్థితులను సమీక్షించారు.కనగల్ కేంద్రంలో లారీల కొరత ఉన్నట్లు నిర్వాహకులు తెలియజేయడంతో వెంటనే స్పందించిన మంత్రి, సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కనగల్‌లో 6, జి.ఎడవల్లిలో 8 లారీలు ఏర్పాటు చేయాలని సూచిస్తూ, కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ కాకుండా వెంటనే మిల్లులకు తరలించాలని చెప్పారు. ఎండాకాలం కావడంతో ధాన్యంలో తేమ శాతం, తాలు, తరుగు సమస్యలు లేవని పేర్కొన్న మంత్రి, కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, అవసరమైతే రాత్రి సమయంలో లైట్లు ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.మీడియాతో మాట్లాడుతూ మంత్రి తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రారంభమైందని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పౌర సరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. రవాణా, హమాలీలు వంటి సదుపాయాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు పునరావృతం కాకుండా చూస్తామని, రైతులు ధర్నాలు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లాలో ఐకెపి, పిఎసిఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైస్ మిల్లర్ల సమస్యలను ముఖ్యమంత్రి, పౌర సరఫరాల మంత్రితో చర్చించి పరిష్కరిస్తామని అన్నారు. ఐకెపి మహిళా సంఘాల కోసం 30 వేల మెట్రిక్ టన్నుల సామర్థంతో గోదాములు నిర్మించనున్నట్లు చెప్పారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పనిచేయాలని, వారం రోజులపాటు రాత్రి, పగలు కష్టపడి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారి వెంకటేశం, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసిస్తున్న అర్హులైన నిరుపేదలకు తక్షణమే ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పబ్బు వీరస్వామి మాట్లాడుతూ* పట్టణంలోని గుట్ట పరిసర ప్రాంతాల్లో గత ప్రభుత్వ కాలంలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న పేదలకు ఇప్పటికీ స్థలాలపై హక్కులు కల్పించలేదని విమర్శించారు. అటువంటి కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.ఇందిరమ్మ కాలనీలు తదితర గృహ నిర్మాణ పథకాల కింద అర్హులైన వారికి పట్టాలు ఇవ్వాలని, సాగర్ రోడ్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు కూడా న్యాయం చేయాలని అన్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రతి అర్హత కుటుంబానికి ఇల్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం ఆర్‌డీఓ కార్యాలయ అధికారులకు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సీతారాములు, పుట్టమేల సుజాత, కురుపాటి మహేశ్వరి పాల్గొన్నారు.

## తల్లి మందలించిందని ఇంటిపైనుండి దూకి కొడుకు ఆత్మహత్య

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని తల్లి మందలించిందని కొడుకు ఇంటిపై అంతస్తు నుంచి దూకి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుని తల్లి కామునూరి శోభ కుటుంబం బతుకుదేరువు నిమిత్తం దేశముఖి గ్రామానికి వచ్చి అమ్మ బాయ్స్ హాస్టల్ నడుపుకుంటూ ఉండేవారు. చిన్న కొడుకు కామునూరి గోపిశంకర్ వయసు(17) ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎల్బీనగర్ నారాయణ కాలేజీలో జాయిన్ చేసిన కాలేజీకి వెళ్లకుండా దుమ్మాలు మృతుని తల్లి శోభ కాలేజీకి వెళ్ళి మంచిగా చదువుకోవాలని గట్టిగా మందలించింది. కలత చెందిన కొడుకు సోమవారం ఇంట్లో సెకండ్ ఫ్లోర్ నుండి కిందకి దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా వెంటనే వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకువెళ్ళగా మంగళవారం ఉస్మానియాలో చికిత్స పొందుతూ రాత్రి చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## గ్రామపంచాయతీ కాంప్లెక్స్ దుకాణాలు సీజ్



**ప్రజాపక్షం/రామన్నపేట** : స్థానిక పట్టణ కేంద్రంలో పాత బస్టాండ్ ఆవరణలో గల గ్రామపంచాయతీ కాంప్లెక్స్ మడిగలను బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శి , సిబ్బంది సీజ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి సైదిరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, గ్రామ అభివృద్ధి అనేది గ్రామంలో చెల్లించే పన్నుల పైన ఆధారపడి ఉంటుందని తెలిపారు.గత మూడు నాలుగు సంవత్సరాలుగా కాంప్లెక్స్ షాపులకు ఎలాంటి కిరాయిలు చెల్లించకుండా దుకాణదారులు కాలం వెలదీస్తున్నారని,ఇప్పటికీ మూడు,నాలుగు నెలల నుంచి మూడు సార్లు నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని అయినా కూడా దుకాణదారుల నుంచి ఎలాంటి స్పందన లేదని అందువల్లనే సీజ్ చేయాల్సి వచ్చిందని. ఇలా గ్రామపంచాయతీకి కిరాయిలు ఎగవేస్తూ ఉంటే గ్రామపంచాయతీ అభివృద్ధికి , గ్రామ అభివృద్ధి పైన దీని ప్రభావం పడుతుందని తెలియజేశారు. రామన్నపేట ఏరియా ఆసుపత్రి ఆధీనంలో గల కాంప్లెక్స్ కు సంబంధించిన దుకాణదారులు కూడా చాలా కాలం నుంచి బకాయిలు పెండింగ్లో ఉన్నట్టుగా వినికిడి దీనికి సంబంధించి అధికారులు మరి ఏ నిర్ణయం తీసుకుంటారో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

బొలెరోని ఢీకొట్టిన డిసిఎం

ఇద్దరు మృతి.. మరో పది మందికి గాయాలు



**ప్రజాపక్షం/చివ్వెంల** : బొలెరోని వెనుక నుండి అతివేగంగా డిసిఎం ఢీకొట్టని ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో పది మందికి గాయాలైన సంఘటన బుధవారం తెల్లవారుజామున మండల పరిధిలోని వల్లభాపురం శివారు ఏచర్ల ముత్యాలమ్మ గుడి దగ్గర జాతీయ రహదారి 65పై చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా మేళ్ళచెర్వు గ్రామానికి చెందిన జనగ నరసింహారావు ఇంట్లో శుభకార్యం ఉండగా మొక్కులు చెల్లించుకోవడానికి దురాజుపల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవాలయానికి బంధుమిత్రులతో కలిసి సుమారు 20 మంది బొలెరో వాహనం టిఎస్29టి 7150లో వెళ్ళే క్రమంలో మార్గమధ్యలో వల్లభాపురం రెవెన్యూ పరిధిలోని ఏచర్ల ముత్యాలమ్మ గుడి వద్ద మొక్కలు చెల్లించుకొన్న అనంతరం దురాజుపల్లికి బయలుదేరుతుండగా సుమారు 2 గంటల సమయంలో విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఎంపి13జిబి 5716 నంబర్ గల డిసిఎం అజాగ్రత్తగా, అతివేగంతో బొలెరో వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. బొలెరో వాహనం బోల్తాపడగా సుమారు 12 మందికి గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వం జనరల్ ఆసుపత్రికి తరలించారు. కాగా వీరిలో జనగ సతీష్ (25) తండ్రి శీను, జనగ నరసింహారావు (37) తండ్రి చంద్రయ్యలను మెరుగైన చికిత్సం నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా వారు చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

**రోడ్డు ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పి**

మంగళవారం రాత్రి సమయంలో చివ్వెంల మండల పరిధి జాతీయ రహదారి 65పై వల్లభాపురం గ్రామ శివారులో ఏచర్ల ముత్యాలమ్మ గుడి వద్ద జరిగిన డిసిఎం, టాటా ఎసి వాహనాల రోడ్డు ప్రమాద ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పి కె నరసింహ పరిశీలించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్న కుమార్, రూరల్ సిఐ రాజశేఖర్, స్థానిక ఎస్ఐ రత్నం, సిబ్బంది పాల్గొన్నారు.




## రైతులకు సాగునీరందించాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్** : బునాదిగాని కాలువ పనులు పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని మోటకొండూర్ మండల సిపిఐ కార్యదర్శి గాదగాని మానిక్యం అన్నారు.ఆయన బుదవారం మోటకొండూర్ మండలంలోని కొండాపురంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలపై మాట్లాడుతూ కాటే పల్లి, నాంచారి పేట, కదిరేణి గూడెం, కొండాపురం, ఆత్మకూరు నుండి వెళ్లే భూనాదిగాని కాలువను తక్షణమే పూర్తిచేసి వేల ఎకరాల భూమి సాగు చేసుకోవడానికి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పశువుల నరసింహ,మంచాల రాధమ్మ,మంచాల పద్మ,ఎండి పాషా, మంచాల మాధవి, సంచారం మల్లారెడ్డి, మంచాల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**ప్రజాపక్షం/సూర్యాపేట :** జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ నిబంధనల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ (టిజిసిఇఏ) నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయాలని, అర్హతలు ఉన్నవాటికి సకాలంలో అనుమతులు మంజూరు చేయాలన్నారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహించినచో వాటిని మూసివేయాలన్నారు. నవీకరించబడిన రికార్డులు, వైద్య బృందాలచే క్రమమైన తనిఖీలు, అమలు కోసం పోలీసుల సమన్వయంతో నిర్వహించాలన్నారు. తనిఖీ చేసిన 10 రోజుల్లోగా నిబంధనలను పాటించని ఆసుపత్రులను సీల్ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పిసిపిఎన్‌డిటి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. అన్ని రికార్డులను నవీకరించాలని అన్ని అబార్షన్ ఆడిట్ చేయాలని, అబార్షన్ జరుగు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ మాట్లాడుతూ జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటి నుండి 23 ప్రొవిజనల్, 28 పర్మినెంట్ అనుమతులు ఇచ్చామని, 31 ఎస్టాబ్లిష్మెంట్స్ తిరస్కరించామని, అర్హతలేని వైద్యుల స్కానింగ్ సెంటర్ మూసివేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రవీందర్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ శ్రావణ్ కుమార్, వైద్యులు ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, ఆనంద్, డిడబ్ల్యుఓ నర్సింహారావు, డిఈఓ అశోక్, డిప్యూటి డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, మాధవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేటను పార్లమెంట్ నియోజకవర్గంగా...

నేరేడుచర్లను అసెంబ్లీ నియోజక వర్గంగా చేయాలి

సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు ధనుంజయ నాయుడు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న నియోజక వర్గ పునర్విభజనలో భాగంగా సూర్యాపేటను పార్లమెంట్ నియోజక వర్గంగా, నేరేడుచర్లను అసెంబ్లీ నియోజక వర్గంగా ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం బొమ్మగాని ధర్మబిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంతో పోరాట చరిత్రతోపాటు సాంస్కృతికంగా తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేకత కలిగిన సూర్యాపేటను పార్లమెంట్ నియోజక వర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. నియోజక వర్గం అయ్యేందుకు అన్ని అర్హతలు కలిగిన నేరేడుచర్లను అసెంబ్లీ నియోజక వర్గంగా ఏర్పాటు చేసి ఆ ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఎన్నో దశాబ్దాల తర్వాత నియోజక వర్గాల పునర్విభజన జరుగుతుందని ఇప్పుడు నియోజక వర్గాలుగా ఏర్పడకపోతే మరో మూడు దశాబ్దాల పాటు ఈ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గాలుగా ఉన్నాయని అందువల్ల సూర్యాపేటను కూడా పార్లమెంట్ నియోజక వర్గంగా ఏర్పాటు చేయాలని ప్రస్తుతం మున్సిపాలిటిగా ఉన్న నేరేడుచర్లను నియోజక వర్గ కేంద్రంగా ఏర్పాటు చేసి పాలకవీడు, గరిడేపల్లి మండలాలతో కలిపి నేరేడుచర్లను నియోజక వర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. సిపిఐ సూర్యాపేట పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, బిసి హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు రేగట్టె లింగయ్య, ఎండి గౌస్ పాషా పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి


ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి

ఆర్టిజన్ కార్మికుల సమ్మెను ప్రభుత్వం పరిష్కరించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ :** రాష్ట్ర వ్యాప్తంగా నేటినుండి ప్రారంభమైన ఆర్టిజన్ కార్మికుల సమ్మెను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి విరమింప చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండలోని విద్యుత్ కార్యాలయం ముందు నిర్వహించిన సమ్మె శిబిరంలో పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలుపుతూ ఆయన మాట్లాడారు. గత కొన్ని రోజులుగా కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నప్పటికి ప్రభుత్వం స్పందించి చర్చలు జరుపకపోవడం విచారకరమని అన్నారు. ఏపిఎస్ఈబీ నిబంధనలు అమలు చేయాలని , ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రంలో విద్యుత్ సరఫరాపై ప్రతికూల ప్రభావం పడే పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఒకే సంస్థలో పనిచేసే కార్మికులకు ఒకే విధమైన నిబంధనలు అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి , సీఐటీయూ జిల్లా కార్యదర్శి సలీం, జౌటర్ రవీందర్ , దండంపల్లి సత్తయ్య, టీవీ ఏఈ జెఏసి జిల్లా చైర్మన్ గిట్టబోయిన లింగస్వామి, జిల్లా నాయకులు గుండ లింగారెడ్డి, పెరిక శేఖర్ , వేణుగోపాల్‌రెడ్డి, పెరుమళ్ళ మురళి, అద్దంకి వెంకన్న, లతీఫ్ , విజయ్, ఉమాదేవి, నాగమణి, రమ్య , సతీష్ ,ప్రవీన్ , రమేష్ , నర్సింహ్మా, అయాజ్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ పదవుల ఎన్నికలకు ఒక్కొక్క నామినేషన్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ బార్ అసోసియేసణ్ ఎన్నికలకుగాను వివిధ పదవులకు ఆఖరు రోజు గురువారం నామినేషన్లు ఆయా పదవులకు ఒక్కొక్కరే పోటీకి దిగడంతో కార్యవర్గం ఏకగ్రీవం కానుంది. అసోసియేషన్‌లో సుమారు 167 మంది న్యాయవాదులు సభ్యులుగా ఉన్నారు. అధ్యక్షులు గౌరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా జంగిలి ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఇసరం కరుణాకర్, రెండో జాయింట్ సెక్రటరీగా కొంక వెంకన్న, రాయరపు భాస్కర్, కోశాధికారి రెడ్డిపల్లి సైదులు, మహిళా ప్రతినిధి బి.జ్యోతి, క్రీడల కార్యదర్శి భూక్యా రమేష్, గ్రంథాలయ కార్యదర్శి రాయారపు భాస్కర్, కందిళ్ల వెంకట్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుల కోసం పెండ్యాల నరసింహారావు, సకినాల వేలాద్రి, గాదె చంద్రశేఖర్‌రెడ్డి, జెయిని సుష్మిత, బంటు మహేష్, బొంగరాల నాగరాజు, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించే అధికారులు పుట్లూరి పుల్లారెడ్డి, గొడ్డటి సాయికుమార్‌యాదవ్, మన్నెం కామేశ్వర్‌రెడ్డి కోసం నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. మహిళా న్యాయవాదులు గణనీయంగా ఉన్న మహిళా ఉపాధ్యక్ష, సంయుక్త కార్యదర్శి పదవులకు నామినేషన్ వేయకపోవడం గమనార్హం.

## డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా గోడ పత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/దేవరకొండ:** డా. బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళాకు సంబంధించిన గోడ పత్రికను బుధవారం దేవరకొండ లోని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రి కళాశాల (అటానమస్)లో ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమావత్ రవి, కో ఆర్డినేటర్ డా. మకట్‌లాల్‌తో కలిసి ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. అర్హత కలిగిన విద్యార్థులందరూ ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ప్రిన్సిపాల్ రవి సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు

ఎమ్మెల్సీ, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్టీ నిధి సేకరణ కార్యక్రమం శివన్నగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు సాగిస్తున్న సిపిఐని బడుగు, బలహీన వర్గాల ప్రజలే కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం, పేద ప్రజలకు కూడు, గూడు, నీడ కల్పించడం కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ బుర్ర శేఖర్, బొల్లం యాదయ్య, అయితగోని వెంకటయ్య, ఎన్. కొమురయ్య, జి. శ్రీను, జంగయ్య, జి. రాధమ్మ, ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదులకు తలొగ్గిన మోదీ : శ్రీనివాసరావు




**ప్రజాపక్షం/కోదాడ:** భారతదేశ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యము చేస్తూ సామ్రాజ్యవాద చేతిలో కీలుబొమ్మగా మారిన దేశ ప్రధాని నరేంద్రమోడి తక్షణమే రాజీనామ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కమిటి పిలుపుమేరకు ఇంటింటా సిపిఐ కార్యక్రమంలో భాగంగా బుధవారం బాలాజీనగర్, రామ్మూర్తినగర్, బాబునగర్, వెంకటేశ్వరనగర్‌లలో పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటా సిపిఐ గడపగడపకు సిపిఐ వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందడంలేదని అన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలతో రైతాంగానికి పేద ప్రజలకు కార్మికులకు తీరని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్‌కె లతీఫ్, లింగయ్య, రహమాన్, మోసిన్, గోపినాయక్ పాల్గొన్నారు

## అమరుల త్యాగాలను మరవొద్దు- బంటు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అమరవీరుల త్యాగాల వల్ల సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేటికీ వారి ఆశయాలు నెరవేరలేదని త్యాగాలను విస్మరిస్తే చరిత్ర క్షమించదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఇంటింటికి సీపీఐ అనే నినాదంతో బుధవారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, గ్రామ కార్యదర్శి గువ్వల వెంకటయ్య, దేవరకొండ చంద్రమౌళి, చిలుకల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికీ సిపిఐ




**ప్రజాపక్షం/డిండి:** ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి పార్టీ శ్రేణులకు తెలిపారు. బుధవారం డిండి మండల కేంద్రంలోని సిపిఐ ప్రజా భవన్‌లో జరిగిన మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి రాష్ట్ర పార్టీ ఇంటింటికి సిపిఐ అనే నినాదంతో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ పార్టీని గ్రామాల్లో పటిష్టం చేయాలని సూచించారు. మండల సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనోద్దీన్, సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరాకనకాచారి, సహాయ కార్యదర్శి శైలేష్, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు వినయ్‌కుమార్, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శులు చక్రి పాల్గొన్నారు.

# మూసీలోకి చుక్క మురుగు నీరు చేరొద్దు

జలమండలి ఎండి అశోక్‌రెడ్డి ఆదేశం



**ప్రజాపక్షం/సిటీబ్యూరో :** ప్రతి మురుగునీటి చుక్క శుద్ధి కావాలి.. ఎట్టి పరిస్థితుల్లోనూ శుద్ధి చేయని మురుగు నీరు మూసీలోకి చేరకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.. మురుగు నీటి శుద్ధి విషయంలో ఖచ్చితమైన మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని జలమండలి ఎండి అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెయిన్ వాటర్ డ్రెయిన్‌లో మురుగు కలవకుండా ట్రంక్ మెయిన్ల అభివృద్ధిపై జలమండలి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో సంయుక్త కార్యాచరణలో భాగంగా బుధవారం కమిషనరేట్ పరిధిలో జలమండలి ఎండి అశోక్‌రెడ్డి, సిఎంసి కమిషనర్ సృజన, జోనల్ కమిషనర్ హేమంత్ కలిసి పర్యటించారు. దుర్గంచెరువు నుంచి ఇబ్రహీం చెరువు వరకు ఉన్న ఏ చెరువులోనూ మురుగు చేరకుండా చెరువుల పరిరక్షణ చర్యలో భాగంగా.. మల్కం చెరువు నుంచి నెక్నంపూర్ వరకు బాక్స్ డ్రైన్, సీవరేజ్ ట్రంక్ మెయిన్‌ల విస్తరణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో చిత్రపురి కాలనీ ఎస్‌టిపి, ఖాజా కుంటా ఎస్‌టిపి, నానక్‌రామ్‌గూడా ఎస్‌టిపి, నెక్నాంపూర్‌లోని ఇబ్రహీం చెరువు వరకు చేపట్టాల్సిన పనులను అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు పలు కీలక ప్రదేశాలను సందర్శించి, ప్రస్తుత మురుగు ప్రవాహ పరిస్థితులు, వాననీటి కాల్వల స్థితి, ట్రంక్ మెయిన్ల నిర్మాణ పనుల సాధ్యాసాధ్యాలు వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జలమండలి ఎండి అశోక్ రెడ్డి మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలోని అన్ని సీవరేజ్ లైన్లను సర్వే చేసి, ఎక్కడెక్కడి నుంచి మురుగు వాననీటి కాల్వల్లోకి చేరుతుందో మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో ట్రంక్ మెయిన్ల నిర్మాణాన్ని ప్రాధాన్యంగా తీసుకుని ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అన్ని సీవరేజ్ ప్రవాహాలను సమగ్రంగా ఎస్‌టిపిలకు మళ్లించాలని స్పష్టం చేశారు. మొత్తం మురుగు నీటిని ట్రంక్ మెయిన్ల ద్వారా సమీప మురుగు శుద్ధి కేంద్రాలకు తరలించి, అక్కడ పూర్తిగా శుద్ధి చేసిన తరువాత మాత్రమే మూసీ నదిలోకి విడుదల చేయాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ సామర్థ్యాన్ని పెంచడం, సీవరేజ్, వర్షపు నీటి కాల్వలను పూర్తిగా వేరు చేయడం, ట్రంక్ మెయిన్లకు అనుసంధానమైన నెట్ వర్క్‌ను ఆధునీకరించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట కొత్త పైపులైన్లు ఏర్పాటు చేయడం, పాత లైన్లను మార్పులు చేయడం, కాల్వల్లో ఎక్కడైనా మురుగు ప్రవాహం కలిసే పరిస్థితులు లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని దీనికోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పర్యటనలో జలమండలి ప్రాజెక్టు సీజీఎంలు పద్మజ, సుజాత, సిఎంసి చీఫ్ ఇంజినీర్ శ్రీలక్ష్మి, ఇరిగేషన్ ఇఇ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సి-సెక్షన్ శాతాన్ని తగ్గించడమే లక్ష్యం

15లక్షల మందికి వైద్య సేవలు : మంత్రి దామోదర రాజనర్సింహ్మా




**ప్రజాపక్షం / సిటీ బ్యూరో :** ప్రతి మహిళ, తల్లి సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా తెలిపారు. 'ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక' 99రోజుల కార్యాచరణలో భాగంగా సికింద్రాబాద్‌లోని బోయగూడ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృత్వం గొప్ప వరమని, ప్రతి గర్భిణి ఆరోగ్యంగా ప్రసవం జరిగేలా చూడాలని వైద్యాధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో ఉన్న సిసెక్షన్ శాతాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వైద్య విభాగంలో ఎక్కువగా మహిళలే ఉన్నారని, ఇటీవల జరిగిన వైద్యుల నియామకాల్లో పెద్ద సంఖ్యలో మహిళలే ఎంపిక కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు పిహెచ్‌సిలలో 740 వైద్య శిబిరాలు నిర్వహించి దాదాపు 15లక్షల మందికి వైద్య సేవలు అందించామన్నారు. గ్రామ స్థాయిలో 65వేలకు పైగా హెల్త్ క్యాంప్‌లు నిర్వహించి 1.80లక్షల యాంటినేటల్ చెకప్‌లు చేయడం జరిగిందన్నారు. 1.64లక్షల మందికి అనీమియా స్క్రీనింగ్ చేసి ఐఎఫ్ఏ మాత్రలు అందించామన్నారు. ప్రతి గర్భిణికి హెచ్ఐవి, సిఫిలిస్, హెపటైటిస్, టిబి పరీక్షలు నిర్వహిస్తూ హైరిస్క్ గర్భధారణలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మంత్రి చెప్పారు. గర్భిణి స్త్రీల పోషణ, గర్భధారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, మందుల వినియోగం తదితర అంశాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిష్టినా చోంగ్తూ, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రాంచంద్రన్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సంగీత సత్యనారాయణ, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్.రవీంద్ర నాయక్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్.నరేంద్ర, ఇతర రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలో సమతా క్యాంటీన్ ప్రారంభం

ట్రాన్స్ జెండర్లకు చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం / సిటీ బ్యూరో :** 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99' కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ కలక్టరేట్ ఆవరణంలో గురువారం జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ 'సమతా క్యాంటీన్' ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం క్యాంటీన్‌తో పాటు పరిసరాలను పరిశీలించి సంబంధిత ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. సమతా క్యాంటీన్ ప్రారంభంతో పాటు ట్రాన్స్ జెండర్లకు ఆర్థిక పునరావాస పథకం చెక్కులను, దివ్యాంగులకు వీల్ చైర్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేస్తారన్నారు . ఈ కార్యక్రమంలో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారి, ఏడి రాజేందర్, పరిపాలనాధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గోర్ భాషను ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చాలి

కేంద్రానికి రాష్ట్రీయ గోర్ సేన డిమాండ్



**ప్రజాపక్షం / హిమాయత్‌నగర్ :** బంజారా (గోర్) భాషను రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చాలని రాష్ట్రీయ గోర్ సేన రాష్ట్ర అధ్యక్షులు ధనవత్ రామ్‌దాసు నాయక్ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవా రం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గోర్ బం జారా సమస్యల పరిష్కారానికి కేంద్రం ప్రత్యేక పాలసీని రూపొందించాలని కోరారు. కర్ణాటక తండా అభివృద్ధి సంస్థ తరహాలో 'కేంద్ర తండా అభివృద్ధి సంస్థ'ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయస్థాయిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ జయంతి నాడు సాధారణ సెలవుగా ప్రకటించాలని కోరారు. సమావేశంలో సేన వికారాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి నవీన్ రాథోడ్, బాలు పాల్గొన్నారు.

## ఈసోఫాగస్ ఇండియా ఎడిషన్ రెండు రోజుల పాటు నిర్వహణ




**ప్రజాపక్షం/బంజారాహిల్స్:** భారతదేశంలో మొట్టమొదటిసారి బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఏప్రిల్ 10 నుంచి 11 వరకు ది వెస్టిన్ హోటల్, హైటెక్ సిటీ లో ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ డిసీజెస్ ఆఫ్ ది ఈసోఫాగస్ ఇండియా ఎడిషన్ 2026ను నిర్వహిస్తోంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ఏడు దేశాలకు చెందిన అంతర్జాతీయ అధ్యాపకులతో పాటు ప్రముఖ భారతీయ నిపుణులు పాల్గొని అన్నవాహిక క్యాన్సర్ చికిత్స, పరిశోధనలో అత్యాధునిక పురోగతులను వివరిస్తారు. ఈ సందర్భంగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సీఎండీ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, వైద్యం అనేది కేవలం ఒక శాస్త్రం మాత్రమే కాదని.. అది ఒక నిబద్ధత అన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ విజ్ఞానాన్ని మన ప్రజలకు అందించాలన్న మా నిబద్ధతకు ఈ కార్యక్రమం నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## 'డెస్టినేషన్ త్రిపుర' రోడ్‌షో

**ప్రజాపక్షం/సికింద్రాబాద్:** త్రిపుర రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించే లక్ష్యంతో త్వరలో నిర్వహించనున్న 'డెస్టినేషన్ త్రిపుర బిజినెస్ మీట్ 2026'కు సన్నాహకంగా బేగంపేట్‌లోని వివంతా బై తాజ్ హోటల్లో ఇన్వెస్టర్స్ రోడ్‌షో నిర్వహించారు. త్రిపుర ప్రభుత్వ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ రోడ్‌షోలో పలు కీలక రంగాల్లో ఉన్న అవకాశాలను ఆ రాష్ట్ర ఉన్నతాధికారులు వివరించారు. అగర్తలాలో మే 14, 15వ తేదీలలో ప్రధాన బిజినెస్ కాన్‌క్లేవ్ జరగనుంది. ఐటీ, పర్యాటక, తయారీ తదితర రంగాల్లోని అపార అవకాశాలను వివరిస్తూ దక్షిణ భారత పెట్టుబడిదారులను త్రిపుర ఆహ్వానించింది. ఈ సందర్భంగా పలు కీలక సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదిరాయి.




# నల్లాలకు అమర్చిన మోటార్లు స్వాధీనం



**ప్రజాపక్షం/సిటీబ్యూరో:** వేసవి నేతపథ్యంలో నల్లాలకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని లాగేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే క్యూర్ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో నల్లాలకు అక్రమంగా మోటార్లు అమర్చి నల్లా నీటిని పొందుతున్న వారిని గుర్తించి మోటార్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. జిహెచ్ఎంసితో పాటు ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరించిన హైదరాబాద్ మహానగరానికి జలమండలి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాల నుంచి పైపులైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్న క్రమంలో కొందరు అక్రమార్కులు ఇతరులకు నీరు అందకుండా చేస్తున్న చర్యలను జలమండలి విజిలెన్స్ అధికారులు అడ్డుకుంటున్నారు. ఈ క్రమంలోనే బుధవారం ఓ అండ్ ఎం డివిజన్ నంబర్6, ఎస్ఆర్‌నగర్ పరిధిలోని ఎస్ఆర్‌టి కాలనీలో నల్లాలకు మోటార్లు బిగిస్తున్నారని స్థానికులు జలమండలి విజిలెన్సు అధికారులకు అందించిన సమాచారం మేరకు స్పందించిన అధికారులు నీటి సరఫరా సమయంలో సంబంధిత ప్రాంతాల్లో పర్యటించి పైపులైనుకు అక్రమంగా బిగించిన 7 మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చే స్తారు. రెండో సారి మోటార్లు బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తారు. కా వున వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది.ఒక వేళ తక్కువ ప్రెజర్‌తో నీరు సరఫరా అయినా.. లేదంటే నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. తమకు దగ్గర్లోని సంబంధిత మేనేజర్, డిజిఎం, జిఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నెం: 155313కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని... వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని జలమండలి అధికారులు పేర్కొన్నారు.

# ఆర్టిజన్ కార్మికుల సమ్మె

క్రమంగా విద్యుత్ సరఫరాపై ప్రభావం?

ఎస్మా ప్రయోగించినా డోంట్‌కేర్?



**ప్రజాపక్షం/సిటీబ్యూరో:** సమస్యల పరిష్కారంలో భాగంగా సీఎల్, టీజీ ఎస్పీడీసీఎల్‌లలో ఆర్టిజన్ కార్మికుల సమ్మె సైరన్ మోగించారు. ప్రభుత్వం స్పందించక పోవడంతో బుధవారం నుంచి వారు సమ్మె బాటపట్టారు. అన్ని యూనియన్లు మద్దతు తెలపడంతో 90శాతం ఆర్టిజియన్లు విధులను బహిష్కరించారు. హైదరాబాద్ పరిధిలో ఆరు వేలకు పైగా ఆర్టిజన్లు సమ్మెలో పాల్గొన్నారు. సబ్‌స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న వారితో పాటు కార్యాలయాల్లో, సీబీడీ, లైన్స్‌లో పని చేస్తున్న వారు కూడా విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. మొదటి రోజు సాయంత్రం వరకు ప్రభుత్వం వైపు నుంచి చర్చల ఊసులేకపోవడం, యాజమాన్యం కూడా బుధవారం సాయంత్రం వరకు స్పందించకపోవడంతో సమ్మె మరిన్ని రోజులు కొనసాగేలా ఉంది. ఆర్టిజన్ల సమ్మెను నిలువరించేందుకు ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికి ఆర్టిజన్లు డోంట్‌కేర్ అంటూ సమ్మె సైరన్ మోగించారు. సమ్మె ప్రభావం రెండు, మూడు రోజులు లేకపోయినా.. క్రమంగా నిర్వహణ కష్టమేనని విద్యుత్ అధికారులు అంతర్గతంగా ఆందోళన చెందుతున్నారు.విద్యుత్తు సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్న ప్రధాన డిమాండ్‌తో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చే పది సర్కిళ్లలో ఆరువేలకు పైగా ఆర్టిజన్లు సమ్మె బాట పట్టారు. ఆర్టిజన్లు స్వచ్ఛందంగా సమ్మెలోకి వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 400లకు పైగా విద్యుత్ సబ్ స్టేషన్లలో పని చేస్తున్న కార్మికులు విధులు బహిష్కరించారు. 2016 నుంచి సబ్ స్టేషన్ల నిర్వాహణ కోసం కార్మికుల నియామకాలు లేక పోవడం, కొత్తగా నిర్మించిన సబ్ స్టేషన్లకు ఉన్న వారితోనే సర్దుబాటు చేయడంతో అరకొరగా ఉన్న వారు సైతం సమ్మెకు వెళ్లడంతో ఇబ్బందులు ఆరంభమయ్యాయి. తాత్కాలికంగా ఉన్న లైన్ మెన్లలో ఒక్కొక్క సబ్‌స్టేషన్‌కు ఒకరి చొప్పున కేటాయించడం జరిగింది. ఒకరే 24 గంటల డ్యూటీ చేయాలంటే తలకు మించిన భారం అవుతుంది. వారితో ఒకటి రెండు రోజులు సర్దుబాటు చేసుకున్నా.. ఆ తర్వాత కష్టం అవుతుందని విద్యుత్ అధికారులు భావిస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సర్కిల్, డివిజన్ కార్యాలయాల ఎదుట దీక్షలకు దిగారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఉత్తర డిస్కం, దక్షిణ డిస్కంలో పనిచేసే కార్మికులు ఎక్కడికక్కడ ఆందోళనలకు దిగారు. 9 కార్మిక సం ఘాలు ఏకమై జేఏసీగా ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఇతర కార్మిక సంఘాలు, ఇంజినీర్ల సంఘాలు సమ్మెకు మద్దతు ప్రకటించాయి. ఇదిలాఉండగా... విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు, పలు కార్యాలయాల్లో సైతం సేవలకు ఆటంకం ఏర్పడింది. విద్యుత్తు సౌధ, ఉత్తర డిస్కం, దక్షిణ డిస్కం కార్యాలయాల్లో పనిచేసే ఆర్టిజన్లు విధులను బహిష్కరించి దీక్షలకు దిగారు. ఇక సబ్‌స్టేషన్ ఆపరేటర్లు, సబ్‌స్టేషన్ల నిర్వహణ చూసే కార్మికులు, క్షేత్రస్థాయిలో మరమ్మతులు చేసే ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్వోసీ) కార్మికులు, సిబ్బంది సైతం విధులు బహిష్కరించారు. డిస్కంలు, విద్యుత్తు సౌధ కార్యాలయాల్లోని కంప్యూటర్ ఆపరేటర్లు సమ్మెలో ఉన్నారు. సమ్మెను అడ్డుకునేందుకు ఎస్మా ప్రయోగించినా కార్మికులు భయపడటం లేదు. విద్యుత్తు సంస్థల్లో ఆరు నెలల పాటు సమ్మెలను నిషేదించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు దక్షిణ డిస్కం సీఎండీ జితేష్ వీ పాటిల్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ ఉత్తర్వులపై ఆర్టిజన్ జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్తు సంస్థల్లో క్షేత్రస్థాయి ఉద్యోగులంటే ఆర్టిజన్లే. విద్యుత్తు ఉత్పత్తి, సరఫరాలో వీరే అత్యంత కీలకం. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్లో ఏ డీటీఆర్ బంద్ చేస్తే ఎక్కడ విద్యుత్ ఆగుతుందనే విషయాలు ఆర్టిజన్లకు తప్ప లైన్ మెన్‌లకు, లైన్ ఇన్‌స్పెక్టర్లకు తెలిసే అవకాశాలు లేవు. ఎక్కడైనా విద్యుత్ అంతరాయాలు జరిగితే ఎల్సీ కోసం ఏడీటీఆర్ బంద్ చేయాలో ఆర్టిజన్లకు మాత్రమే తెలుసు. ఈ పరిస్థితుల్లో ఆర్టిజన్ల లేకుండా సాహసం చేయాలంటే ఒకటికి రెండు సార్లు పరిస్థితిని సమీక్షించుకోవాల్సి ఉంటుంది. జనరేటింగ్ స్టేషన్లు మొదలుకుని, సబ్‌స్టేషన్ల వరకు కార్మికులంతా సమ్మెకు వెళ్లడంతో విద్యుత్తు వ్యవస్థ అస్తవ్యస్థంగా మారుతుందని, గ్రిడ్ కుప్పకూలే ప్రమాదం పొంచి ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# వెలుగుమట్లలో కూల్చిన చోటే ఇండ్లు కట్టించాలి

- బాధితులకు రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి
- వెంటనే అక్రమ కేసులన్నీ ఎత్తివేయాలి
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజాధర్నా డిమాండ్



**ప్రజాపక్షం/కవాడీగూడ:** ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో గత నెల కూల్చిన చోటనే అందరికీ ప్రభుత్వమే ఉచితంగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాధర్నా డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య అధ్యక్షతన వెలుగుమట్ల బాధితులు, కేసులు నమోదై జైలుకు వెళ్లిన దాదాపు 300 మంది బాధితులు ధర్నాలో పాల్గొని తమ డిమాండ్‌ను స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వం ధర్నాకి అనుమతి ఇచ్చినప్పటికీ ఖమ్మంలో పోలీసులు అర్ధరాత్రి దాకా బాధితులను అరెస్టు చేసి హైదరాబాద్ బయలుదేరకుండా అనేక ఆటంకాలు కలిగించారని వాపోయారు. వెలుగుమట్ల బాధితులు ఎవరు వెళ్లరాదంటూ ప్రభుత్వం కొంత మందిని అక్రమంగా అరెస్టు చేసిందని.. అయినప్పటికీ పెద్ద సంఖ్యలోనే హైదరాబాద్ చేరుకుని ధర్నాలు పాల్గొంటున్నామని తెలిపారు. కూల్చిన చోటే అందరికీ ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జెవి చలపతిరావు మాట్లాడుతూ వెలుగుమట్లలో కొంతమందికి ఇండ్లు కట్టించి సమస్య అయిపోయిందని చేతులు దులుపుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించడం అన్యాయమైందని మండిపడ్డారు. కేవలం 400 మందికి ఇండ్లు కట్టించి మిగతా 700 మందికి మొండి చెయ్యి చూపించడం దారుణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 61 ఎకరాల మేరకు ఉన్న భూమిలో పేదలు ఇండ్లను నిర్మించుకుంటే ప్రభుత్వం వారిపై దమనకాండ ప్రదర్శించి కూల్చివేయడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. పేదల భూములు పేదలకు దక్కేంతవరకు ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాధితులకు రూ.10 లక్షల నష్టపరిహారంతో పాటు ఉద్యమంలో పాల్గొన్న వా రిపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వెలుగుమట్లలో పేదలందరికీ నివాస గృహాన్ని కల్పించడం కోసం జరుగుతున్న ఈ పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు మద్దతు తెలపాలని కోరారు. ధర్నాలో సిపిఐ రాష్ట్ర నాయకులు బోస్, సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకుడు బండారు రవి కుమార్, సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి, ఎంసిపిఐ యు రాష్ట్ర నాయకులు వరి కుప్పల వెంకటన్న, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాజా రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గం సభ్యులు ఎస్.వెంకటేశ్వరరావు, ఆవూరినూరి మధు, గోవర్ధన్, వి.సంధ్య, జి.ఝాన్సీ, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జతిన్ కుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## పేదల సంక్షేమ బడ్జెట్ : అద్దంకి

**ప్రజాపక్షం/చిక్కడపల్లి:** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ మానవ కోణంలో పేదల సంక్షేమం కోసం ఆవిష్కరించడం జరిగిందని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. ఈ మేరకు తెలంగాణ బడ్జెట్ 2026–27 భవిష్యత్తు ఆకాంక్షలు అనే అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అద్దంకి దయాకర్ పాల్గొని ప్రసంగించారు. పదేండ్లు అధికారంలో ఉండి ప్రతిపక్షంలో కూర్చున్న టిఆర్ఎస్.. రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉండి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిలకు ప్రజల ఆకాంక్షాలు, అవసరాలు తెలుసునని తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వాలని అద్దంకి దయాకర్ కోరారు. కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా సిపిఎం నేత జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ, విద్యా, వైద్యంపై ప్రభుత్వం సరైన బడ్జెట్ కేటాయించలేదన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ విసి ప్రొఫెసర్ కె.సీతారామారావు మాట్లాడుతూ, పనితీరును బట్టి ఆయా ప్రభుత్వ శాఖలకు నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. అప్పుచేసి పప్పుకూడులా ప్రభుత్వ వైఖరి ఉందన్నారు నగర కేంద్రీకృత పాలన కాకుండా రాష్ట్రంలో పలు ప్రధాన పట్టణాల అభివృద్ధి కేంద్రంగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలన్నారు. ప్రభుత్వానికి ప్రస్తుతం టైం తక్కువ.. ప్రజల ఆకాంక్షలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రాష్ట్ర బడ్జెట్ లోటు బడ్జెట్‌గా ఉందన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టవద్దన్నారు. రౌండ్ టేబుల్ సమావేశాన్ని డాక్టర్ ఎర్రోజ్ శ్రీనివాస్, హెచ్.రవీందర్ సమన్వయం చేశారు.

## ప్రభుత్వ టెండర్లలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

ధర్నా చౌక్ వద్ద బిసి కాంట్రాక్టర్ల గర్జన



**ప్రజాపక్షం/కవాడీగూడ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి కాంట్రాక్టర్లందరికీ ప్రభుత్వ పనుల టెండర్లలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ బిసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న సహకారంతో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సుంకరి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటి సాయికిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. ఎన్నికల సందర్భంగా పార్టీ తరపున ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారని మండిపడ్డారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి టెండర్ నోటీసులో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిసిలు ఆర్థికంగా ఎదిగితే తమ ఆధిపత్యానికి గండి పడుతుందనే కుట్రతోనే ప్రభుత్వం కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. బిసిల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదని, తక్షణమే జిఓ విడుదల చేయకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎస్.భాస్కరరావు, ట్రెజరర్ గాజుల భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ పట్నం శ్రీశైలం, అడ్వైజర్ ఆర్.హనుమాన్‌సాగర్ తదితరులు మాట్లాడుతూ బిసి కాంట్రాక్టర్ల న్యాయమైన పోరాటానికి ప్రభుత్వం దిగిరావాలని, లేనిపక్షంలో సచివాలయ ముట్టడికి కూడా వెనుకాడబోమని తేల్చిచెప్పారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు సత్కారం




**ప్రజాపక్షం/ఖైరతాబాద్:** ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా పరీక్షలో అత్యుత్తమ ర్యాంకులు, మార్కులు సాధించిన విద్యార్థులను ఐసిఎంఎఐ హైదరాబాద్ చాప్టర్ ఘనంగా సత్కరించింది. ఖైరతాబాద్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్‌లో డిసెంబర్ 2025 బ్యాచ్‌కు చెందిన నూతన కాస్ట్ అకౌంటెంట్ల కోసం ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ముగింపు సమావేశంలో ఈ అవార్డులు ప్రధానం చేశారు. ముఖ్యఅతిథిగా బిహెచ్ఇఎల్ జిఎం(ఎఫ్ అండ్ ఎ) సిఎంఎ పీవీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, వృత్తిపరమైన నైపుణ్యం, పరిశ్రమల అంచనాలు, ప్రస్తుత డైనమిక్ వ్యాపార వాతావరణంలో కాస్ట్ అకౌంటెంట్లకు మారుతున్న పాత్ర గురించి విలువైన సూచనలు చేశారు. కార్యక్రమంలో ఐసిఎంఎఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ సీఎంఏ ఖాజా జలాల్ ఉద్దీన్, ఐసిఎంఎఐ హైదరాబాద్ చాప్టర్ సెక్రటరీ సీఎంఏ కీర్తి గుప్త, మాజీ చైర్‌పర్సన్ సీఎంఏ హిమ విద్య ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ టీవీకి 33 స్టేట్ అక్రిడిటేషన్లు ఇవ్వాలి

తెలంగాణ కేబుల్ టీవీ జెఎసి డిమాండ్

**ప్రజాపక్షం / హిమాయత్‌నగర్ :** ప్రతి కేబులు టీవీకి 33 రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్లు ఇవ్వాలని తెలంగాణ కేబుల్ టీవీ జెఎసి డిమాండ్ చేసింది. నెట్‌వర్క్ ఉన్న ప్రతి జిల్లాలో ఆరు కార్డులకు అవకాశం కల్పించాలని కోరింది. బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జెఎసి ప్రతినిధులు బి.నరసింహచారి, బరిగెల శివ, యాసిఫ్ పాషా, పొద్దుల వెంకట్, రాచర్ల గోపి మాట్లాడారు. కేబుల్ టీవీలకు ప్రభుత్వం తరపున ప్రకటనలివ్వాలని, జిల్లాల్లో కేబుల్ టీవీ స్టూడియోల నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రతి కేబుల్ టీవీకి అసెంబ్లీ పాస్‌లు ఇచ్చేలా ప్రభుత్వం ఆదేశాలివ్వాలని కోరారు. ప్రతి చానల్ నంబర్లను గుర్తించి స్టేట్ పబ్లిసిటీ గ్రూప్‌లో చేర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జెఎసి ప్రతినిధులు కేకే రావు, వి.శివకుమార్, మహేశ్‌కుమార్ ఉపాధ్యాయ, శ్రీరాములు పాల్గొన్నారు.

# ఉత్కంఠ పోరులో గుజరాత్‌దే విజయం



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2026లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో గుజరాత్ టైటాన్స్ ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో ఢిల్లీ 209/8 స్కోరు చేసింది. కేఎల్ రాహుల్ (92; 52 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్ లు) రాణించాడు. చివర్లో డేవిడ్ మిల్లర్ (41*; 20 బంతుల్లో) మెరుపులు మెరిపించినా ఢిల్లీకి ఓటమి తప్పలేదు.తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లలో టాప్4లో ముగ్గురు అర్ధ శతకాలు బాదారు. కెప్టెన్ శుభ్ మన్ గిల్ (70; 45 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సు),జోస్ బట్లర్ (52; 27 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సు), వాషింగ్టన్ సుందర్ (55; 32 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సు) హాఫ్ సెంచరీలు సాధించారు. సాయి సుదర్శన్ (12),గ్లెన్ ఫిలిప్స్ (14*) పరుగులు చేశారు. ఢిల్లీ బౌలర్లలో ముకేశ్ కుమార్ 2, లుంగి ఎంగిడి, కుల్దీప్ యాదవ్ ఒక్కో వికెట్ తీశారు.

## ఫైనల్‌కు మీనాక్షి, జైస్మీన్..

### పురుషుల విభాగంలో మరో ఇద్దరు



**ఉలన్బాతర్ (మంగోలియా) :** భారత యువ బాక్సర్లు మీనాక్షి హుడా, జైస్మీన్ లంబోరియా ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూసుకెళ్లారు. మంగళవారం ఇక్కడ జరిగిన సెమీస్ బౌట్లలో ఈ ఇద్దరూ జోరును కొనసాగిస్తూ ప్రత్యర్థులను చిత్తు చేసి పసిడి పోరుకు అర్హత సాధించగా, మెన్స్ క్యాటగిరీలోనూ విశ్వనాథ్ సురేశ్, సచిన్ సివాచ్ కూడా ఫైనల్ చేరారు. మహిళల 48 కిల్లోల్లో సెమీస్‌లో మీనాక్షి.. 41తో తిప్పచ యొద్వరీ (థాయ్లాండ్)ని ఓడించగా జైస్మీన్ (57 కి.) 32తో నిగిన ఉక్తమొవ (ఉజ్బెకిస్థాన్)పై పోరాడి గెలిచింది. పురుషుల 60 కి. సెమీస్లో సచిన్.. 41తో సక్ద రౌమ్తమ్ (థాయ్లాండ్)ను చిత్తు చేయగా విశ్వనాథ్ (50 కి.) వరల్ చాంపియన్, ప్రపంచ మొదటి ర్యాంకర్ అయిన కజకిస్థాన్ బాక్సర్ తష్కెంబెపై 50తో ఏకపక్ష విజయాన్ని నమోదుచేశాడు. తాజా ప్రదర్శనలతో ఈ టోర్నీలో ఫైనల్ చేరిన బాక్సర్ల సంఖ్య 8 (ఆరుగురు మహిళలు, ఇద్దరు పురుషులు)కు చేరింది. ఇదిలాఉండగా ఆకాశ్ (75 కి.), లోకేశ్(85 కి.), నరేందర్ (90+ కి.), హర్ష్ చౌదరి (90 కి.) సెమీస్ బౌట్లలో ఓడి కాంస్య పతకంతో సంతృప్తి పడ్డారు.

## లలిత్‌కు రజతం.. కాంస్యంతో సరిపెట్టుకున్న సునీల్ కుమార్



**బిష్కెక్ (కిర్గిస్థాన్) :** సీనియర్ ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో రెండో రోజు భారత్‌కు రెండు పతకాలు దక్కాయి. పురుషుల 55 కిలోల గ్రీకో రోమన్ క్యాటగిరీలో ఫైనల్ చేరిన లలిత్.. తుది పోరులో ఓడినా రజతం సాధించాడు. కాంస్య పోరులో మాజీ చాంపియన్ సునీల్ కుమార్ సత్తాచాటి భారత్కు రెండో పతకాన్ని అందించాడు. సెమీస్‌లో అద్భుత ప్రదర్శనతో సత్తాచాటిన లలిత్, ఫైనల్లో మాత్రం 0–9తో ఇఖ్తియొర్ బొతిరొవ్ (ఉజ్బెకిస్థాన్) చేతిలో ఓటమిపాలయ్యాడు. నువ్వానేనా అన్నట్టుగా సాగిన 87 కిలోల కాంస్య పోరులో సునీల్.. 5–4తో రసులొవ్ (ఉజ్బెకిస్థాన్)ను మట్టికరిపించి ఈ టోర్నీలో రెండో కాంస్యాన్ని సాధించాడు. కాగా 97 కిలోల గ్రీకో రోమన్ క్యాటగిరీ సెమీస్లో నితేశ్.. 7–2తో మహమ్మదాది సరవి (ఇరాన్)పై గెలిచి ఫైనల్ చేరి దేశానికి మరో పతకం ఖాయం చేశాడు.

## పాలక్, ముకేశ్‌కు స్వర్ణం.. భారత్ బోణీ



**గ్రానాడ (స్పెయిన్) :** ఐఎస్ఎస్ఎఫ్ రైఫిల్ అండ్ పిస్టోల్ వరల్ కప్‌లో భారత్ తొలిరోజే శుభారంభం చేసింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత యువ షూటర్లు పాలక్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముకేశ్ పసిడి గురిపెట్టారు. ఫైనల్లో భారత ద్వయం 487.7 పాయింట్లు స్కోరు చేసి స్వర్ణం గెలుచుకోగా, చైనా (484.8)కు రజతం, హంగేరి (414.9) కాంస్యం దక్కించుకున్నాయి. క్వాలిఫికేషన్ రౌండ్‌లో చైనా ద్వయం క్వియాంజు యావొ, కై హు (586)తో పోటీపడి 581 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచిన భారత జోడీ.. ఫైనల్లో మాత్రం సత్తాచాటింది. పాలక్, ముకేశ్ ప్రదర్శన జూనియర్ స్థాయిలో రికార్డు కావడం గమనార్హం.

# కనుమరుగవుతున్న చారిత్రక అవశేషాలు

మనుషుల జాతి చరిత్ర అనేది వందల తరాలుగా పేరుకుపోయిన జ్ఞాపకాలు, జీవన శైలులు, ఆలోచనా విధానాలు, శక్తి–పరాజయం–విజయాల ప్రయాణం. ఈ చరిత్రను మనం ప్రత్యక్షంగా చేతులతో తాకగలిగేది ప్రధానంగా చారిత్రక అవశేషాలు అనే ఒకే రూపంలోనే ఉంది. రాతిలో చెక్కిన చిన్న గీతైనా, పాడై పోయిన కట్టడమైనా, దొరికిన మట్టి పాత్రైనా, పాత పట్టణం పక్కన కనిపించే ఒకే ఒక్క గోడైనా, అన్నీ గతాన్ని ప్రస్తుతం తోడుగా పెట్టే ప్రాణధారాలే. కానీ ఈ అవశేషాలు నిశ్శబ్దంగా, నెమ్మదిగా, కొన్నిసార్లు దిగులుగా మన కళ్ల ముందే కనుమరుగవుతూ ఉన్నాయి. వాటి నాశనంలో ప్రకృతి పాత్ర ఉందనో, నిర్లక్ష్యం ఉందనో, మర్యాదలేని ఆధునికీకరణ ఉందనో, దోపిడీ ఉందనో చెప్పడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. కానీ ఒక సాధారణ సత్యం మాత్రం స్పష్టంగా నిలిచిపోతుంది. గతాన్ని కోల్పోతే భవిష్యత్తు పాదముద్రలను పెట్టడానికి నేల సడలిపోతుంది. చారిత్రక అవశేషాలు అంటే కేవలం కట్టడాలు మాత్రమే కాదు. అవి ఒక నాగరికతకు సంబంధించిన భౌతిక సాక్ష్యం. అందుకే వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ అవశేషాలను పురాతత్వ కట్టడాలు, కోటలు, దేవాలయాలు, మసీదులు, రాజభవనాలు, స్మారకాలు, పాత పట్టణాల అవశేషాలు తదితర రూపాల్లో కనిపిస్తాయి. అదే విధంగా పురావస్తు ప్రతిమలు, శిల్పకళా అవశేషాలు, దేవాలయ శిల్పాలు, శాసనాలు, శిల్పభాగాలు, కొన్ని సందర్భాల్లో వెలుగు చూసిన కళామయమైన రాతి భాగాలు కూడా ఉంటాయి. ఇక, ప్రాచీన పత్రాలు, గ్రంథాలు, రికార్డులు, పురాణాలు, శాసన విధానాలు, రాజుల ఉత్తర్వులు, దస్తావేజులు, పురాతన హస్తప్రతులలోనూ చరిత్ర వివరాలు, చారిత్రక విశేషాలు లభ్యమవుతాయి. కొన్ని ప్రాంతాల్లో లభించిన ఆయుధాలు, మట్టి పాత్రలు, బొమ్మలు, సామాన్య ప్రజలు ఉపయోగించిన వస్తువులు ఆయా కాలాల్లోని ప్రజల జీవన విధానాన్ని కళ్లకు కడతాయి. ఈ అవశేషాలు లేకపోతే ఒక సమాజం తన గతాన్ని శాస్త్రీయంగా అర్థం చేసుకోవడం చాలాకష్టం. ఉదాహరణకు, ఒక శిలాఫలకం లేదని ఊహించుకుంటే, ఆ రాజ్యంలోని చట్టాలు లేదా భూస్వామ్య విధానం ఎప్పటికీ ఒక రహస్యంగానే ఉండిపోయేదేమో! ఒక ఊరును పూర్తిగా చెరిపేసి కొత్త కాంక్రీటు ఊరును పెడితే, పాత పట్టణంలోని నీటి వ్యవస్థ, మార్గాలు, వాణిజ్యం ఎలా ఉన్నాయో తెలుసుకోవడం దాదాపు అసాధ్యం.

ఇంతటి ప్రాధాన్యతను సంతరించుకున్న ఎన్నో చారిత్రక అనవాళ్లు, అవశేషాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ‘కాలం’. కాలం ఏ వస్తువునైనా ధ్వంసం చేస్తుంది. గాలి, వర్షం, ఎండ, బాధాకరమైన వాతావరణ మార్పులు అన్నీ కలిసి రాతి నిర్మాణాలను తరచూ





దెబ్బతీస్తాయి. తీవ్రమైన గాలుల వల్ల శిల్పాలపై పగుళ్లు ఏర్పడతాయి. వర్షపు ఆమ్లకారణ గుణం రాతిపై రసాయన ప్రతిక్రియలు కలిగిస్తుంది. భూకంపాలు సంపూర్ణ కట్టడాలమీద ఘోర ప్రభావం చూపిస్తాయి. నదుల వరదలు మట్టి కట్టడాలను మన కళ్ల ముందే చెరిపేస్తాయి. మొత్తం మీద చారిత్రక కట్టడాలు లేదా ఆనవాళ్లు చెదరిపోవడానికి, కనుమరుగైపోవడానికి ప్రధాన కారణం ప్రకృతి అయినప్పటికీ, మనుషుల నిర్లక్ష్యం కూడా ముఖ్యమైన కారణమే. నిజానికి ఇది ప్రకృతి కన్నా ప్రమాదకరం. భారతదేశం వంటి దేశంలో లక్షలాది అవశేషాలు ఉన్నప్పటికీ సంరక్షణసంస్థల వనరులు పరిమితంగా ఉండడం వల్ల అవి పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతాయి. పలు ప్రాంతాల్లో అవశేషాలు చెట్ల పొదల్లో మూసుకుపోవడం, చెత్తతో నిండిపోవడం, అప్రయత్నంగా వాటిపై కట్టడాలు నిర్మించడం అనేవి సాధారణం



గా కనిపించే సమస్యలు. నగరాల పెరుగుదలలో పాత కట్టడాలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వల్ల అవి క్రమంగా అంతరించిపోతాయి.

ప్రాచీన శిల్పాలను దొంగలు అమ్మేసిన ఉదాహరణలు భారతదేశంలో వందలకొద్దీ బయటపడ్డాయి. ముఖ్యంగా 1980 తర్వాత ప్రపంచవ్యాప్తంగా పురాతన ఆభరణాలు, శిల్పాలు, దేవాలయ విగ్రహాల దోపిడీ పెరిగింది. దొంగల చేతికి వెళ్లిన అనేక విగ్రహాలు యూరప్, అమెరికా సేకరణాదారుల వద్ద ఉన్నట్లు తెలిసింది. దీనికి మతపరమైన, రాజకీయపరమైన విధ్వంసం కూడా తోడైంది. చరిత్రలో అనేక స్మారకాలు మతపరమైన ద్వేషం వల్ల లేదా రాజకీయం వల్ల నాశనమయ్యాయి. పాత రాజ్యాల గుర్తులను చెరిపివేయడానికి కొత్త పాలకులు కట్టడాలను ధ్వంసం చేశారు. ఇప్పటికీ కొన్నిదేశాల్లో ఈ విధ్వంసం కొనసాగుతునే ఉంది.

చారిత్రక ఆనవాళ్లు కనిపించకుండా పోతున్న పరిస్థితి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాలేదు. ఇది ప్రపంచ వ్యాప్తంగా కనిపిస్తునే ఉంది. ఉదాహ



రణకు, టింబక్టూ గ్రంథాలయాలు. ఇవి సహారా ప్రజల విజ్ఞానానికి నిలువెత్తు చిహ్నాలు. తీవ్ర ఉష్ణోగ్రతలు, రాజకీయ అస్థిరత, మతబలగాల దాడులు కారణంగా వేలాది హస్తప్రతులు కనుమరుగయ్యాయి. మధ్యప్రాచ్యం అనేది ప్రపంచంలో అత్యధికంగా నాశనం జరిగిన చారిత్రక ప్రాంతం. ఇరాక్, సిరియావంటి దేశాల్లో యుద్ధా లు ఎన్నో వేల ఏళ్ల పురాతన నగరాలను, దేవాలయాలను, శిల్పాలను ధ్వంసం చేశాయి. పాల్మైరా అనే సిరియా నగరంలోని శిల్పాలు ప్రపంచంలో అతిముఖ్యమైన అవశేషాలుగా పరిగణించబడ్డాయి. కానీ 2015 తర్వాత తీవ్రవాద బలగాల దాడులు వాటిని నాశనం చేశాయి.

దక్షిణ అమెరికాకు సంబంధించి, పెరూలోని మాచుపిచ్చు వంటి ప్రదేశాలు ప్రపంచ వారసత్వ సంపదగా నిలుస్తున్నాయి. కానీ పర్యాటకుల అధిక ప్రవేశం, అనుమతి లేకుండా నిర్మాణాలు జరగడం వల్ల అవి ప్రమాదంలో పడుతున్నాయి. కాగా, ప్రపంచంలో అత్యధిక చరిత్రకాలాన్ని కలిగి ఉన్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. నాలుగు వేలకు పైగా పురాతన నాగరికతల చరిత్ర మన దగ్గర ఉంది. సింధు నాగరికత, మగధ సామ్రాజ్యం, మౌర్యుల కాలం, సాతవాహనుల పాలన, గుప్తుల స్వర్ణయుగం, చాళుక్యుల రాజకీయం, కాకతీయ రాజుల శౌర్యం నిరూపించే ఎన్నో చారిత్రక ఆనవాళ్లు ఉంటాయి. విజయనగరం, మొఘల్ కాలాలకు కూడా ఘన చరిత్ర ఉంది. ఇంత విస్తారమైన, విలక్షణమైన చరిత్ర ఉన్న దేశంలో కనుమరుగవుతున్న అవశేషాల సంఖ్య ఇతర దేశాలతో పోలిస్తే ఎక్కువ. ఎందుకంటే, దాదాపు ప్రతి కిలోమీటరుకి ఒక చారిత్రక గుర్తు కనిపిస్తుంది. ఇక్కడ చారిత్ర ప్రదేశాలు లేదా ఆనవాళ్ల సంరక్షణలో ఎదురవుతున్న సమస్యలను కూడా ప్రస్తావించుకోవాలి. వీటిలో మొదటిది పరిమిత నిధులు. చరిత్ర కోసం.. చారిత్రక ఆనవాళ్ల కోసం భారీగా ఖర్చు చేయడం వృథా అనే అభిప్రా యం చాలామందిలో ఉంది. ప్రభుత్వాలు కూడా ఇలాంటి వైఖరినే అనుసరించడం ప్రధాన సమస్య.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ


కామారెడ్డి...

**ప్రజాపక్షం/కామారెడ్డి:** ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్న సిపిఐని ఆదరించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ విజ్ఞప్తి చేశారు. ‘ఇంటింటికీ సిపిఐ’ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పట్టణంలో కిరాణ, బట్టల షాపులు, కూరగాయల చిరు వ్యాపారులు, ఆర్‌టిసి బస్టాండ్‌లో విరాళాలను సేకరించారు. ప్రజా సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న సిపిఐని ఆదరించి విరాళాలు అందించాలని ప్రజలను పశ్య పద్మ కోరారు. కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్.దశరథ్, జిల్లా సహాయకార్యదర్శి పి.బాలరాజ్, నాయకులు ఎం.దేవయ్య ఎం.రాజమణి, ప్రవీణ్ సాయిలు, ఆముదాల గంగాధర్, జి.మల్లేష్. ఎం.ప్రవీణ్, అశోక్, సంపత్ శివప్రసాద్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల :** ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ పోరాటం చేస్తుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఇంటింటికీ సిపిఐ కార్యక్రమంలో సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిధి సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్, హోటళ్లలో నిధి సేకరించారు. కార్యక్రమానికి చాడ వెంకట్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు, వడ్డేపల్లి లక్ష్మణ్, తోడేటి పవిత్ర, మంత్రి చంద్రయ్య, నల్ల చంద్రమౌళి, కొంక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్ :** ప్రజా సమస్యల పరిష్కార దిశలో ఇంటింటికీ సిపిఐ కార్యక్రమం చేపట్టిందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాలనరసింహ్మా అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం వెలుగొండ గ్రామంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమానికి బాలనరసింహ్మా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి, పి.కృష్ణాజి, భూపేష్, రవి, మధుగౌడ్, వి.శివకృష్ణ, శ్రీను, బాబా, శంకర్, సాయిలు, జ్ఞానయ్య, కొండల్, పాషా తదితరులు పాల్గొన్నారు.

**కాజీపేట :** సిపిఐని ఆదరించాలని పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు. సిపిఐ ఇంటింటి కార్యక్రమంలో భాగంగా విరాళాలు సేకరించారు. ప్రజా సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న కమ్యూనిస్టు పార్టీని ఆదరించండి విరాళాలు అందించండి అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి కోరారు కార్యక్రమంలో మునిగాల బిక్షపతి నేదునూరు రాజమౌళి.. కర్రె లక్ష్మణ్, మాలోతు శంకర్ నాయక్, కుడి స్వామి పూర్ణచందర్. రాసమన దీన, పాలకుల స్వరూప, రాజమణి పాల్గొన్నారు.


రాజన్న సిరిసిల్ల..


నాగర్‌కర్నూల్...


కాజీపేట...

# సిపిఐలో చేరికలు

### పేదోడికి సిపిఐతోనే న్యాయం : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/మునుగోడు :** పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ న్యాయం చేయగలిగేది పార్టీ సిపిఐ మాత్రమేనని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని రత్తిపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు నెల్లికంటి సత్యం సమక్షంలో సిపిఐలో చేరారు. సిపిఐ గ్రామ నాయకులు మాదగోని నరసింహ, పరమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికప్పుడు పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలుస్తూ కర్షక, కార్మిక వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తోందని తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం చేకూర్చడమే సిపిఐ లక్ష్యమని స్పష్టం చేశారు. రత్తిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సిపిఐ సిద్ధాంతాలపై విశ్వాసంతో పార్టీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ మరింత బలంగా నిలబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాడం నరసింహారావు, పున్న లింగయ్య, పున్న గౌరయ్య, గాదె రాములు, భీమగోని నరసింహ, రాసమల్ల కృష్ణయ్య, బొడ్డుపల్లి మల్లయ్య, అన్నం వెంకన్న, నెల్లికంటి చంద్రయ్య, ఎర్రయ్య, స్వామి, గాదె రాములు, రాసమల్ల పరమేష్, జిట్టగోని యాదయ్య తదితరులు సిపిఐలో చేరినవారిలో ఉన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజ రామచంద్రం, బలుగురి నరసింహ, మండల కార్యదర్శి చాపల శ్రీను, సిరికి చలపతి, బొమ్మరపోయిన లాలు, ఈదులకంటి కైలాస్, బండారు శంకర్, గోస్కొండ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో మహాలక్ష్మి అమలు



### ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు ఖమ్మం జిల్లా కార్యదర్శి లతాదేవి డిమాండ్

**ప్రజాపక్షం/ఖమ్మం :** రాష్ట్రప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు అనుబంధం) ఖమ్మం జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 వారి ఖాతాల్లో జమ చేయాలని, తులం బంగారాన్ని కల్యాణానికి అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు విస్తృత స్థాయి సమావేశం బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో లతాదేవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన విబి జీ రాం జీ పథకంలో మార్పుల కారణంగా గ్రామీణ ప్రాంత మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పార్లమెంటు స్థానాల పునర్ వ్యవస్థీకరణలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను నిర్ణయించాలని డిమాండ్ చేశారు. మహిళా సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం పోరాట కార్యాచరణ రూపొందించుకునేక్రమంలో మే ఐదున కొణిజర్లలో మహిళా సమాఖ్య జిల్లా మహాసభను నిర్వహిస్తున్నట్లు లతాదేవి తెలిపారు. సమావేశంలో తాటి నిర్మల, సిహెచ్.సీతామహాలక్ష్మి, మందడపు రాణి, కె. విజయమ్మ, మహిళా సమాఖ్య ఇంచార్జి దొండపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర

### ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పును పునః సమీక్షించాలి

### ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పేద విద్యార్థులను ప్రభుత్వ విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వ కుట్ర చేస్తుందని ఎఐఎస్ఎఫ్ జాతీయ మాజీ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ, ప్రముఖ విద్యావేత్త రవి మారుత్ ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌కు సంబంధించి హైకోర్టు తీర్పు సరికాదని దానిని పునః సమీక్షించాలని వారు కోరారు. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని గిరిప్రసాద్ భవన్‌లో ఎఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్స్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేయడంతో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయన్నారు. జాప్యానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాల్సిన న్యాయస్థానం విద్యార్థులపై కొరడా ఝుళిపించడం అన్యాయమన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్ ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం మారినా పాలన మాత్రం మారలేదన్నారు. సుమారు రూ.10వేల కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. హైకోర్టు ఫీజు బకాయిలకు సంబంధించి విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోమని చెప్పడం ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పునివ్వడం సరైంది కాదన్నారు. హైకోర్టు తీర్పును పునఃసమీక్షించాలని కోరారు. ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి వంగూరి వెంకటేష్, ఎఐవైఎఫ్ నాయకులు చింతల రమేష్, శ్రీనాధరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్య నుంచి దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌పై ఆధారపడి చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 లక్షల మందికి పైగా ఉన్నారన్నారు. హైకోర్టు తీర్పు వల్ల ఆ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్స్ ఇవ్వకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తురన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాతంత్ర వాదులను కలుపుకుని ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మాగం లోకేష్, షేక నాగులమీరా, బుర్రా మనోజ్, ఆకాష్, జిల్లా నాయకులు పవన్, గోపి, కిరణ్, చైతన్య, రాఘవేంద్ర, నరేష్, సుకుమార్, ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజుకాలనీ కమ్యూనిటీ హాల్ పేద ప్రజలకే దక్కాలి : కృష్ణ

**ప్రజాపక్షం/కూకట్‌పల్లి** : రాజుకాలనీ కమ్యూనిటీ హాల్ పేద ప్రజలకే దక్కాలని సిపిఐ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కార్యవర్గ సభ్యులు జి. కృష్ణ పేర్కొన్నారు. బుధవారం సిపిఐ ఇంటింటి కార్యక్రమంలో భాగంగా బాలా నగర్ రాజుకాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కృష్ణ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి ప్రజలకు ప్రతి కార్యక్రమానికి ఎంతో అవసరంతో ఉన్నటువంటి రాజు కాలనీ కమిటీ హాల్ ఈఎస్ఐ సంస్థ కు అప్పగిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, ఇక్కడ నివసించే పేదవారికి, మధ్యతర గతి కుటుంబాల పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు, చిన్న చిన్న కార్యక్రమాలకు గత 40సంవత్సరాల నుండి సేవలందిస్తున్న ఈ కమిటీలను ఈఎస్ఐకు అప్ప గించడం దురదృష్టకరమైన విషయమని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు కాలనీ ప్రజలు, పార్టీ సభ్యులు కె.మనోచారి, గంగన్న, ఉమాదేవి, రాజీవ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ యజమానితో రిజిస్ట్రేషన్.. నలుగురు అరెస్టు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** నకిలీ యజమానితో ప్లాటు రిజిస్ట్రేషన్ చేసిన సంఘ టన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సిఐ ఆంజనేయులు తెలి పిన వివరాల ప్రకారం బాగ్ అంబర్‌పేట్‌కు చెందిన గౌటి రాజమ్మ(72) రాం పల్లి దయానంద్ ఆఫీసర్స్ కాలనీ సర్వే నంబర్ 262, 263, 264లో ప్లాట్ నంబర్ 236(200 గజాలు) కొను




గోలు చేశారు. ఆమె కుమార్తె గడ్డం సుగుణ వివాహం గడ్డం గోపాల్(ఏ1)తో కాగా 1998లో ఆమె మృతి చెందింది. 2020 నవంబర్‌లో ఏ1 తన కుమారులు గడ్డం వినయ్ (ఏ2), గడ్డం వినయ్(ఏ3)లు ఫిర్యాదు దారు ఇంటికి వెళ్లి ఆస్తిలో వాటా కోరుతూ గొడవ చేశారు. అప్పటి కీసర యస్ఆర్ఒ, డాక్యుమెంట్ రైటర్‌తో కుమ్మకై 2015లో నకిలీ యజమాని సుక్కమ్మతో పత్రాలతో సేల్ డీడ్ చేయించుకున్నారు. రియల్ ఎస్టేట్ బ్రోకర్, ఇతరుల సహకారంతో నకిలీ గుర్తింపు పత్రాలు ఉపయోగించి 2016లో ఎజిపిఎ ద్వారా మరొకరికి బదిలీ చేసి 6 లక్షల రూపాయలు పొందాడు. 2017లో సేల్ డీడ్ గిఫ్ట్ డీడ్‌లు చేసి 2020లో జిపిఎ, సేల్ డీడ్ లతో మరొకరికి అమ్మడం జరిగింది. గురువారం ఏ1,ఏ2,ఏ3,ఏ10లను విచారించగా నేరం అంగీకరించారు. కేసు నమోదు దర్యాప్తు కొనసాగు తుందని ఆయన తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రామచంద్రరావు

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్** : అంకం సురేష్ యాదవ్ కూతురు వివాహం బుధవారం ఘట్‌కేసర్ సర్కిల్ నారాయణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి,యువ మోర్చ కొమ్మిడి విక్రాంత్ రెడ్డి,ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్యామ్‌కిరణ్ యాదవ్,వివిధ బిజెపి నాయకులు హాజరై నూతన వధువరులు రితిక యాదవ్,ఉదయ్ సాగర్ యాదవ్‌లను ఆశీర్వదించారు.



## వజ్రేష్ ఇంట్లో ఘనంగా మల్లన్న కల్యాణం

**ప్రజాపక్షం/శామీర్‌పేట** : జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నివాసంలో బుధవారం మల్లన్న కల్యాణం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మల్లన్న స్వామికి డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ కుటుంబీకులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గంగ తెప్ప, పుట్టమన్ను సేకరించి మల్లన్నకు సమర్పించారు. అనంతరం ఒగ్గు కళాకారు లు మల్లన్న స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు మల్లన్న స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మల్లన్న స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలని డిసిసి తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ సర్పంచ్ తోట కూర లక్ష్మి, బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్‌యాదవ్, తోటకూర స్పందన, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజుబుద్దీన్, జిల్లా ఆర్‌టిఎ మెంబర్ భీమిడి జైపాల్‌రెడ్డి, తూంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్‌యాదవ్, అలి యాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోనే మహేందర్‌రెడ్డి, చాప రాజు, మాజీ కార్పోరేటర్లు, మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌రెడ్డి, శామీర్‌పేట కట్టమైసమ్మ చైర్మన్ మ్యాకల మహేందర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు అదృశ్యం



**ప్రజాపక్షం/శామీర్‌పేట** : బాలుడు అదృశ్యమైన సంఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది. శామీ ర్‌పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శామీర్‌పేట మండలం తూంకుంటలో దెరుహు నిషాద్ దంపతులు కూలీ పనులు చేసుకుంటు జీవనం గడుపుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 5న యధావిధిగా ఇంటి నుంచి ఉదయం కూలి పనుల కు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చేసరికి చిన్న కొడుకు ఇంట్లో ఉండగా పెద్ద కుమారుడు త్రిమ్యాంక్ నిషాద్ (12) ఇంట్లో కనిపించలేదు. దీంతో తెలిసిన వారివద్ద, చుట్టు పక్కల వెదికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకు ని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు శామీర్‌పేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

# డిపెండెంట్ మున్సిపల్ కార్మికుల తొలగింపు అన్యాయం

### ఎఐటియుసి నేత వివిఎస్ బోస్ ఆగ్రహం

**ప్రజాపక్షం/ఉప్పల్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో గత కొన్ని సంవత్స రాలుగా కొనసాగుతున్న డిపెండెంట్ ఉద్యోగ వ్యవస్థను అర్ధాంతరంగా నిలిపివేసి కార్మికు లను తొలగించడం అన్యాయమని ఎఐటియుసి నాయకులు వివిఎస్ బోస్ ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా బుధవారం ఉప్పల్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఎఐటియుసి ప్రతి నిధి బృందం ఉప్పల్ మున్సిపల్ జోనల్ కమిష నర్ రాధిక గుప్తా కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిఎస్ బోస్ మాట్లాడుతూ, మరణించిన లేదా ఆరోగ్య సమస్యల కార ణంగా పనిచేయలేని మున్సిపల్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను డిపెండెం ట్‌గా నియమించే ప్రక్రియ జీహెచ్‌ఎంసీ అను మతితో, కార్మిక సంఘాల ఒప్పందాల మేరకు ఎన్నో సంవత్సరాలుగా అమలులో ఉందని వారు పేర్కొన్నారు. అయితే ఈ నెలలో ఉప్పల్ జోన్ పరిధిలో పనిచేస్తున్న డిపెండెంట్ కార్మికు లను ఒక్కసారిగా తొలగించడం వల్ల అనేక కుటుంబా లు ఉపాధిని కోల్పోయాయని ఆవే దన వ్యక్తం చేశారు. ఈ కార్మికులు ప్రధానంగా పేద, వెనుకబడిన వర్గాలకు చెందిన వారని, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. మానవతా దృక్పథంతో వ్యవహరించి, తొలగించిన డిపెం డెంట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవా లని జీహెచ్‌ఎంసి అధికారులను ఎఐటియుసి డిమాండ్ చేసింది. అంతేకాకుండా, వారి తల్లి దండ్రుల స్థానంలో చట్టబద్ధంగా డిపెండెంట్ ఉద్యోగుల ను కొనసాగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాప్రా మున్సిపల్ అధ్య క్షుడు ఎస్.శంకర్ రావు, జిల్లా నాయకులు జీ.దామోదర్ రెడ్డి, నారా నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణలో వైద్య శాఖ కీలకం




### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్య శాఖ కీలకమని, ఈ విభాగంలో పని చేసే కింది స్థాయి నుండి ఉన్న తాధికారుల వరకు ప్రతి ఒక్క ఉద్యోగి తమ విధులను సేవాభా వంతో నిర్వహించాల ని జిల్లా అద నపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో డిఎంహెచ్ఒ డా.ఉమాగౌరి ఆధ్వర్యంలో ఆశా ఫెసిలిటేటర్లు, ఎఎన్ఎంలు, ఆశా



వర్కర్లకు సేఫ్ మదర్‌హుడ్ అన్న అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. గర్భిణీల ఆంటినేటల్ చెక ప్‌లు, మాతృ మరణాల రేటు, సిజేరియన్ ప్రస వాలు, గర్భధారణ సమయంలో తీసుకోవా ల్సిన జాగ్రత్తలు, పోషణ తదితర విషయాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగా హన కల్పించారు. వైద్యారోగ్య శాఖలో విశిష్ట సేవలందించిన సిబ్బం దికి ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు, అవార్డుల ద్వారా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ వైద్యులు సత్యవతి, లావణ్య, శ్రీదేవి, గీతా ప్రసాద్, పవన్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నా రు.

**శామీర్‌పేటలో:** బుధవారం మూడుచింతలపల్లి మున్సిపల్‌లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఒపి రికార్డులను పరిశీలించారు. గర్భిణీలకు అందుతున్న వైద్య సేవలను డాక్ట ర్లను అడిగి తెలుసుకున్నారు. డ్రగ్ స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. ల్యాబ్‌ను సందర్శించి ల్యాబ్ టెక్నిషియన్‌తో మాట్లాడారు. అనంతరం ఆయన ప్రభుత్వ దవాఖానాకు వచ్చే రోగులను ప్రేమతో పలకరించి వారి బాధలను తెలుసుకో వాలని సూచించారు. రోగులకు అందుబాటులో తాగునీరు, టాయిలెట్స్, కూర్చోవడానికి కుర్చీ లు ఏర్పాటు చేయాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జాం రవి, మెడికల్ ఆఫీసర్ దమయంతి, ఆర్ఓ హర్షద్, మేనేజర్ ఉష, ఆర్ఐలు రాజేశ్వర్‌రెడ్డి, గౌతమి, శానిటేషన్ సూపర్‌వైజర్ మోహన్ సింగ్, ఎఎన్ఎం లు, ఆశాలు, అంగన్‌వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పిఎన్‌జి గ్యాస్‌కు అనుమతులు మంజూరు

### జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశాలు



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి** : పైప్ లైన్‌ల ద్వారా వంట గ్యాస్ (పిఎన్‌జి) సర ఫరా విధానాన్ని ప్రోత్సహించే విధంగా సరఫరాదారులకు సులభంగా అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయన బుధవారం జిల్లా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో మూడుచింతలపల్లి, అలియాబాద్, ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి ప్రాంతాల్లో మెగా సిటి గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ పిఎన్‌జి సరఫరాకు ముందుకు వచ్చిందన్నారు. డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రతినిధుల ఫోన్ నంబర్ల ఆధారంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి తద్వారా అనుమతులను తక్షణమే మంజూరు చేయాలన్నారు.

## బాల్యదశ నుండే పిల్లలకు యోగా అవసరం



**ప్రజాపక్షం/కాప్రా:** ఆరోగ్య విషయంలో యోగా అత్యంత ప్రాధా న్యతమైందని, దీన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఒకటిగా అలవరచుకోవా లని జిహెచ్‌ఎంపి కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిష నర్ శ్రీహరి అన్నారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 90 రోజుల కార్య క్రమంలో భాగంగా బుధవారం సర్కిల్ కార్యాలయంలో శానిటేషన్, డిఆర్‌ఎఫ్ సిబ్బందితో యోగా కార్యక్రమం నిర్వహించారు. మన ఆరో గ్యాన్ని కాపాడుకోవటంతో పాటు మానసిక ఉల్లాసం యోగా వల్ల లభి స్తుందని శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్ తెలిపారు. యోగా ప్రాము ఖ్యత, అవసరాన్ని బాల్యదశ నుండే పిల్లలకు తెలియచేయటంలో తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

## మణిపూసలు పుస్తకాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే




**ప్రజాపక్షం/పెద్దేముల్:** పెద్దేముల్ మండల పరిధి కందనెల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉపాధ్యాయు లు రచించిన కందనెల్లి కవితలు, తాటి కొండ మణిపూసలు పుస్తకా లను తాండూరు ఎంఎల్‌ఏ బుయ్యని మనోహర్‌రెడ్డి ఆవి ష్కరించారు. మంగళవారం కందనెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌కు రూ.7లక్షల నిధులతో నిర్మించిన ప్రహరి గోడను ఎంఎల్ఏ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వడిచర్ల సత్యం, బింగి గాయత్రి, తాటి కొండ అర్చన రచించిన పుస్తకాలను ఎంఎల్ఏ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను ఎంఎల్ఏ అభినందించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంఈఓ నర్సింగ్ రావు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

# సురక్షిత మాతృత్వంతో మరణాల రేటు తగ్గుదల

### కలెక్టర్ దీపక్ తివారీ




**ప్రజాపక్షం/వికారాబాద్:** సుర క్షిత మాతృత్వం ద్వారా తల్లి శిశు మరణాల రేటును తగ్గిం చడం సాధ్యమవుతుందని, ప్రతి గర్భిణీ ప్రభుత్వ సేవలను సద్విని యోగం చేసుకొని, సురక్షిత ప్రస వాన్ని నిర్ధారించుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్‌తివారీ అన్నారు. బుధవారం 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాలు ఏప్రిల్ 6నుండి 11వరకు జిల్లా విద్యా ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో తల్లి శిశువు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా సురక్షిత మాతృత్వం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి గర్భిణీ తప్పని సరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రిజి స్ట్రేషన్ చేసుకోవాలని, ప్రీనాటల్ చెకప్‌లు చేయించుకోవాలని, కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవ సరమని సూచించారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగం, టీకాలు సమయానికి తీసుకోవడంపై అవగాహ న పెంచాలని తెలి పారు. తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వంద శాతం సురక్షిత ప్రసవాలను ప్రోత్సహిం చేందుకు చర్యలు తీసుకోవాలని హోమ్ డెలివరీ లను తగ్గించి ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలను పెంచాలని, అత్యవసర పరిస్థితుల్లో 108 అంబు లెన్స్ సేవలను సమర్థవంతంగా అమలు చేయా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి స్వర్ణకుమారి, డిసిఎ చ్‌ఎస్ డాక్టర్ ఆనంద్, డిఆర్ డిఓ శ్రీనివాస్, రాజ్య లక్ష్మి, వరలక్ష్మి, రవీందర్, పవిత్ర, కృష్ణవేణి, తద తరులు పాల్గొన్నారు.

**రైతు బజారులో మౌలికవసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి**

రైతు బజారులో మౌలిక వసతులు కల్పించేంద కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని రైతు బజార్ ను సందర్శించిన కలెక్టర్ మాట్లాడుతూ రైతు బజార్‌లో విక్రయదారులకు సౌకర్యవంతంగా ఉండేలా దిమ్మెలు నిర్మించి షెడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతుబజార్‌లో రోడ్లు మంచి నీటి సౌకర్యంతో పాటు టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్ తో పాటు మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీని వాస్ ముదిరాజ్, పంచాయతీరాజ్ ఇంజ నీర్ ఉమేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సంహారెడ్డి, తదితరులుపాల్గొన్నారు.

**రైతులకు లాభసాటి పంటల సాగుపై అవగాహన**

**కోట్‌పల్లి** : రైతులు లాభసాటి పంటలను సాగు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దీపక్‌తివారీ అధికారులను ఆదేశించారు. బుధవారం కోట్‌పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతోపాటు ఉద్యానవన పంటల సాగును జిల్లా కలెక్టర్ పరి శీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ రైతులు ఉద్యానవన పంటలు సాగు చేసు కునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఉద్యాన వన పంటలకు ప్రభుత్వ వచ్చే సబ్సిడీని సద్విని యోగం చేసుకునేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థా యిలో ఆరబెట్టిన పసుపు పంటను పామాయిల్ పంటను పరిశీలించారు. పాఠశా లల్లో మౌలిక సదుపాయాలతో పాటు ఫ్యాన్లను అమర్చుకోవా లని కలెక్టర్ తెలిపా రు. పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా ఉన్న భ వనాన్ని పరిశీలించి పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థు లకు అందజేయాలని సూచించారు. పదవ తర గతి పరీక్షల నేపథ్యంలో నిర్వహించిన ప్రత్యేక తరగతి ని సందర్శించి సబ్జెక్టు బోధనపై కలెక్టర్ ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథ మిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ లాబొరేటరీ, ఇన్‌వార్డ్ రోగుల గదిని గర్భిణీల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, ప్రహరీ గోడ నిర్మాణానికి అంచనాలు రూపొందించి సమర్పించాలని అధి



కారులకు సూచించారు. ఇందిరమ్మ ఇంటినిర్మా ణాన్ని పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయా లని ఆదేశించారు. అనంతరం అన్ననగర్ ప్రీ ప్రైమరీ స్కూల్‌ను కలెక్టర్ సందర్శించి పిల్లలకు ఇచ్చే యూనిఫామ్, స్టేషనరీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఇఒ రేణుకాదేవి, ఉద్యానవన శాఖ అధికారి సత్తార్ తహసీల్దార్ శ్రీనివాస్, డిఇ సాజిద్, ఎఇ సునీల్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది సిపిఐ మాత్రమే : సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్:** ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది సిపిఐ మాత్ర మేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. బుధవారం ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్‌లో ఇంటింటికి తిరిగి సిపిఐ చేసిన పోరాటాలను తెలుపుతూ ప్రజలకు కర పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైసమ్మ నగర్, అంజయ్య నగర్‌లో మంచినీటి కోసం సిపిఐ ఆధ్వర్యంలోనే బోర్ వేయించి నీటిని సరఫరా చేశామన్నారు. అన్ని వీధుల్లో వీధి దీపాలను, రోడ్లను వేయించామన్నారు. ప్రజలందరికీ ఏ పార్టీలో ఉన్న గూడు కల్పించిన చరిత్ర సిపిఐ కే దక్కిందన్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను తెలుపుతూ సిపిఐ అధి కారంలోకి వస్తే చూడాలని ఉందని తెలపడం తమకు స్ఫూర్తి కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, సహాయ కార్య దర్శి హరినాథ్, ప్రజానాట్య మండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, సిపిఐ నాయ కు లు నర్సింహారెడ్డి, మల్లేశ్వరి, మహేందర్, వెంకటేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ స్థాయి చెస్ పోటీల్లో బోయిన అనిల్ ప్రతిభ

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ స్థాయి చెస్ పోటీల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్‌లోని జడ్‌పిహెచ్ ప్రభుత్వ పాఠశాల 8వ తరగతి విద్యార్థి బోయిన అనిల్ 9 పాయింట్లకు గాను 5 పాయింట్లు సాధించి అత్యంత ప్రతిభ కనపరిచాడు. ఈ సందర్భంగా దమ్మాయిగూడ శారదాంబ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బుధవారం ఆ విద్యార్థిని ఘనంగా సన్మానించి ప్రోత్సాహక బహుమతిగా రూ 3 వేలు, సామాజిక కార్యకర్త ఉదయ్‌కుమార్ రూ 2500 నగదు అందించి సత్కరించారుఏ. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అజాం మోహినుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏ రంగంలో అయినా ప్రతిభ కనపరుస్తారని, దీనికి సరైన శిక్షణ, ప్రోత్సాహం అవసరమన్నారు. విద్యతో పాటు పిల్లల అభిరుచులకు అనుగుణంగా తల్లిదండ్రులు శిక్షణ అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో శారదాంబ బ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యదర్శి గంగాధర్, బ్రానికి మూర్తి , పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, మల్లికార్జునరావు, నర్సింహారావు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు

**ప్రజాపక్షం /పరిగి** : పరిగి నియోజకవర్గంలోని కుల్కచర్ల మండలంలో మహిళ గల్లంతు కేసుగా నమోదైన ఘటనను పోలీసులు వేగంగా దర్యాప్తు కొనసాగించి హత్య, దొంగతనం కేసుగా ఛేదించారు. ఈ ఘటనపై పరిగి డిఎస్‌పి శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. డిఎస్‌పి తెలిపిన వివరాల ప్రకారం మృతురాలి కుమార్తె లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు లో బండవెల్లికిచర్ల గ్రామానికి చెందిన చీపిరి మంజుల(35), భర్త బీమయ్య, కోడిగంటి అరుణ్‌కుమార్ తో కలిసి ముందస్తు పథకం ప్రకారం బండ వెలికిచర్ల గ్రామానికి చెందిన కొత్తభావివెంకటమ్మ(63), మద్యం తాగించి తిరుమలాపూర్ పరిధిలోగల అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లి చున్నీతో గొంతు నులిమి హత్య చేసి , ఆమె వద్ద ఉన్న బంగారం, వెండి ఆభరణాలు, సెల్ ఫోన్‌ను దొంగిలించడం జరిగిందని నిందితులు అంగీకరించినట్లు తెలిపారు. నేరాన్ని వారిపైకి రాకుండా శవాన్ని అటవీ ప్రాంతంలో రాళ్ల మధ్యలో వేసి పెట్రోల్ పోసి కాల్చివే సినట్లు తెలిపారు. దొంగిలించిన ఆభరణాలను, సెల్‌ఫోన్‌లను కామునిపల్లి గ్రామంలో దాచినట్లు వివరించారు. నిందితురాలు మంజులను విచారించగా నేరాన్ని ఒప్పుకుంది. ఆమెతోపాటు మిగతా ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కేసును ఛేదించిన కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్, సిబ్బం దిని అభినందించారు. కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## మంచుకుందా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్:** మంచుకుందా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీనియర్ జర్న లిస్టు పిట్టల నర్సింగ్ రావు జ్ఞాపకార్థం అంకుషాపూర్ గ్రామంలో బుధవారం చలివేంద్రాన్ని ఉపాధ్యక్షులు చిలుక గణేష్, కార్యదర్శి పిట్టల తెలంగాణ కోకిల, సామాజిక కార్యకర్త పిట్టల శ్రీశైలం, కృష్ణవేణి, మంగ, పింకి ముదిరాజ్, శివ ముదిరాజ్, ఆధ్వర్యంలో బాటసారులకు వేసవి వేడి తీవ్రతను దృష్టిలో ఉంచు కొని ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ప్రజల దాహాన్ని తీర్చే లక్ష్యం తో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు, అంకుషాపూర్ గ్రామ సభ్యులు, తది తరులు పాల్గొన్నారు.

**ఉప్పల్‌లో:** వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు సుప్ర స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చింది. సంస్థ చైర్మన్ గడ్డం సాయికిరణ్ నాయకత్వంలో వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ పెద్ద లు, వివిధ కుల సంఘాల నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొని సంస్థ చేప డుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ప్రజలకు అవసరమైన సమ యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.

## రోడ్డు అక్రమణదారులపై చర్యలు

సిపిఐ నాయకుడు బాతరాజు నరసింహ డిమాండ్




**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** ఎన్టీఆర్ నగర్ కాలనీ ప్రధాన రోడ్డుకు ఇరువైపుల కట్టడాలు నిర్మాణాలు చేసుకోవడం ద్వారా పాదచారులకు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని అక్రమణదారులపై జిహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం ఎన్టీఆర్ నగర్ కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై అనునిత్యం ప్రజల్లో ఉంటు వారి సమస్యను గుర్తించి పరిష్కరించడంలో సిపిఐ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర నాయకులు మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్, సిపిఐ రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు రమావత్ సక్రు నాయక్, ఎన్టీఆర్ నగర్ శాఖ కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్, భగత్ సింగ్ నగర్ ఫేస్2 శాఖ కార్యదర్శి ఉష, భాగమ్మ, వస్రీ ఇస్తారి, పద్మ, జమున, కమలమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ సరఫరా కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి




**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** వంట గ్యాస్ సరఫరా చేసే కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో భారత్ గ్యాస్ యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా ఎల్పిజీ గ్యాస్ వర్కర్లు భారత్ గ్యాస్ గోదాం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి శ్రీనివాస్‌గౌడ్ హాజరై గ్యాస్ కార్మికులకు మద్దతు సంఘీభావం తెలిపారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భారత్ గ్యాస్ యాజమాన్యం తక్షణమే స్పందించి కార్మికుల వేతనాలు చెల్లించకుంటే రాష్ట్ర కార్మిక శాఖ కమీషనర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జి.సత్యనారయాణ, నర్సింగరావు, రాజు, భాస్కర్, మహేష్ కార్మికులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు

మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్



**ప్రజాపక్షం/తుర్కయంజాల్:** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. టీం ఎ ఎన్ ఆర్ ఆధ్వర్యంలో బుధవారం ఆదిపట్ల సర్కిల్ తుర్కయంజాల్ 53, 56 డివిజన్‌కి సంబంధించి మన్నెగూడలోని శివాజీ క్రికెట్ గ్రౌండ్‌లో ఏప్రిల్ 8 నుంచి 12వ తేది వరకు జరగనున్న టిపిఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను బూర నర్సయ్యగౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, బిజెపి నాయకులు నారాయణ యాదవ్, దేవేందర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి టోర్నమెంట్లు యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా నిలుస్తాయన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఎలిమినేటి నరసింహ రెడ్డిని, ఎఎన్ఆర్ టీం సభ్యులను అభినందించారు.

## మంచినీటి సమస్య పరిష్కారంపై దృష్టి

**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారంపై ప్రత్యేకదృష్టి సారించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.వెంకయ్య గౌడ్ అధికారులు, సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. శంకర్‌పల్లి మండలం పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఎంపిడిఒ వెంకయ్య గౌడ్ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. కార్యక్రమంలో తహసీల్దార్ సురేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు పరిష్కరించడం లక్ష్యం

ఎమ్మెల్యే కాలే యాదయ్య



**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో శంకర్‌పల్లి మండలం మరియు మున్సిపాలిటీలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 47 మంది లబ్ధిదారులకు మొత్తం 20,68,000 రూపాయల గల విలువైన చెక్కులను, అలాగే కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ పథకాల కింద 50 మంది లబ్ధిదారులకు రూ. 50,05,800 విలువైన చెక్కులను బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో శంకర్ పల్లి మున్సిపల్ చైర్మన్ సాతా ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి చంద్ర మోహన్, తహసీల్దార్ సురేందర్, ఎంపిడిఓ వెంకయ్య గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రైతుల దీక్షలు

**ప్రజాపక్షం/యాచారం :** ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ భాదితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గిరిజన రైతులు డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణ భాదితులు చేస్తున్న రిలే నిరహర దిక్షలు 23 రోజుకు చేరాయి. ఈ సంధర్బంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించడంలో నిమ్మకు నిరేత్తి నట్లుగా వ్యవహరిస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా రిలే నిరహర దిక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టి పట్టనట్లుగా వ్యహరిస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. బలవంగా భూసేకరణ చేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# త్వరితగతిన కమిషనరేట్ పనులు పూర్తి

డిజిపి శివధర్‌రెడ్డి

తుక్కుగూడ ఫ్యాబ్ సిటీ తనిఖీ, కమిషనర్ కార్యాలయం నిర్మాణ పనులపై సమీక్ష



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్‌రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఫ్యాబ్ సిటీలో డిజిపి, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న పోలీస్ కమిషనర్ కార్యాలయ భవనాన్ని పరిశీలించి, జరుగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు భవనంలోని వివిధ భాగాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న సివిల్ పనులు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజ్ వంటి పనులను పరిశీలించారు. పనులు ఎలా జరుగుతున్నాయో చూసి, అవసరమైన మార్పులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ కమిషనర్ కార్యాలయం అన్ని అవసరమైన సౌకర్యాలతో ఉండేలా నిర్మించాలన్నారు. పోలీస్‌సిబ్బంది సౌకర్యంగా పని చేసేలా కార్యాలయం ఉండాలని, ప్రజలకు సేవలు సులభంగా అందేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఇంకా మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, పనులు ఆలస్యం కాకుండా చూడాలని ఇంజనీర్లకు సూచించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిర్ణయించిన సమయానికి పనులు పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం మీర్ ఖాన్‌పేట్ ప్రాంతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలాలను అధికారులు సందర్శించారు. అక్కడ భవిష్యత్తులో కమిషనర్ కార్యాలయం పనులు, నిర్మించాల్సిన శాశ్వత భవనాల మాస్టర్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో చర్చించారు. స్థలాలను పరిశీలించిన అధికారులు, భవనాల నిర్మాణానికి అవసరమైన విషయాలను చూసి, పనులు త్వరలోనే ప్రారంభించాలని చెప్పారు.ఇట్టి నిర్మాణాల వల్ల ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందుతాయని ఆయన స్పష్టం చేశారు అంతేకాకుండా త్వరలోనే తుక్కుగూడ నుంచి పూర్తి స్థాయి పోలీస్ సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.ఈ కొత్త కార్యాలయం ద్వారా సేవలు మరింత సులభంగా, వేగంగా అందుతాయన్నారు. కార్యక్రమం లో మహేశ్వరం డిసిపి కె.నారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎసిపి రాజు, ఎసిపి అరుణ్‌కుమార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఎంపిడిఒ కార్యాలయంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** పట్నం ఎంపిడిఒ కార్యాలయంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం అకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టర్ జనరల్ శికాగోయల్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన తనిఖీలలో భాగంగా విజిలెన్స్ అధికారుల బృందం ఇబ్రహీంపట్నం పర్యటించి ఎంపిడిఒ కార్యాలయంలో అన్ని విభాగాలకు చెందిన పైళ్ళను, రికార్డులను పరిశీలించి తనిఖీలు చేపట్టారు. అకస్మాత్తుగా పైళ్లను తనిఖీ చేయటంతో సంబందిత అధికారులు ఆందోళనకు గురయ్యారు. తనిఖిల్లో విజెలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్‌సిబ్బంది, కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం

సైబరాబాద్ సిపి రమేష్



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమానికి పోలీసుశాఖ ప్రాధాన్యత ఇస్తుందని సైబరాబాద్ సిపి డా.ఎమ్.రమేష్ తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మూడవ సర్వసభ్య సమావేశం బుధవారం కమిషనరేట్ ఆడిటోరియంలో సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ప్రెసిడెంట్ సైబరాబాద్ సిపి రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సెక్రటరీ ఎస్‌బి ఎడిసిఎస్ఎస్ రవికుమార్ స్వాగతోపన్యాసం చేస్తూ ఈ సొసైటీ 1951వ సంవత్సరంలో హైదరాబాద్ రూరల్ జిల్లాలో ఏర్పాటు చేశారని, 10 రూపాయలతో మొదలుకొని ఇప్పుడు రూ.100 కోట్ల టర్నోవర్‌కు చేరిందని తెలిపారు. ఈసందర్భంగా ఉపాధ్యక్షులు అడ్మిన్ డిసిపి అన్నపూర్ణ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ కార్యకలాపాలు, సభ్యుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను వివరించారు. ఈ కాలంలో 681మంది సభ్యులకు 8.5 శాతం వడ్డీతో రూ.43,09,25,000 రుణాలను అందించామని తెలిపారు. చనిపోయిన ఆరుగురు సభ్యుల కుటుంబాలకు అంత్యక్రియల ఖర్చుల కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశామని, 93 మంది సభ్యులకు చెందిన 105 మంది పిల్లలకు రూ.9.65 లక్షల స్కాలర్‌షిప్‌లు ఇచ్చామని పేర్కొన్నారు. వీటితో పాటు మరణించిన నలుగురు సభ్యులకు సంబంధించిన రూ.9,87,864 రుణాన్ని పూర్తిగా మాఫీ చేసినట్లు ఆమె వెల్లడించారు. సమావేశంలో కోశాధికారి జి.మల్లేష్ ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ 13 శాతం డివిడెండ్ ప్రకటించి తీర్మానాలను ప్రవేశపెట్టగా, కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ నుండి టి. రమాదేవి హాజరై సంస్థ కార్యకలాపాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డిసిపి ఎన్.కోటి రెడ్డి, అడ్మిన్ డిసిపి టి.అన్నపూర్ణ, కూకట్‌పల్లి డిసిపి రితిరాజ్, డిసిపిక్రైమ్స్ ముత్యంరెడ్డి, ఎస్ఓటి డిసిపి శోభన్‌కుమార్, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డిసిపి సృజన కర్ణం, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డిసిపి సంజీవ్, ట్రాఫిక్ డిసిపి1 రంజన్ రతన్ కుమార్, పోలీసుఅధికారులు పాల్గొన్నారు.

# సంపద కన్నా ఆరోగ్యమే ముఖ్యం

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** సంపద కన్నా ఆరోగ్యమే ముఖ్యమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో భాగంగా బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖల అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో ఏర్పాటు చేసిన సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ అధికారి శ్రీలత, డిఎంహెచ్ఒ డాక్టర్ లలితాదేవితోకలిసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలు తగిన జాగ్రత్తలు, సరైన పోషకాహారం తీసుకుంటూ ఆశవర్కర్ల సహాయంతో మెరుగైన వైద్యసేవలు పొందాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించాలని వైద్య అధికారులు. సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఒక మహిళకు గర్భ నిర్ధారణ అయిన నాటి నుండి ప్రసవం అయ్యే వరకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రబలుతున్న డ్రగ్స్ సంస్కృతి గురించి ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు, ఎఎన్ఎంలకు సూచించారు. అనంతరం ఎలిమినేడు ప్రాథమిక కేంద్రంలో హెచ్‌పివి వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ వాక్సిన్ వేసుకున్న వారికి సర్టిఫికేట్ అందచేశారు. మహిళలు ఆరోగ్యాన్ని రక్షిస్తుందని, 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు అత్యంత మంచిదని తెలిపారు. ఈ టీకా వ్యాక్సిన్ జిల్లా వైద్యం, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందుబాటులో ఉందని తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. డిఎంహెచ్ఒ డాక్టర్ లలితాదేవి మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ప్రసూతి సేవలు, ప్రసవానంతర సేవలు సంపూర్ణంగా అందిస్తున్నామని, జిల్లాలో మాతృ మరణాలు సంఖ్య గణనీయంగా తగ్గిందని, హెచ్‌పివి వ్యాక్సిన్ పంపిణీని రంగారెడ్డి జిల్లాలో 22 సెంటర్లలో ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ యాదమ్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాధిక, డాక్టర్ పూనం, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ లక్ష్మీప్రసన్న, వైద్యాధికారులు డాక్టర్ మోహన్, డాక్టర్ రాజలక్ష్మి, డాక్టర్ సంతోషి, డెమో కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గర్భిణులు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందించాలి

మంథనిగౌరేల్లి గ్రామ సర్పంచ్ అరవింద్ నాయక్

**ప్రజాపక్షం/యాచారం :** అంగన్ వాడీ కేంద్రాల్లో బాలింతలకు, గర్భిణులకు సరైన పౌష్టికాహారం అందించాలని మంథనిగౌరేల్లి గ్రామ సర్పంచ్ అరవింద్‌నాయక్ అన్నారు. బుధవారం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అక్షరా భ్యాసం, సామూహిక సీమంతాలు నిర్వహించారు. ప్రజాపాలన ప్రజా ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్ వాడీ బిల్డంగ్ మరమ్మతులు చేయించడానికి కృషి చేస్తామని తెలిపారు. అంగన్ వాడీలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు అందరికి అందే విధంగా చూస్తానన్నారు. గుడ్లు తదితర వస్తువులు ఇవ్వాలన్నారు. బాలింతలు, గర్భవతులకు, కిషోర బాలికలకు మంచి విటమినులున్న పోషకాహారం అందివ్వాలన్నారు. గర్భవతులకు సరైన పోషక విలువలున్న అహరం అందివ్వడం వల్ల పుట్ట బోయే బిడ్డ అరోగ్యంగా ఉంటాడని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ తులసి, అంగన్ వాడి టీచర్లు, అశావర్కర్లు పంచాయతీ కార్యదర్శి, మహిళలు పాల్గొన్నారు.



## గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

**ప్రజాపక్షం/యాచారం:** గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అయ్యవారిగూడ గ్రామ సర్పంచ్ నక్క అలివేలు వెంకటేశ్‌యాదవ్ అన్నారు. బుధవారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల ప్రహరిగోడ, వివేకానంద యూత్ బిల్డింగ్ నిర్మాణం కోసం శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా అధికారులు, ప్రజల సహకారంతో అభివృద్ధి చేయడానికి పని చేస్తానని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తెస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. దశల వారీగా అభివృద్ధి పనులు కొనసాగుతాయని తెలిపారు. గ్రామంలో ఎండాకాలం దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగు పరచడానికి అందరు సహకరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కిషన్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి సునిల్ , వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్ ఫౌండేషన్‌లో వేములపల్లి శ్రీకృష్ణ వర్ధంతి

**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** సిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే, రచయిత వేములపల్లి శ్రీకృష్ణ 26వ వర్ధంతిని కొండాపూర్‌లోని సిఆర్ ఫౌండేషన్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో వేములపల్లి శ్రీకృష్ణ చిత్రపటానికి సిఆర్ ఫౌండేషన్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేములపల్లి శ్రీకృష్ణ తన తుది శ్వాస వరకు సిఆర్ ఫౌండేషన్ స్థాపనలో చేసిన కృషిని, ఆయన రచించిన చెయ్యెత్తి జై కొట్టు తెలుగొడా గతమెంతో ఘనకీర్తి గలవోడా గేయం ప్రాచుర్యాన్ని గుర్తు చేసుకున్నారు. శ్రీకృష్ణ ఎమ్మెల్యేగా, విశాలాంధ్ర సంపాదకుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమం డైరెక్టర్, ఫౌండేషన్ కోశాధికారి వి. చెన్నకేశవరావు, ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ కె.రజని, మహిళా సంక్షేమకేంద్రం డైరెక్టర్ శ్రీమతి జోస్యభట్ల కల్పన, సభ్యులు కనపర్తి జ్యోస్న, ఐఎస్ రాజు, వృద్ధాశ్రమ వాసులు, తదితరులు విచ్చేసి శ్రీకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.



## మద్యం మత్తులో ఆగి ఉన్న బైక్‌పై దూసుకెళ్లిన కారు

# ఇద్దరు యువకులు దుర్మరణం.. మరొకరికి గాయాలు

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన





**ప్రజాపక్షం/ఎల్‌బినగర్ :** వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓంకార్ నగర్‌లో సాగర్ హైవేపై మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ దూసుకొచ్చిన కారు, నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని, ఓంకార్ నగర్ గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ముందు బైక్‌ని ఆపి ఉన్న ఇద్దరు యువకులను ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా, నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వనస్థలిపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) మండలం అల్వాల గ్రామానికి చెందిన కంచెర్ల శివ(20), మిర్యాలగూడలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన నకిరేకంటి సందీప్‌కుమార్ (20) ఇద్దరు వారి ఎలక్ట్రిక్ స్కూటీపైన ఓంకార్ నగర్ పెట్రోల్ బంక్ ముందు డివైడర్ దగ్గర ఆగి ఉండగా సాగర్ రింగ్ రోడ్డు ఫ్లైఓవర్ నుంచి ఒక హోండా సిటీ కారు టిఎస్ 08 జెఎల్ 2496 గల కారును నడుపుతున్న వ్యక్తి మద్యం మత్తులో తన కారుని అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి వారి బైక్‌ని ఢీ కొట్టాడు. తీవ్ర గాయాలు కావడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, నడుకుంటూ రోడ్డు దాటుతున్న సభావత్ శ్రీధర్ (23) లోయపల్లి గ్రామం, మంచాల మండలం వారికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అక్కడే ఉన్న అగస్త్య హాస్పిటల్‌లో చేర్పించారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బిఎన్‌రెడ్డి నగర్, టీచర్స్ కాలనీకి చెందిన కనకాల రామ్‌కుమార్‌రెడ్డిగా గుర్తించారు. మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వనస్థలిపురం సిఐ రవిబాబు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/యాచారం :** అనుమానాస్పద స్థితిలో ఒ వ్యక్తి మృతి చెందిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న తూండ్ల గ్రామంలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి సిఐ నందిశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కందుకూరు మండలం కోలన్ గ్రామానికి చెందిన అదర్ల రాజు (35) వృత్తి రిత్యా ట్రాక్టర్ డైవర్‌గా పని చేస్తున్నారు. ఇతనికి పెండ్లి జరిగింది. నాలుగు సంవత్సరాల బాబు ఉన్నాడు. అదర్ల రాజు అనుమానాస్పదంగా చిన్నతూండ్ల గ్రామంలోని మంగలి షాపు వద్ద పడి ఉన్నాడు. ఈ విషయం బుధవారం తెల్లవారు జామున గమనించిన ప్రజలు పోలీస్‌లకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి సిఐ పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. కోలను గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో అక్కడికి చేరుకోని పెద్ద ఎత్తున అందోళన చేపట్టారు. ఎవరో అదర్ల రాజును కొట్టి చంపి ఇక్కడ పడేసి వెళ్లారని ఆరోపించారు. పోలీసులతో వాగ్వివాదానికి దిగారు, దీనిపై సమగ్ర విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు. పోలీస్‌లు డాగ్ స్కాడ్ టీంను రప్పించి వేలిముద్రలను సేకరించారు. కుటుంబ సభ్యులకు సిఐ నచ్చ చెప్పి మృత దేహన్ని పోస్టు మార్టంకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

"అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో 'డెకాయిట్' సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. డెకాయిట్ ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. విక్టరీ వెంకటేష్ ముఖ్య అతిధిగా హాజరైన డెకాయిట్ ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుందన్నారు."


# రీల్



## డిఫరెంట్ కాన్సెప్ట్‌తో 'ది రెడ్ బ్యాగ్'

డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ చిత్రాల్ని జనాలు ఎప్పుడూ ఆదరిస్తూనే ఉంటారు. ప్రస్తుతం థియేటర్, ఒటిటిల్లో ఎక్కువగా కాన్సెప్ట్ బేస్డ్ చిత్రాలే విజయాన్ని సాధిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఓ బ్యాగ్ చుట్టూ తిరిగే కథతో 'ది రెడ్ బ్యాగ్' అనే సినిమాని హరికృష్ణ సోమిశెట్టి నిర్మించారు. ఈ మూవీకి రవి కుమార్ సీరపు కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వర్తించారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. కబీర్ దుహన్ సింగ్ , ప్రసాద్ బెహరా, రాధ్య, మోనిక, స్నేహా సింగ్, తదితరులు నటించిన ఈ చిత్రాన్ని త్వరలోనే రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను హీరోధినేష్ తేజ్, రైటర్, డైరెక్టర్ హరి ప్రసాద్ రిలీజ్ చేశారు. ఈ మూవీకి శేఖర్‌మోపూరి సంగీతం అందించగా, విక్రమ్ రాజా రచన సహకారం, ప్రియేష్ గురుసామి కెమెరామెన్‌గా, శివ శర్వాని, శశి ఎడిటర్‌గా పని చేశారు. లైన్ ప్రొడ్యూసర్ : నితిన్ కుమార్ ఆర్, ఫైట్స్ :జాషువా, డ్రాగన్ ప్రకాష్, లిరిక్స్ : కాసర్ల శ్యాం, తిరుపతి, డాన్స్ మాస్టర్స్ : జె.డి, స్నేహ భజంత్రి.

## అల్లు అర్జున్ 'రాకా'
# ఫస్ట్ లుక్ విడుదల



భారతీయ చిత్ర పరిశ్రమ ఎదురు చూస్తున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ, టాప్ ప్రొడ్యూసర్ కళానిధి మారన్ సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న చిత్రం ముందు వరుసలో ఉంటుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ఆసక్తిగా క్రియేట్ చేసిన ఈ భారీ ప్రాజెక్ట్ టైటిల్‌ను, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రివీల్ చేశారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి 'రాకా' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. 'రాకా' టైటిల్‌తో పాటుగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. ఆయన బర్త్ డే సందర్భంగా ఇచ్చిన ఈ అప్‌డేట్‌లతో ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. ఈ పోస్టర్‌లో అల్లు అర్జున్ ఇంత వరకు కనిపించని ఓ కొత్త అవతారంతో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. గుండుతో, వింత శరీరాకృతితో అందరిలోనూ అంచనాలను పెంచేశారు. అల్లు అర్జున్ చూపుల్లో వాడివేడి, పోస్టర్‌ను డిజైన్ చేసిన తీరు అందరిలోనూ అంచనాలను రెట్టింపు చేసింది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. అభిమానులు ఐకాన్ స్టార్ పుట్టినరోజును ఈ అప్‌డేట్‌లతో ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకుంటున్నారు. ఈ చిత్రంలో అల్లు అర్జున్ సరసన దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తున్నారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే కథనాన్ని మేళవించి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందేలా 'రాకా'ని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

## మహిళలకు ఉచితంగా సినిమా ఒక మంచి నిర్ణయం : కె.రాఘవేంద్ర రావు



మహిళల సమస్యలను ప్రధానంగా తీసుకుని తెరకెక్కించిన చిత్రం డైమండ్ డెకాయిట్. ఈ నెల ఏప్రిల్ 10న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో థియేటర్లలో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా దర్శకేంద్రుడు కె. రాఘవేంద్ర రావు ట్రైలర్‌ను వీక్షించి చిత్ర బృందాన్ని అభినందించారు. మహిళలకు ఉచితంగా సినిమా చూపించడం మంచి నిర్ణయమని ఈ సందర్భంగా కె రాఘవేంద్ర రావు అన్నారని హీరో నిర్మాత పార్థ గోపాల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విడుదల కానున్న థియేటర్లలో 4 షోలు మహిళలకు ఉచితంగా ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో థియేటర్లకు వచ్చి సినిమా ఆస్వాదించాలని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.ఈ చిత్రంలో పార్థగోపాల్ హీరోగా నటించడమే కాకుండా నిర్మాతగా వ్యవహరించగా, మేఘనా రెడ్డి హీరోయిన్‌గా నటించారు. రచయితదర్శకుడు సూర్య జి. యాదవ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం పూర్తి కుటుంబ వినోదంతో పాటు హృద్యమైన భావోద్వేగాలతో కూడిన ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కింది.ఈ చిత్రానికి సంగీతం పి ఆర్, ఎడిటర్ శివ సర్వాణి, సినిమాటోగ్రఫీ శివ అచంట.

## జూన్ 26న రానున్న 'లెనిన్'



### అఖిల్ అక్కినేని పుట్టినరోజు స్పెషల్ పోస్టర్ రిలీజ్

యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని 'లెనిన్' చిత్రం మీదున్న హైప్ గురించి అందరికీ తెలిసిందే. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్‌ఎల్‌పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగ వంశీ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించిన 'లెనిన్' ఓ డిఫరెంట్ స్టోరీతో రాబోతోంది. ఇప్పటికే ఫస్ట్ సింగిల్‌తో మంచి బజ్ ఏర్పడింది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న సంగతి తెలిసిందే. భావోద్వేగాలతో పాటుగా ఆకట్టుకునే కథనంతో కంప్లీట్ సినిమాటిక్ ప్యాకేజీగా 'లెనిన్' రూపుదిద్దుకుంటోంది. అఖిల్ అక్కినేని పుట్టినరోజు (ఏప్రిల్ 8) సందర్భంగా నిర్మాతలు స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఆయనకు బర్త్ డే విషెస్ చెబుతూ ఈ పవర్ ఫుల్ పోస్టర్ను సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో అఖిల్ కొత్త లుక్‌లో కనిపించగా, ఆయన చిరునవ్వు మరింత అట్రాక్టివ్‌గా ఉంది. అభిమానుల్లో ఇప్పటికే ఎన్నో అంచనాలను క్రియేట్ చేసిన ఈ చిత్రం జూన్ 26న విడుదల కానుంది. మురళీ కిషోర్ అబ్బూరు 'లెనిన్' చిత్రాన్ని భారీ స్థాయిలో, అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా రూపొందిస్తున్నారు. అభిమానులకు, సినీ ప్రేక్షకులకు అద్భుతమైన ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా 'లెనిన్' మూవీని తెరకెక్కిస్తున్నారు. డిఒపి: లియోన్ బ్రిట్టో.



## చాయ్ షాట్స్‌లో 'ఋతురాగాలు' సీరియల్

డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో ట్రెండ్ సెంటర్‌గా నిలిచిన చాయ్ బిస్కెట్ ఇటీవలే లాంచ్ చేసిన షార్ట్ సిరీస్ ఒటిటి ప్లాట్‌ఫారం 'చాయ్ షాట్స్' సూపర్ సక్సెస్ సాధించింది. స్మార్ట్‌ఫోన్ ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'చాయ్ షాట్స్' కంటెంట్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మరో అడుగు ముందుకు వేస్తూ కొత్త సీరియల్స్‌తో పాటు తెలుగు ఐకానిక్ సీరియల్స్‌ను కూడా చాయ్ షాట్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. ఈ విశేషాలను వెల్లడిస్తూ 'చాయ్ షాట్స్ కిట్టీ పార్టీ' ప్రెస్ మీట్ నిర్వహించారు. కో-ఫౌండర్ శరత్ చంద్ర మాట్లాడుతూ ప్రతి ఎపిసోడ్ రెండు నిమిషాలు ఉంటుంది. ఒక సీజన్లో దాదాపు 30 ఎపిసోడ్స్ ఉంటాయి. ఇప్పటివరకు 15కి పైగా షార్ట్ సీరియల్స్ ఉన్నాయి, ఇంకా కొత్తవి వస్తున్నాయి. డివోషనల్ షోస్ కూడా ప్రారంభించాం. 'ఋతురాగాలు' వంటి కల్ట్ సీరియల్స్‌తో పాటు మరికొన్ని లెజెండరీ తెలుగు షోస్‌ను చాయ్ షాట్స్‌లో తీసుకురాబోతున్నాం. ఈ ప్రెస్ మీట్‌లో రచయిత్రి బలభద్రపాత్రుని రమణి, నటి సుహాసిని, ప్రొడ్యూసర్ నాగబాబు, ప్రొడ్యూసర్ భారతి కృష్ణ పాల్గొన్నారు.

## 'మే'లో వస్తున్న 'వంద దేవుళ్ళు'



'బిచ్చగాడు' లాంటి బ్లాక్ బస్టర్ తరువాత మల్టీ విజయ్ ఆంటోని, దర్శకుడు శశి కాంబోలో మళ్లీ 'వంద దేవుళ్ళు' అనే సినిమా రూపుదిద్దుకుంది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామాంజనేయులు జవ్వాజి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఇక తాజాగా 'వంద దేవుళ్ళు' మూవీ నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ టీజర్‌ను గమనిస్తే ఏదో ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ చుట్టూ కథ తిరుగుతున్నట్టుగా అనిపిస్తుంది. ఊర్లో ఏం జరిగింది? ఊరి ప్రజలు దేని గురించి మాట్లాడుకుంటున్నారు? ఏ పని చేస్తే పరువు పోయింది? అసలు అందరూ ఏ విషయం గురించి మాట్లాడుకుంటున్నారు? అనే ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసేలా టీజర్‌ను కట్ చేశారు. ఇక ఈ టీజర్‌లో అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకునే అంశాలున్నాయని అర్థం అవుతోంది. సంగీతం : బాలాజీ శ్రీరామ్, డిఒపి : ఎస్. బి. దర్శన్ కిర్లోష్, ఎడిటర్ : హరిష్ యువరాజ్, మాటలు : భాష్య శ్రీ.

## ఘోష్ కమిషన్ చెల్లుబాటు కేసులపై 22న తీర్పు

ప్రజాపక్షం/హైదరాబాద్:కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల్లో అవకతవకలపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటు అంశంపై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం వెల్లడించింది. ఈరోజు తీర్పు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, తీర్పు సిద్ధం కాలేదని కోర్టు తెలిపింది. కమిషన్ నివేదికను సవాలు చేస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్, మాజీ ఐఏఎస్ అధికారి ఎస్.కె. జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కమిషన్ తమకు సముచిత అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా నివేదిక సమర్పించిందని వారు ఆరోపిస్తున్నారు.

## పవన్‌ఖేరా ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు

ప్రజాపక్షం/హైదరాబాద్:అస్సాం రాష్ట్రంలో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అస్సాం సిఎం హిమంత్ బిశ్వ శర్మ భార్య ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో అరెస్టు అయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె. సుజన గురువారం విచారణ చేపట్టనున్నారు.

## సిబిఐ కోర్టులో తేల్చుకోండి

ప్రజాపక్షం/హైదరాబాద్:విదేశీ ఖాతాలకు నిధుల బదిలీ, కొత్త బ్యాంకు ఖాతాల ప్రారంభానికి అనుమతి ఇవ్వాలంటూ జగతి పబ్లికేషన్స్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తిరుమలాదేవి కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆస్తుల కేసులో సీజ్ చేసిన ఖాతాల విషయంలో జగతి సంస్థ పిటిషన్ వేసింది. ప్రధాన పిటిషన్‌పై తీర్పు చెప్పాక మధ్యంతర పిటిషన్ చెల్లదని న్యాయమూర్తి తేల్చారు.

## గిరిజన జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ సంకల్పం

### రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రజాపక్షం/హైదరాబాద్: గిరిజన జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని, ఆ ఆలోచనకు అనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర సచివాలయంలో గిరిజన ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లు, ఐటిడిఏ పిఓలు, అటవీ శాఖ అధికారులు, గిరిజన ప్రాంతాల ప్రజాప్రతినిధులతో మంత్రి విస్తృతంగా చర్చించారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం పేద గిరిజనులు నివసించే ప్రతి ప్రాంతానికి చేరుకునే త్రోవ (రోడ్డు), నివసించేందుకు గూడు (ఇల్లు), అడవుల్లో చీకట్లు తొలగించే విద్యుత్ సౌకర్యం( కరెంటు), తాగునీటి కోసం బోర్లు వంటి ప్రాథమిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ మౌలిక సదుపాయాలే గిరిజనుల జీవన ప్రమాణాల పెరుగుదలకు పునాది అని పేర్కొన్నారు. గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ, అమలు దశలో ఎదురవుతున్న అడ్డంకులపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలంటే శాఖల మధ్య సమన్వయం అత్యవసరమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, కేటాయించిన నిధులు లక్ష్యానికి చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అటవీ భూములు, పోడు సాగు, ఫారెస్ట్ రైట్స్ చట్టం కింద హక్కుల పత్రాల జారీ విషయంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. అవసరమైతే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి వేగంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్యసాచి ఘోష్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణ, ఎమ్మెల్యేలు బాలు నాయక్, రామచంద్ర నాయక్, డా.చిక్కుడు వంశీ కృష్ణ, మురళి నాయక్, కోవ లక్ష్మి , అనిల్ కుమార్ యాదవ్ తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఐటిడిఎ అధికారులు, డిఎఫ్ఓలు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణలో పెట్టుబడులకు లాక్‌హీడ్ మార్టిన్ ఆసక్తి

### సిఎంను కలిసిన టిమ్ రైఫిల్



ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణలో పెట్టుబడులకు అంతర్జాతీయ స్థాయి రక్షణ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. టాటా లోక్‌హీడ్ మార్టిన్ ఎయిరోస్ట్రోక్చర్స్ లిమిటెడ్ (టిఎల్‌ఎంఎఎల్) మేనేజింగ్ డైరెక్టర్ టిమ్ రైఫిల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లాక్‌హీడ్ మార్టిన్ భారతదేశంలో సి130జె సూపర్ హెర్క్యులస్ విమానాల ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అలాగే అంతర్జాతీయ అవసరాల కోసం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్ లిమిటెడ్ (టిఎఎస్ఎల్)తో కలిసి ఎఫ్16 యుద్ధవిమానాల వింగ్స్ తయారీకి ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని వెల్లడించారు.తెలంగాణలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, మౌలిక సదుపాయాలు తమ సంస్థ పెట్టుబడులకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంటూ, రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉన్నట్లు టిమ్ రైఫిల్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో రక్షణ, విమానాయాన రంగాల్లో పెట్టుబడులు పెరగడం ద్వారా ఉపాధి అవకాశాలు విస్తరించడంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా ఉన్నారు.

## తక్షణమే చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి హామీ పథకం అమలు, ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్టం అమలు తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, డైరెక్టర్ దివ్య దేవరాజన్, ఇఎన్‌సి కృపాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో తాగునీటి అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయని, కృష్ణా, గోదావరి బేసిన్ల నుంచి నీటి కేటాయింపులు కొనసాగుతున్నందున ప్రస్తుతం ఆందోళనకర పరిస్థితులు లేవని అధికారులు మంత్రికి వివరించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని సింగూర్, శ్రీశైలం వంటి జలాశయాల్లో తాగునీటి నిల్వలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామన్నారు. నెట్వర్క్‌లో వచ్చే సమస్య కారణంగా ఫేషియల్ రికగ్నిషన్ హాజరు నమోదు ఇబ్బందిగా మారిందని, అందుకే ఈ నిబంధనలను సడలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క కోరారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరానికి తగినట్టుగా వినియోగించుకునేలా అవగాహన పెంచాలని సూచించారు.పైప్‌లైన్ లీకేజీలు,సరఫరా లోపాలను త్వరితగతిన సరిదిద్దాలని,1916 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందుతున్న ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించాలని మంత్రి సూచించారు. ఈ టోల్‌ఫ్రీ నంబర్ పట్ల ప్రజలల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు.

**'ఇసుక,అటవీ' వనరుల వినియోగంపై గ్రామ సభలకే నిర్ణయాధికారం:**

రాష్ట్రంలో 'పెసా' పరిధిలో ఉన్న 1,289 గ్రామ పంచాయతీలలో చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఆదివాసీ, గిరిజనుల హక్కులను రక్షించడంలో 'పెసా' చట్టం కీలకమన్నారు. ఇసుక,అటవీ వనరుల వినియోగంపై నిర్ణయాధికారం గ్రామ సభలకే ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి ,వారికి అవగాహన పెంచాలని, జిల్లా కోఆర్డినేటర్లు, గ్రామ సభ మొబిలైజర్ల నియామకాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

## భాగస్వామ్యంగా చూడండి

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సిఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సిఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సిఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సిఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సిఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సిఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సిఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని. వారికి సిఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సిఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, నాదం ఫౌండేషన్ నుంచి పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపి వేం నరేందర్ రెడ్డి, సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు పంచాలి

(మొదటి పేజీ తరువాయి)

రద్దు చేసి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.వెంకటాపూర్ అసైన్డ్ భూమిని ఆక్రమించుకున్న భూ కబ్జా దారులను నుండి భూమిని స్వాధీన చేసుకోవాలని అన్నారు. అట్టి అసైన్డ్ భూమిని తిరిగి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూమిని ఆక్రమించుకున్న భూ కబ్జా దారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వెంకటాపూర్ లో అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. హసన్ పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అసైన్డ్ భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని ఎడల సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లాలో అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి పేదలకు పంపిణీ చేస్తామని అన్నారు.భూ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టాలు ఉపయోగించి కేసులు నమోదు చేయాలని,భూకబ్జాదారుల కొమ్ము కాస్తూ వారికి సహకరించిన రెవెన్యూ అధికారుల సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, జిల్లా నాయకులు ఏదునూరి వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com